ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
6-4-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 65 పేజీలు: 16 వెల: 6.50

ఇవిఎంల టాంపరింగ్‌కు కుట్ర: మమతా బెనర్జీ 5లో

ఇరాన్ టాప్ కమాండర్లను అంతం చేశాం: ట్రంప్

# నీటి భద్రతకు పెద్దపీట

## జలసంరక్షణకు 100 రోజుల ప్రత్యేక యాక్షన్‌ప్లాన్

వాటర్ బడ్జెట్, వాటర్ ఆడిట్ కీలకం

భూగర్భ జలాలు పెంచడంపై ఫోకస్

సాగునీటి సంఘాలతో సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



**విజయవాడ, ఏప్రిల్ 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నీటి భద్రత సాధిస్తే ఇతరరంగాల్లో అభివృద్ధి సాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరవు రహితంగా చేయటమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు. వేసవి కంటే ముందు 6 మీటర్లు, వర్షపు సీజన్ పూర్తి అయ్యే నాటికి 3 మీటర్ల లోతులో భూగర్భజలాలు అందుబాటులో ఉండాలని ఆయన నిర్దేశించారు. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే నీటి భద్రతసాగునీటి సంఘాల బాధ్యత కార్య క్రమంపై సాగునీటి సంఘాలు, మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికా రులతో ఆదివారం సీఎం టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయితీరాజ్, అటవీ, పశు సంవర్థక శాఖలు సంయుక్తంగా ఈ జలసంరక్షణ కార్యక్రమాల్ని ముందుకు తీసుకు కెళ్లాలని సూచించారు. నీటి సంరక్షణజలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100రోజుల కార్యాచరణను ముఖ్యమంత్రి ప్రకటించారు. సాగునీటి సంఘాలు కేంద్రీకృతంగా యాక్షన్ ప్లాన్ అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు ఈ కార్యక్రమ నిర్వహణ చేప్టటే కీలక బాధ్యతలను ముఖ్యమంత్రి అప్ప గించారు. నీటి భద్రత అంశంలో ప్రజలను భాగస్వాములను చే యాలని, దీన్నో ప్రజా ఉద్యమంగా మలచాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు నాలుగు దశల కార్యాచరణను ముఖ్యమంత్రి ప్రకటించారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనుల గుర్తింపు కార్యక్రమం చేపట్టాలని, ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. ఏప్రిల్ 21 నుంచి జూలై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలని జూలై 10 నుంచి 14 జూలై పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం సూచించారు. నీటి పొదుపును కీలకాంశంగా తీసుకుని.. ప్రతీ నీటి బొట్టనూ ఒడిసిపట్టేలా చూడాలని అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ చేపట్టాలని సూచించారు. నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, సామూహిక బాధ్యత అని సీఎం వివరించారు. ప్రతి నీటిచుక్కను సంరక్షించడం, ప్రతి ఎకరాకు నీరందించడం, ప్రతి రైతుకు భరోసా ఇవ్వ >>2



# దారికి రాకపోతే ఇరాన్ సర్వనాశనమే

## మరో సారి హెచ్చరించిన ట్రంప్

పశ్చిమాసియాలో కొనసాగుతున్న భీకరపోరు

**టెహ్రాన్, టెల్ అవీవ్, వాషింగ్టన్, ఏప్రిల్ 5:** తమతో ఒప్పందానికి రాకుంటే ఇరాన్ సర్వనాశనమేనన్న హెచ్చరికలతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన నియంతవైఖరిని మరోసారి చాటిచెప్పారు. లేదంటే అణువిద్యుత్‌కేంద్రాలు, ఇంధన కేంద్రాలన్నింటినీ ధ్వంసంచేస్తామని హెచ్చరించడంతో ఇరాన్ ఇజ్రాయెల్ అమెరికాలమధ్య జరుగుతున్న యుద్ధంలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. హార్ముజ్ జలసంధిలో రాకపోకలు పూర్తిస్థాయిలో కొనసాగేంతవరకూ కూడా తమ సైనిక చర్య కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. దీనికితోడు ఇరాన్‌కు చెందిన టాప్ కమాండర్లందరినీ హతంచేసామని, ఇపుడు ఇరాన్‌కు నాయకత్వలేమి స్పష్టంగా ఉందని ట్రంప్ తన సోషల్‌మీడియా పోస్టులతో మైండ్‌గేమ్ ఉధృతం చేస్తున్నారు. దీనికితోడు ఇరాన్‌సైతం అత్యంత వ్యూహాత్మకంగా గల్ఫ్‌దేశాలపై దాడులుచేస్తోంది. కువైట్, యుఎఇ, సౌదీ అరేబియా, బహ్రెయిన్ వంటి దేశాలపై ఇప్పటికీ డ్రోన్లు,క్షిపణులతో >>2



# విద్యుత్ వైర్లు తగిలి ఆర్టీసీ బస్సు దగ్ధం

## తప్పిన పెను ప్రమాదం

ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు

**వేంపల్లె :ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** వేంపల్లి మండలంలోని వీరన్నగట్టుపల్లి వద్ద లెవెన్ కె.వి విద్యుత్ వైర్లు తగిలి ఆర్టీసీ బస్సు దగ్ధం. అయ్యింది. ఆదివారం కదిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వేంపల్లి నుంచి కదిరికి వెళ్తుండగా వీరన్నగట్టుపల్లె వద్ద జరిగిన ప్రమాదం జరగడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ వైర్లు బస్సు టాప్ పై తగలడంతో ఆర్టీసీబస్సులో చెలరేగిన మంటలు చేలరేగాయి. బస్సులో ప్రయాణిస్తున్న 18మంది ప్రయాణికులు కేకలువేయడంతో ఆర్టీసీ బస్సును >>2

# నేడు యాడికిలో సిఎం చంద్రబాబు పర్యటన

**యాడికి(తాడిపత్రి), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యాడికి పర్యటనను విజయవంతం చేయడానికి సర్వం సిద్ధం చేసినట్లు కలెక్టర్ ఆనంద్ ఆదివారం తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సమన్వయకర్త వెంకటేష్, ఎస్పీ జగదీష్, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ తదితర అధికారులతో కలసి ఆయన ఆదివారం మార్కెట్ యార్డులో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. వేములపాడు కేజీబీవీ సమీపంలోని హెలిప్యాడ్ వద్దకు సోమవారం ఉదయం 11.10 గంటలకు సీఎం చేరుకోనున్నారని కలెక్టర్ తెలిపారు. 11.10 గం. నుంచి 11.20 గం. వరకు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు సీఎంకు స్వాగతం పలకనున్నారు. 11.20 గంటలకు హెలిప్యాడ్ వద్ద నుంచి రోడ్డు మార్గంలో బయలు దేరి మార్కెట్ యార్డులోని ప్రజావేదిక వద్దకు 11.30 గంటలకు సీఎం చేరుకుంటారు. 11.30 గం. నుంచి 1.00 గం. వరకు ప్రజా వేదిక బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.00 గం. నుంచి 1.30 గం. వరకు ఆయన రిజర్వులో ఉంటారు. 1.40 గం. >>2

# పిడుగు పడి తల్లి, కూతురు మృతి

## వ్యవసాయ పనులు చేస్తుండగా దుర్ఘటన

**శ్రీకాకుళం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా మందస మండలం బి.కేశుపురంలో విషాదం నెలకొంది. సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఓ కుటుంబం వీధిన పడింది. తోటలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న తల్లి ఆ తల్లికి సహాయంగా కూతురు ఇద్దరు పిడుగుపాటుకు మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. బి.కేశుపురం గ్రామానికి చెందిన తల్లి కుమార్తె మడియా కృష్ణవేణి (30), యోగేశ్వరి (15)లు ఇంటి సమీపంలోని వ్యవసాయ పనులు నిమిత్తం వెళ్లారు. వ్యవసాయ పనులు చేస్తున్న సమ యంలో వర్షం మొదలైంది. దీంతో చెట్టుకింద రక్షణ పొందాలనుకున్నారు. అదే వారి పాలిట యమ పాశమైంది. వారిద్దరు ఆశ్రయం పొంది ఉన్న చెట్టు పైనేపడటంతో వారిద్దరు అక్కడికక్కడే మృతి చెం దారు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే >>2

# అక్రమ వేటను అడ్డుకోండి

## ఎపి తీరంలోకి వచ్చిన తమిళనాడు, పుదుచ్చేరి బోట్లు చేస్తున్న ఆగడాలను నిరోధించాలని సిఎం చంద్రబాబు ఆదేశం

తీరంలో 24 గంటలు గస్తీ: మెరైన్ ఐజి గోపీనాథ్

**విజయవాడ,ఏప్రిల్ 5,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ తీరంలోకి వచ్చి తమిళనాడు, పుదుచ్చేరి బోట్లు చేస్తున్న ఆగడాలు, అక్రమ వేట నిరోధానికి సీఎం చంద్రబాబు కఠిన ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు మెరైన్ ఐజీ గోపీనాథ్ కీలక విషయాలు వెల్లడించారు. ఇతర రాష్టాల బోట్ల చొరబాట్ల నేపథ్యంలో తీరంలో 24గంటలూ గస్తీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే 4 బోట్లలో టాస్క్‌ఫోర్స్ బృందాలు గస్తీలో ఉన్నాయని తెలిపారు. త్వరలో మరో 4 బోట్లు కూడా ఈ గస్తీలో చేరతా యన్నారు. ఈ మధ్య మూడు ఇతర రాష్టాల బోట్లని టాస్క్ ఫోర్స్ బృందాలు పట్టుకున్నట్లు గోపీనాథ్ వెల్లడించారు.

**ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో తమిళనాడు బోట్లు తిరగడంపై ప్రభుత్వం అసహనం:** ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో తమిళనాడు బోట్లు తిరగడంపైఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీరియస్ అయినట్లు గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఏపీ తీర ప్రాంతంలోని బంగాళాఖాతంలోకి ఆ రాష్ట్ర బోట్లు అక్రమంగా చొరబడి చేపల వేట చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు తమిళనాడు బోట్లను ఎదుర్కొనేందుకు టాస్క్ ఫోర్స్‌ను రంగంలోకి దింపినట్లు మంత్రి వెల్లడించారు. మెరైన్ బోట్ల ద్వారా చేపల అక్రమ వేటకు అడ్డుకట్ట వేసేందుకు సీఎం చంద్రబాబు సర్కార్ చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు తెచ్చి మరీ ఏపీ మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై ప్రతిపక్షం లేనిపోని ఆరోపణలు చేస్తూ అనుమానాలు సృష్టిస్తోందని మంత్రి కొల్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. జువ్వలదిన్నె హార్బర్ వద్ద సాగర్ డిఫెన్స్‌కి 7.5 ఎకరాలు మాత్రమే ఏపీ ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. పులికాట్‌లో పూడిక తొలగించేందుకు చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. కృష్ణపట్నం పోర్ట్ వద్ద జెట్టీల ఏర్పాటుకూ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఏపీ తీరంలో తమిళనాడు, పాండిచ్చేరి బోట్ల ఆగడాలు, అక్రమ చేపల వేటని అస్సలు ఊపేక్షించవద్దని సీఎం చంద్రబాబు ఆదేశా లిచ్చారని మెరైన్ ఐజీ గోపీనాథ్ తెలిపారు. దీంతో తీరంలో 24గంటలూ గస్తీ ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు.



ఇప్పటికే 4 బోట్లలో టాస్క్ ఫోర్స్ బృందాలు ముమ్మర గస్తీ కాస్తున్నట్లు ఆయన తెలిపారు. మరో 4 బోట్లు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఐజీ వెల్లడించారు. ఇటీవల కాలంలో మూడు ఇతర రాష్టాల బోట్లని టాస్క్ ఫోర్స్ బృందాలు పట్టుకున్నట్లు తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్‌లో మెరైన్ ఐజీ గోపీనాథ్, డీఎస్పీలు ఘట్టమనేని శ్రీనివాసరావు, గొట్టిపాటి చెంచుబాబు, శ్రీధర్, మన రాష్ట్ర మత్స్య సంపదను తమిళనాడు మత్స్యకారులు కొల్లగొడుతున్నారని.. అందుకే ఆధునిక స్పీడ్ బోట్ల సహాయంతో టాస్క్ ఫోర్స్ గస్తీ కాస్తోందని పేర్కొన్నారు.





# విదేశయానం చేస్తే అర్చకత్వానికి అనర్హులు

## స్పష్టం చేసిన హైకోర్టు

**విజయవాడ ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి:** విదేశాలకు వెళ్లొచ్చిన అర్చకులకు గర్భాలయంలో అర్చకత్వానికి అనుమతి లేదని ఏపీ హైకోర్టు స్పష్టంచేసింది.విదేశీయానం చేసిన అర్చకులు దేవస్థానాల ప్రధాన గర్భాలయాల్లోకి ప్రవేశించి, పూజలు నిర్వహించడానికి వీల్లేదంటూ దేవాదాయ శాఖ, శృంగేరి శారదా పీఠం జారీ చేసిన మార్గదర్శకాలను అమలు చేయాలని దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల ఉత్తర్వులిచ్చారు. దేవాదాయశాఖ ఈ ఉత్తర్వులు అన్ని ఆలయాలకు తాజాగా అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఈఅంశానికి సంబంధించి దేవాదాయ >>2

# పల్నాడు పరువు హత్యలో సిఐపై వేటు



సిఐ వెంకట రమణ

## ప్రేమ వివాహం చేసుకున్న కూతురును తండ్రికి అప్పగించిన సిఐ

కూతురిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన తండ్రి

పోస్టుమార్టం నివేదికలో హత్యోదంతం బట్టబయలు



చౌడేశ్వరి, తండ్రి చంద్ర శ్రీను (ఫైల్)

**గుంటూరు, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి :** అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు పట్ల కన్న తండ్రే కాలయముడు అయ్యాడు. పరువు కోసం కడుపున పుట్టిన బిడ్డను కనికరం లేకుండా కడతేర్చాడు.తన ఇష్టానికి వ్యతిరేకంగా ప్రేమ వివాహం చేసుకుందని ఒక్కగానొక్క కూతురును కర్కశంగా హత మార్చాడు. పోలీసుల కథనం ప్రకారం మాచర్ల పట్టణానికి చెందిన కామనబోయిన చౌడేశ్వరి, మాచర్ల మండలం జమ్మలమడక గ్రామానికి చెందిన గంగనబోయిన నాగరాజు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరిద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడం గమనార్హం. అయితే వీరి ప్రేమకు చౌడేశ్వరి తండ్రి చంద్ర శ్రీను నిరాకరించాడు. పెద్దలు కుదిర్చిన వివాహం చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో మార్చి 4న ప్రేమికులు ఇద్దరు ఇంటి నుండి వెళ్లిపోయారు. అలా వెళ్లిన ప్రేమ జంట అదే నెల 13వ తేదీన గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సీతానగరంలోని షిర్డీ సాయిబాబా మందిరంలో వివాహం చేసుకున్నారు. కూతురు ప్రేమ పెళ్లి చేసుకోవడంతో పరువుపోయిందని చంద్రశ్రీను తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. కన్నకూతురిపై పగతో >>2





# కల్తీ నెయ్యి కేసు

## నత్తనడకన దర్యాప్తు

ఏకసభ్యకమిటీ ఏం తేల్చింది!

**తిరుమల,ఏప్రిల్ 5ప్రభాతవార్తప్రతినిధి:**2019-24 మధ్యకాలంలో తిరుమల లడ్డూల తయారీకి స్వచ్ఛమైన ఆవునెయ్యికి బదులు రసాయనాలు కలసిన కల్తీనెయ్య సరఫరా జరిగిన ఉదంతంపై దర్యాప్తు స్తబ్ధుగా నడుస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కల్తీనెయ్యి బాగోతంపై సిబిఐ సిట్ అధికారులు కేసు దర్యాప్తు ఓ కొలిక్కి తీసుకువచ్చి చివరగా నివేదికలను ప్రభుత్వానికి అందించారు. అయితే సిట్ దర్యాప్తులో ఆ తరువాత అసలు దోషులను గుర్తించలేకపోయిందని, కేవలం పాత్రధారులు, కొందరు టిటిడి అధికారులను అరెస్టుచేయడం జరిగిందనేది ప్రభుత్వంలో పెద్ద దుమారంగా మారి చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై గత నెలలో అసెంబ్లీ సమావేశంలో కూడా మంత్రులు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.ఆ సమయంలో విశ్రాంత ఐఎఎస్ అధికారి, మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ నేతృత్వంలో దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశించింది. ఆయన నియామకంపై సుప్రీం కోర్టు కూడా సానుకూలంగా ఆదేశించడంతో ఆయన తిరుపతి,తిరుమలకు చేరుకుని అన్ని కోణాల్లో తనదైన శైలిలో విచారణ చేపట్టారు. ఏకసభ్యకమిటీ 45రోజుల్లోనే దర్యాప్తు చేపట్టి అసలు దోషులెవరనే నివేదికలు అందించాలనేది ప్రభుత్వం ఆదేశం. అయితే ఇప్పటికే పుణ్యకాలం కాస్త నెలరోజులు ముగిసింది. మరో రెండువారాలు మాత్రమే గడువు ఉండటంతో ఇప్పటికీ ఏం తేల్చారనేది మాత్రం లోగుట్టుపెరుమాళ్ళకెరుక అన్నట్లు వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సిబిఐ సిట్ అధికారుల నివేదికలనే ఈ కమిటీ యధాతథంగా నివేదిస్తుందా లేక కల్తీనెయ్యి పాపంలో కర్త,కర్మ,క్రియ దోషులెవరని తేలుస్తుందా అనేది టిటిడి వర్గాల్లో చర్చమొదలైంది. ఇంకా టిటిడి అధికారులను విచారణ చేయాలనేది వ్యక్తమ వుతున్న వాదనలు. ఇప్పటికే ఈ కేసులో సంబంధం ఉన్నట్లు ఆరోపణలపై టిటిడి >>2



# గుండెలు ఎండుతున్న పండుటాకులు!

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** వృద్ధాప్యం వరమో శాపమో గాని దీర్ఘాయుష్షుతో జీవించడమంటే అదృష్టంగానే భావించాలి. తమకున్న అనుభవంతో తమ వంశానికి, కుటుంబానికి మార్గదర్శకులుగా ఉంటున్నారంటే... ఆ కుటుంబం చేసుకున్న అదృష్ట మూ ఒక కారణమే. వారి జీవితానుభవంతో ఒక మంచి ఆదర్శ కుటుంబాన్ని రూపొందించవచ్చు. ఇది జగమెరిగిన సత్యం. చరమాంకంలో ఆధ్యాత్మిక జీవనాన్ని ఎంచుకుని, ధ్యానం వైపు ధ్యాసను మళ్లించుకోగలిగితే వృద్ధాప్యం కూడా వరం లాగే భావించాలి . అలా కాకుండా కుటుంబ సంబంధాలు భ్రష్టు పట్టి కనిపెంచిన తల్లిదండ్రులు భారమైన సందర్భాలు ఒక్కటొక్కటిగా వెలుగు చూస్తున్న సందర్భాల్లో మాత్రమే వృద్ధాప్యం తమకు శాపం అని బెంబేలెత్తిపోతున్న తల్లిదండ్రులూ ఉన్నారు. దిక్కుతోచక విషణ్ణ వదనంతో బాధ పడిపోతున్న ఎందరో వయోవృద్ధులను చూస్తున్నాం. "ఇలాంటి పిల్లల్నా తాము కన్నది" అని వాపోతూనే పోనీలే "పిల్లలు ప్రయోజకులయ్యారని తలచి లోపలోపల కుమిలిపోతూ సరిపెట్టుకునే వృద్ధాప్యజీవులు ఉన్నారు. కానీ >>2

ఆదరణలేక అనాథలవుతున్న తల్లిదండ్రులు

కన్నవారిని ఆసుపత్రుల్లో వదిలేస్తున్న దయలేని కొడుకులు

జీవన ప్రమాణాలు భారత్‌లోనే తక్కువ

వృద్ధాప్య దశలోకి 11 % జనాభా

తల్లిదండ్రుల భద్రత చట్టం అవసరమే



వృద్ధాప్యం వరమా! శాపమా?

6-4pg2exHMNWJQE.qxdo/p:6-4pg2exHMNWJQE.qxd 1/1/02 6:36 AM Page 1





ఆదివారం సిఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

# నేడు యాడికిలో సిఎం చంద్రబాబు పర్యటన

>> వేములపాడు చేరుకొని అక్కడి నుంచి అత్తిరాళ్లదిన్నె రోడ్డులోని పెండేకల్లు రిజర్వాయరు తీరాన్ని చేరుకుంటారు. మధ్యాహ్నం 1.40 గం. నుంచి 2.30 గం. వరకు అక్కడ జరిగే జల పరిరక్షణ పనులను, అర్ధ చంద్రాకార విధానంలో రుతుపవనాల కంటే ముందే పొడి విత్తనాలుచల్లే పద్ధతిని ప్రారంభించడం వంటి కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు. అత్తిరాళ్లదిన్నె రోడ్డులో నుంచి 2.40 గంటలకు హెలిప్యాడ్ సమీపంలోని పార్టీ శ్రేణులతో సమావేశమయ్యే ప్రదేశానికి చేరుకుంటారు. 2.40 గం. నుంచి 4.10 గం. వరకు 1.30 గంట పాటు పార్టీ శ్రేణులతో సమావేశమవుతారు. 4.20 గంటలకు హెలిప్యాడ్ చేరుకొని ఉండవల్లికి బయలు దేరి వెళతారు. ఆదివారం రెండు సార్లు హెలికాప్టర్ ట్రయల్ రన్, సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్ కూడా నిర్వహించారు.

**విజయవంతం చేయాలి:ఎస్పీ జగదీష్**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యాడికి మండలంలో పర్యటించనున్న దృష్ట్యా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. బందోబస్తులో పాల్గొననున్న పోలీసు అధికారులతో స్థానిక టీటీడీ కళ్యాణమండపంలో ఎస్పీ జగదీష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.వేములపాడు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ మొదలు సీఎం పర్యటించే మార్కెట్ యార్డులోని ప్రజావేదిక, సభా ప్రాంగణం, వీవీఐపీ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, మీడియా గ్యాలరీ, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, పెండేకల్లు రిజర్వాయరు తీర ప్రాంతంలో ఎస్పీ పర్యటించి అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక రూట్ మ్యాప్ అమలు చేయడం, ప్రత్యామ్నాయ మార్గాలను ప్రజలకు ముందస్తుగా తెలియజేయడం, వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తాడిపత్రి ఎస్‌డీపీవో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ట్రైనీ ఐపీఎస్ అశ్విన్ మణిదీప్, పలువురు ఏఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ఉగ్ర లింకుల కేసులో ముగిసిన నిందితుల కస్టడీ విచారణ

**విజయవాడ, ఏప్రిల్5, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఉగ్ర లింకుల కేసులో నిందితుల కస్టడీ విచారణ ముగిసింది. టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఐదురోజులపాటు విచారణ జరిగింది. మహమ్మద్ రహంతుల్లా, డానిష్, సోహైల్ బేగ్‌ను అధికారులు ప్రశ్నించారు. సైదా బేగం,అబ్దుల్ సలాంను పోలీసులు, అధికారులు ప్రశ్నించారు.ముఖ్యంగా ఐదుగురు నిందితులను వివిధ కోణాల్లో అధికారులు పలు విధాలుగా ప్రశ్నించారు.నిందితులనుంచి కీలక సమాచారాన్ని పోలీసులు, ఇంటెలిజెన్స్ అధికారులు రాబట్టారు.నిందితులు సామాజిక మాధ్యమాల్లో జిహాదీభావజాల వ్యాప్తి చేస్తున్నట్లు విచారణలో గుర్తించారు.

## అణగారిన వర్గాల కోసం జగ్జీవన్‌రామ్ తన జీవితాన్ని అంకితం చేశారు: పవన్

**విజయవాడ.ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు ఘన నివాళిని తెలియజేశారు. అణగారిన వర్గాల కోసం జగ్జీవన్‌రామ్ తన జీవితాన్ని అంకితం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. భారత దేశ ఉపప్రధానిగా ఆయన సాధించిన విజయాలు ప్రశంసనీయమన్నారు.

# పల్నాడు పరువు హత్యలో సిఐపై వేటు

>> రగిలిపోయాడు. తొలుత ఆమెపై దొంగతనం కేసు పెట్టి వేధించే ప్రయత్నం చేశాడు. అనంతరం సర్దుకుపోదామని నమ్మబలికి ఆమెను ఇంటికి తీసుకువెళ్లాడు. మార్చి 18న అర్ధరాత్రి సమయంలో భర్త వద్దకే వెళ్తానని మొండికేసిన కూతురిని గొంతు నులిమి తండ్రి హత్య చేశాడు. తొలుత ఈ హత్యోదంతాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు తండ్రి చంద్ర శ్రీను శతవిధాల ప్రయత్నం చేశాడు. పోలీసులను తప్పుదోవ పట్టిస్తూ శవాన్ని దహనం చేసేందుకు కూడా సిద్ధమయ్యాడు. అయితే పోస్టుమార్టం నివేదికలో చౌడేశ్వరిని గొంతు నులిమి హత్య చేసినట్లు తేలడంతో పరువుహత్య గుట్టు రట్టయ్యింది. ఈ కేసులో నిందితుడైన చంద్ర శ్రీనును పోలీసులు అరెస్టు చేశారు.అయితే ఈ కేసులో మాచర్ల టౌన్ సీఐ వెంకటరమణ విధుల్లో నిరక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. మేజర్లు అయిన ప్రేమ జంటను వారి ఇష్టానికి విరుద్ధంగా పోలీసులు యువతిని తండ్రికి అప్పగించడంతోనే హత్య జరిగిందని చెబుతున్నారు.యువతి తండ్రి నుంచి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని పోలీసులే చౌడేశ్వరిని తండ్రికి అప్పగించారని నాగరాజు బంధువులు ఆరోపిస్తున్నారు. దీనిపై విచారణ జరిపిన గంటూరు రేంజ్ ఐజీ విధి నిర్వహణలో నిరక్ష్యం వహించినందుకు మాచర్ల టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట రమణపై సస్పెన్షన్ వేటు వేశారు. పల్నాడులో తీవ్ర కలకలం రేపిన ఈ పరువు హత్య ఘటన పై పలు సామాజిక వర్గాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

# దారికి రాకపోతే ఇరాన్ సర్వనాశనమే

>> దాడులుచేస్తూనే ఉంది. ఇదిలా ఉంటే తమ భూభాగంలో అమెరికా చేపట్టిన ఓ రెస్క్యూ ఆపరేషన్‌ను విఫలం చేశామని ఇరాన్ ప్రకటించింది. సీ130 రవాణా విమానంతో పాటు రెండు బ్లాక్ హాక్ హెలికాప్టర్లను కూల్చివేసినట్లు ఇరాన్ రివొల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది. అమెరికా చేపట్టిన ఈ చర్య పూర్తిగా విఫలమైందని ఐదుగురు మరణించినట్లు ఇరాన్ ప్రకటించింది ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లో శత్రు విమానాలు మంటల్లో కాలిపోతున్నాయని ఇరాన్ అధికార ప్రతినిధి తెలిపారు. ఇజ్రాయెల్‌కు చెందిన ఓ డ్రోన్‌ను కూడా కూల్చివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఇదే సమయంలో మరో అమెరికా యుద్ధ విమానం ఏ10ను కూడా కూల్చినట్లు వార్తలు వెలువడ్డాయి.అయితే ట్రంప్ పిచ్చివైఖరిని కట్టడిచేయాలని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ మాజీ డైరెక్టర్ చైనా,రష్యా, ఫ్రాన్స్ వంటి అగ్రదేశాలతోపాటు ఐక్యరాజ్యసమితికిసైతం లేఖలురాయడం ట్రంప్‌పై వెల్లువెత్తిన నిరసనకు నిదర్శనంగా నిలిచింది. మరోవైపు కువైట్‌పై ఇరాన్ భీకరదాడులకు దిగింది. షువైఖ్ ఆయిల్‌సెక్టార్ కాంప్లెక్స్‌లో డ్రోన్‌దాడిచేసింది. చమురు మంత్రిత్వశాఖ, కువైట్‌పెట్రోలియం కార్పొరేషన్‌ప్రధాన కార్యాలయాలున్న ఈకేంద్రంపై ఇరాన్ వ్యూహాత్మక దాడిచేసింది. అంతేకాకుండా అమెరికా,ఇజ్రాయెల్‌కు బిగ్‌సర్‌ప్రైజ్ ఇచ్చేందుకు సిద్ధంగాఉన్నామని కూడా ప్రకటించింది.

# కస్టోడియల్ టార్చర్ కేసులో ముగిసిన సునీల్ నాయక్ ఒకరోజు విచారణ

**విజయవాడ,ఏప్రిల్5, ప్రభాతవార్తప్రతినిధి:** విజయనగరం జిల్లాలో సునీల్ నాయక్ ఒకరోజు విచారణ ముగిసింది. విజయనగరంలో దాదాపు 4 గంటలపాటు విచారణాధికారి, ఎస్పీ దామోదర్ ప్రశ్నించారు. ఇందులో పలు ప్రశ్నలకు ముక్తసరిగా సునీల్ నాయక్ సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వ్యవహరించానని మరికొన్నింటికి సమాధానమిచ్చారు. గత నెల 5 నుంచి 11 వరకు జరిగిన తొలివిడత విచారణ జరగగా, గుంటూరులో గత నెలలో 8 రోజులు దర్యాప్తు అధికారి దామోదర్ ప్రశ్నించారు. ప్రస్తుతం విజయనగరం మహిళా పోలీస్ స్టేషన్‌లో నేడు మరోసారి విచారణ జరిగింది. రేపు హైకోర్టులో సునీల్ నాయక్ బెయిల్ పిటిషన్ విచారణకు రానున్నారు.

## ఈస్టర్ క్రైస్తవ లోకానికి పర్వదినం: మంత్రి లోకేష్

**విజయవాడ,ఏప్రిల్ 5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభువైన ఏసు పునరుత్థానం సందర్భంగా జరిపే ఈస్టర్ క్రైస్తవ లోకానికి పర్వదినమని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సత్యం, ధర్మంలదే అంతిమ విజయం అని ఈస్టర్ సందేశం ఇస్తోందన్నారు. ఏసుక్రీస్తు చూపిన మార్గంలో పయనిస్తూ సాటి మనుషులకు ప్రేమ, కరుణ పంచుదామన్నారు. మూగజీవుల పట్ల దయ చూపుదామని పిలుపునిచ్చారు. ఏసుక్రీస్తు కృపతో ప్రపంచంలో శాంతి నెలకొనాలని, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నారు. క్రైస్తవులందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.



ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సీఎం చంద్రబాబు

# బాబూ జగ్జీవన్ రామ్‌కు సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ,ఏప్రిల్5,ప్రభాతవార్తప్రతినిధి:** భారత మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆజన్మాంతం కృషి చేసిన ధీరుడని ఆయన కొనియాడారు. మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్పించారు.మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, నేతలు, కంచర్ల శ్రీకాంత్, ఉండవల్లి శ్రీదేవి, పిల్లిమాణిక్యాలరావు, బాలకోటయ్య తదితరులతో కలిసి బాబూ జగ్గజీవన్ రామ్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ అందించిన సేవల్ని కొనియాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలో వ్యవసాయాన్ని ఆధునీకరించటంతో పాటు ఆహార సంక్షోభ సమయంలో దేశాన్ని గట్టెక్కించారని ముఖ్యమంత్రి కీర్తించారు.పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాలు, ప్రావిడెంట్‌ఫండ్ లాంటి ఎన్నో సంస్కరణలు అమలు చేసిన మహనీయుడని సీఎం చంద్రబాబు అన్నారు.బాబూ జగజ్జీవన్ రామ్ స్ఫూర్తితోనే ప్రభుత్వం నడుస్తోందని అన్నారు.

# విదేశయానం చేస్తే అర్చకత్వానికి అనర్హులు

>> శాఖ 2010 నవంబరు 10న జారీ చేసిన సర్క్యులర్ ,శృంగేరి శారదా పీఠం జగద్గురువులు మహాతీర్థ భారతీస్వామి 2024 డిసెంబర్ 20న విడుదల చేసిన ప్రామాణికాలను అమలు చేయడం లేదంటూ విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వరాస్వామి దేవస్థానానికి చెందిన శ్రీచక్ర నవారణ అర్చన పారాయణదారు డీఎస్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం సోమయాజి వ్యాజ్యం దాఖలు చేశారు. పిటిషనర్ తరపు న్యాయవాది కేఆర్ శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ విదేశీయానం చేసిన అర్చకులను నిబంధనలకు విరుద్ధంగా దేవస్థానాల్లోని ప్రధాన గర్భాలయాల్లో పూజలు చేసేందుకు అనుమతిస్తున్నారన్నారు. ధార్మిక పరిషత్ సర్క్యులర్, శారదాపీఠం ప్రామాణిక ప్రకారం అర్చకులకు విదేశాలకు వెళ్లడానికి అనుమతి లేదని తెలిపారు. ఎవరైనా వెళ్లాల్సిందేనని పట్టుబడితే అనుమతి ఇవ్వవచ్చని, తిరిగి వచ్చాక వారిని ఆలయం వెలుపల జరిగే పూజలు, వ్రతాలకు మాత్రమే అనుమతిస్తారని వెల్లడించారు.భారతీస్వామి ప్రామాణిక ప్రకారం రోజూ త్రికాల సంధ్యా వందనం , గురు ఉపదేశ మంత్ర జపం, వేద అధ్యయనం, ఆహార నియమాలు, కఠిన ఆధ్యాత్మిక క్రమశిక్షణ పాటించిన వారు గర్భాలయాల్లో పూజలు చేసేందుకు అర్హులని వివరించారు. విదేశాలకు వెళ్లినవారు, సంప్రదాయాలకు విరుద్ధంగా ముఖ క్షవరం, జుట్టు కత్తిరించుకున్న వారు గర్భాలయంలో పూజలు చేయడానికి వీల్లేదని ప్రామాణిక చెబుతోందన్నారు. దీనిపై దేవాదాయ శాఖ తరపు న్యాయవాది స్పందిస్తూ సర్క్యులర్, ప్రామాణికాలను అనుసరిస్తామన్నారు.

# విద్యుత్ వైర్లు తగిలి ఆర్టీసీ బస్సు దగ్ధం

>> డ్రైవర్ ఆపివేయడంతో సురక్షితంగా బయట పడ్డారు. క్రమేపి మంటలు వ్యాపించడంతో పూర్తిగా దగ్ధమైన ఆర్టీసీ బస్సు కాలి పోయింది. ఫైర్ అధికారులకు సమాచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. విషయం తెలుసుకొని ఆర్కే వ్యాలీ సిఐ శంకర్ రెడ్డి, చక్రాయపేట ఎస్ఐ చంద్రశేఖర్, విద్యుత్ అధికారులు, ఆర్టీసీ అధికారులు వచ్చి సంఘటనపై కండక్టర్, డ్రైవర్ ను అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్ నిరక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. డ్రైవర్, కండక్టర్ పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పిడుగు పడి తల్లి, కూతురు మృతి

>> తల్లికూతుళ్ల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దీంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు బోరున విలపించారు. విషయం తెలుసుకున్న అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి అవసరమైన సాయం అందిస్తామని అధికారులు తెలిపారు.

# ఎండుతున్న పండుటాకులు!

>> ఇప్పుడు పరిస్థితులు వేరు . సాంప్రదాయ కుటుంబ సభ్యులు సైతం ప్రేమాప్యాయతలు, అభిమానాలు, అనురాగాలు అంటే మరచిపోతున్నారు.

తాజాగా హైదరాబాదులో జరిగిన సంగతుల్లోకి... వద్దాం. తెలుగు రాష్ట్రాల నుంచి వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి వస్తున్న వృద్ధులు నేపథ్యం ఏదో వింత సమస్యలా కనబడుతోంది. ఎంతో మంది వృద్ధులు గాంధీ ఆసుపత్రికైతే చేరారు కానీ వారిని పలకరించే వారే లేరు. తీరా ఆరా తీస్తే వైద్యం కోసం ఆసుపత్రిలో చేర్పించి, ఆ తర్వాత కనిపించని కొడుకుల జాబితా ఎక్కువైంది. వారంతా అనాధ తల్లిదండ్రులే. అనారోగ్యంతో ఉన్న తల్లిదండ్రులని ఆసుపత్రి దగ్గర దింపేసి ఆ తర్వాత పత్తా ఉండరు. ఇలాంటి ఉదంతాలలో ఎంతోమంది దిక్కుమాలిన వయోధిక బాధితుల వివరాలు గాంధీ ఆసుపత్రి పరిధిలో చిలకలగూడ పోలీస్ స్టేషన్లో ఉన్నాయి. వారు అక్కడ బాధిత వృద్ధుల ఫోటోలతో ఒక ఆల్బమ్ ని తయారు చేశారు. వృద్ధులను ఇంటికి చేర్చే ఏర్పాట్లలో ఉన్నారు. కానీ వాళ్ళు ఇంట్లోకి రానిస్తారో లేదో అప్పుడే చెప్పలేం. నాలిక్కరచుకొని అమ్మా నాన్నలను స్వీకరిస్తారో, తమకేం కారని విస్మరిస్తారో.. భవిష్యత్ తెరపై చూడాల్సిందే!. సాధారణంగా పోలీస్ స్టేషన్లో జేబుదొంగల ఫోటోలను మాత్రమే పెడుతుంటారు. కానీ తల్లిదండ్రులను అర్ధాంతరంగా ఆసుపత్రి మెట్ల మీద వదిలి మాయమవుతున్న బిడ్డల ఫోటోలను కూడా ఉంచడం సముచితమేమో!. ''మాయమవుతున్నడమ్మా, మనిషన్నవాడు, మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు" అందెశ్రీ పాట చెవుల్లో గింగిరాలు తిరుగుతోంది. చివరకు కని పెంచిన తల్లిదండ్రులు ఆసుపత్రి మెట్లు నుంచి తమ బిడ్డల కోసం ఎదురుచూస్తూ కళ్ళు కాయలు కాచి..పోలీస్ వారి సహాయంతో షెల్టర్ హోమ్‌లకు తరలుతున్నారు.



ఊరు ఏదైనా, పేరు ఏదైనా, ఖివృద్ధుల కర్మఖికు ఎవరు బాధ్యులనే ధోరణి ప్రబలుతోంది. కడుపులో లేనిది కావిలించుకుంటే వస్తుందా!? అన్నట్టుంది కన్నబిడ్డల వ్యవహారం. ఆస్పత్రిలో చికిత్స పొంది నయమయ్యాక కూడా గాంధీ ఆసుపత్రిలో ఆవరణలో రోజుల తరబడి అనాధలుగా ఉంటున్న కనీసం 50 మందిని ఇటీవల కాలంలో పోలీసులు షెల్టర్ హోమ్ కు తరలించడం పోలీస్ రికార్డుల్లో వెలుగు చూస్తున్న వాస్తవాలు.

వృద్ధాప్య సమస్యలు, శారీరక మానసిక అనారోగ్యాలు వారిని వేధిస్తున్న సమస్యలు. వృద్ధాప్యంలో వయసు వెంటబడి వచ్చేవే . ఇవాళ తాత, రేపు కొడుకు, ఎల్లుండి మనవడు... ఎవరైనా సరే వృద్ధాప్యాన్ని ఎదురుకోవాల్సిందే. అంతకు మించి మరో మార్గం లేదు రేపటి రోజున తనకొచ్చే వార్ధక్య బాధల్ని కనీసం ఊహించుకోని బిడ్డలే ఇలాంటి విపరీత ధోరణులు, పెడదారి ఆలోచనలు పుడుతున్నాయి. ఒకవేళ తల్లిదండ్రులకు ఆస్తి ఉన్నా లేకున్నా, ఇచ్చినా ఇవ్వకున్నా, తల్లిదండ్రుల బాధ్యత తనయులదే! ఆ విషయం తెలుసుకోలేని కలి యుగంలో మనం జీవిస్తున్నందుకు చింత పడాల్సిందే.

అదేమిటో గాని మిగతా దేశాలతో పోల్చి చూస్తే భారత్ లోనే కనీస జీవన ప్రమాణ వయసు తక్కువ. భారతీయుల సగటు ఆయుర్దాయం 69 , 70 సంవత్సరాలు . జపనీయుల ఆయు: ప్రమాణం 84, 85 సంవత్సరాలు, అమెరికన్లు 76,77 ఏళ్లు బతుకుతారు. ఆస్ట్రేలియన్లు సుమారు 83, 84 సంవత్సరాలు జీవిస్తారు. ఎవరికైనా వృద్ధాప్యం వచ్చిందంటే చుట్టుముట్టే ఆరోగ్య సమస్యలన్నీ పోషకాహారలోపం, శరీరంలో రోగ నిరోధక శక్తి కరవవడం, కాలుష్య ప్రభావం, జీవనశైలి, వ్యాయామ లోపం..... వీటన్నిటి విషయంలో వయోధికులు ఏమాత్రం శ్రద్ధ వహించినా మరి కొంతకాలం జీవన ప్రమాణాన్ని పెంచుకోగలుగుతారు.

జపనీయుల కుటుంబ జీవన విధానం, ఒత్తిడిని తగ్గించుకునే జీవన శైలి, గ్రీన్ టీ సేవనం, ఒంటరితనాన్ని దూరం పెట్టడం, తేలిక పాటి వ్యాయామాలు. తక్కువ కొవ్వు, తక్కువ చక్కెర వాడకం, తోటి వారితో సత్సంబంధాలతో జీవించడం వల్లనే వారికి దీర్ఘాయుష్షు ప్రాప్తిస్తోంది. భారతదేశంలో స్త్రీలు ఎక్కువగా జీవిస్తారని ప్రతీతి. జీవశాస్త్రపరంగా మహిళల ఆరోగ్యానికి ,జీవనశైలికి కొంత ఆరోగ్య భద్రత ఉండటమే ఇందుకు కారణం కావచ్చు. దీనిపై 'ఇకిగై' అనే పుస్తకమొకటి ప్రాచుర్యంలో ఉంది.

భారతదేశంలోని రాష్ట్రాల్లో జీవించేవారి సగటు ఆయుష్షును పరిశీలించినట్లయితే ఉత్తర ప్రదేశ్,బీహార్, మధ్యప్రదేశ్‌లలో వారు 65 నుండి 67 సంవత్సరాలు జీవిస్తారు. భారతదేశంలో కాలుష్య ప్రభావిత సమస్యలున్నా , ఆరోగ్యకర జీవన శైలి కోసం ప్రతి ఒక్కరు తాపత్రయపడుతున్నందున సగటు ఆయుర్దాయంలో పెరుగుదల కనబడుతోంది. ఆయుర్దాయం మీద ప్రభావం చూపే అంశాల గురించి చూసుకున్నా వార్ధక్యంలో పిల్లలు దూరంగా ఉండటం, ఒంటరి తనంతో జీవించడం స్నేహ సంభాషణలు చేసే సన్నిహితులు లేకపోవడం, ఒంటరితనం వాళ్లలో గుబులు రేపుతుంది. అందుకే పరిసరాలు, పరిస్థితులు, మంచి చెడులు ప్రస్తావించే ఆత్మీయులు మనతో ఉంటే దేహ ఆరోగ్యం మీద వారి ప్రభావం చూపుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఒత్తిడి కలిగించే ఏ ప్రతికూల అంశాలైనా వృద్ధాప్యానికి చేరువ చేస్తాయని న్యూయార్క్ విశ్వ విద్యాలయం పరిశోధకుడు బ్యూక్యూలీ నేతృతంలో జరిగిన అధ్యయనంలో యువకుల్ని, వయోధికులని సమాంతరంగా అధ్యయనంలో చేసి భావోద్వేగ ఒత్తిడులకు గురైన,గురయ్యే వారి లాలాజలంను ఖి డిఎన్ఎ వారి మిథైలేషన్ కేన్ పద్ధతిలో వారి "బయోలాజికల్ ఏజ్" మీద ప్రభావితం చేసే అంశాలను అన్వేషించారు. అత్యంత సన్నిహితులు( టాక్సిక్స్ )కారణంగా వృద్ధాప్య వేగం 1.5 పెరుగుతుంది. భావోద్వేగం కార్టిసోలు వంటి హార్మోన్లు పెరుగుతాయి. ఇలాంటి ఎన్నో ఉదంతాలు చెప్పకుండా సన్నిహిత వ్యక్తుల ప్రభావం లో వృద్ధాప్యం తేలికగా దరి చేరుతుంది.

ఇక్కడ రోగనిరోధక శక్తి తగ్గుతుందన్న మాట.దాంతో శారీరక , మానసిక ఆరోగ్యాలు సైతం పాడవుతాయి. ఇక రక్తపోటు నిద్రలేమి? ఉద్యోగ సమస్యలతో వృద్ధాప్య ప్రక్రియ చురుకుగా సాగుతుంది .ఈ పరిశోధనలో తేలిందేమంటే సానుకూల వ్యక్తుల పరిచయమున్న వారితో సాన్నిహిత్యం వృద్ధాప్యం మందకొడిగా ఉంటుంది. ఇదంతా సకారాత్మక ప్రయోజనం అన్నమాట .ఈ పరిశీలనాంశాలు ఖిజర్నల్ ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్'లో ప్రచురితమైనవే.

దేశంలో మొత్తం సీనియర్ సిటిజన్ల జనాభా 2025 నాటికి 164 మిలియన్లకు చేరుకున్నట్లు కేంద్ర కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ తెలిపింది. మొత్తం జనాభా లో 11శాతానికి పైగా జనాభా వృద్ధాప్య వయసుకు చేరుకున్నారు.

వృద్ధాప్య జనాభా దేశ వ్యాప్తంగా ఒకేలా లేదు. 2021లో హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో జాతీయ సగటు కంటే వృద్ధుల వాటా ఎక్కువగా ఉంది. 1 జూలై 2022 నాటికి 60 ఏళ్ళ ,అంత కన్నా ఎక్కువ వయస్సు గలవాళ్ళు 14.9 కోట్ల మంది ఉన్నారని, ఇది దేశ జనాభాలో 10.5 సమానమని ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023 నివేదిక నివేదించింది. 40 కంటే ఎక్కువ మంది వృద్ధులు పేదరికంలో ఉన్నారని, వారిలో 18.7 వృద్ధులకు ఎటువంటి నికరాదాయం లేదని పేర్కొంది.

వృద్ధులలో ఈ స్థాయి పేదరికం వారి జీవన ఆరోగ్య సంరక్షణపై ప్రభావం చూపుతుందని నివేదికలో వివరించింది. వృద్ధాప్య సూచిక ప్రకారం 2021 జనాభా అంచనాల ప్రకారం భారతదేశంలో 100 మంది పిల్లలకు 33 మంది వృద్ధులు ఉన్నారు. మధ్య, ఈశాన్య రాష్ట్రాలతో పోల్చినప్పుడు దక్షిణ, పశ్చిమ భారత రాష్ట్రాలు అధిక వృద్ధాప్యాన్ని కలిగి ఉన్నాయి.

**వృద్ధులకెదురౌతున్న సమస్యలు**

శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా అనేక రకాల ఇబ్బందులు వృద్ధులకు ఎదురవుతుంటాయి. ఇదివరకే ఉన్న దీర్ఘకాలిక రోగాలతో పాటుగా వృద్ధాప్య సమస్యలైన శారీరక బలహీనత, జ్ఞాపకశక్తి తగ్గడం, అజీర్ణం, దృష్టి, దంత సమస్యలు, నరాలకు సంబంధించిన వ్యాధులు తోడవుతాయి.

**ఒంటరి తనం**

కొంతమంది భార్య లేదా భర్త మరణంతో ఏకాకి అవుతాడు. ఒంటరితనం, అభద్రతా భావం, మరణ భయం వంటి మానసిక సమస్యలు కూడా వేధిస్తాయి. ఆర్థికంగా సంపాదించ లేకపోవడంతో ఆదాయ వనరులు తగ్గుతాయి, అతి సాధారణ కారణాల వల్ల కొన్ని కుటుంబాలలో వృద్ధులు నిరక్ష్యాన్లికి, వేధింపులకు గురవుతుంటారు. వారిని పట్టించుకునే వారుండరు. కుటుంబ సభ్యులు వీరితో ఎక్కువ సమయం గడపలేక పోవచ్చు. కొంత మంది వారసులు వీరికి అనుమతి లేకుండానే ఆస్తి లేదా ఇతర ఆర్థికపరమైన వనరులను అమ్మడు లేదా దుర్వినియోగం చేస్తారు. ఈ ఆర్థికదోపిడికి ఆ విధంగా అవకాశం ఉంది. వీరి ఆరోగ్యం దృష్ట్యా సరిపడినంత ఆహారం అందుబాటులో ఉండదు. వీరి ఆరోగ్యంపై పిల్లలు పెద్దగా దృష్టి పెట్టరు. సరిపడినన్ని మందులు కొనివ్వరు. మూత్ర విసర్జన చేస్తే వస్త్రాలు మార్చకుండా అలానే ఉంటాయి. వారికి కావలిసినవి కొనివ్వరు. ఆపరిశుభ్రత కారణాన దుర్భాషలకు లోనవుతారు. కొన్ని కుటుంబాలలో వృద్ధులు భౌతిక దాడికి కూడా గురవుతున్నారు.

ఇంట్లో వారందరూ ఎవరి పనికి వారు వెళ్ళడం వలన వృద్ధులపై దృష్టి పెట్టలేకపోతున్నారు. వృద్ధులకు సంపాదనా శక్తి లేనందున వారివలన ఉపయోగంలేదనే భావనతో వృద్ధులపై నిరాదరణతో ఉంటారు. ఆర్థికంగా ఉన్నవారు కూడా తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో ఉంచుతున్నారు.

మన దేశ రాజ్యాంగంలో ఆర్టికల్ 21, ఆర్టికల్ 33(1), 39 (ఇ), ఆర్టికల్ 41, ఆర్టికల్ 46 లు వృద్ధులకు అండగా ఉంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం 2017లో తల్లిదండ్రుల, సీనియర్ సిటిజన్ నిర్వహణ సంక్షేమ చట్టాన్ని సవరించింది. తెలంగాణా ప్రభుత్వం తల్లి తండ్రుల సంరక్షణకు ప్రత్యేక చట్టం తెచ్చింది. బిడ్డలు ఉద్యోగస్తులైతే వారి జీతంలో ప్రతినెలా 10 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇది కాస్త ఊరట అనే చెప్పాలి. సీనియర్ సిటిజన్లకు గౌరవప్రదమైన స్వావలంబన కోసం ఆటల్ వయో అభ్యుదయ్ యోజన పథకం ఉంది. దేశవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో 650కి పైగా వృద్ధుల గృహాలను కేంద్రప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇవి నిరుపేద వృద్ధులకు నివాసం, ఆహారం, వైద్య సంరక్షణ, వినోదం వంటి ప్రాథమిక సౌకర్యాల ద్వారా వారి జీవన ప్రమాణాలను సంతృప్తికరంగా ఉంచే ప్రయత్నం జరుగుతోంది.

# నీటి భద్రతకు పెద్దపీట

>> టం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. వివిధ శాఖల సమన్వయంతో సాగునీటి సంఘాలు, గ్రామ పంచాయతీల భాగస్వామ్యంతో కార్యక్రమం అమలు కావాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ విధానపరమైన అంశాలను పర్యవేక్షించాలని, జిల్లా, క్షేత్రస్థాయిలో కలెక్టర్ సహా సర్పంచ్ అధ్యక్షతన పనులు చేపట్టాలని ఆదేశించారు. సాగునీటి సంఘాలు దీనికి డ్రైవింగ్ ఫోర్సుగా ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5697 గ్రామాల్లో భూగర్భజలాల ఎద్దడి ఉన్నట్టు గుర్తించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అన్ని చెరువులూ నింపి భూగర్భ జల మట్టాన్ని కనీసం 1.5 మీటర్ల మేర పెంచటం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. నీటిని నిల్వ చేయాలి.. పొదుపు చేయాలి.. మైక్రో ఇరిగేషన్ అమలు చేయాలి, ప్రతి చుక్కను సమర్థంగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు.

**ప్రాజెక్టు జలధార స్ఫూర్తిగా..** ఉపగ్రహ చిత్రాల ఆధారంగా శాస్త్రీయంగా చెరువుల మ్యాపింగ్ చేయటంతో పాటు హైడ్రాలజీ మ్యాప్ ను కూడా విశ్లేషించి అనుసంధాన ప్రక్రియను చేపట్టాలన్నారు. సాగు నీటి సంఘాలు వాటర్ బడ్జెట్ ను తయారు చేయటంతో పాటు వాటర్ ఆడిట్ కూడా చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఫీడర్ ఛానెళ్లను క్లియర్ చేయాలి, పూడిక తీత పనులు చేపట్టాలని సీఎం చెప్పారు. గుర్రపు డెక్క తొలగించాలి చెరువులు, కాల్వలను క్లియర్ చేయాలని సూచించారు. అప్పుడే ఎక్కువ నీటిని సంరక్షించుకోవచ్చు, ముంపును అరికట్టవచ్చని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. అవసరమైన మేరకు చెక్ డ్యాంలను రిపేర్లు చేయాలి.. కొత్త స్ట్రక్చర్ల నిర్మాణం చేపట్టాలని సీఎం ఆదేశించారు. భూగర్భజలాలు మరీ తక్కువగా ఉన్న చోట ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సాగునీటి సంఘాలకు ముఖ్యమంత్రి సూచించారు. అన్నమయ్య జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టు జలధార స్ఫూర్తిగా వాగులు, వంకలు, ఇతర నీటి వనరుల్ని అనుసంధానించాలన్నారు. ఎక్కడికక్కడ జల సంరక్షణా చర్యలు చేపట్టి.. ప్రతీ నీటి చుక్కనూ ఒడిసి పట్టాలని సూచించారు. నీటి భద్రతపై 100 రోజుల కార్యాచరణను అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం నుంచి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత పాలకులు ఈ సంరక్షణా చర్యల్ని పక్కన పడేశారని పూర్తిగా నిరక్ష్యం చేశారని అన్నారు. సాగునీటి సంఘాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఈ వందరోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో రైతులను, ప్రజల్ని భాగస్వాములను చేయాలని సీఎం పిలుపునిచ్చారు.

# కల్తీ నెయ్యి కేసు

>> ఎఫ్ఎస్ఐఎ బాలాజీ దీర్ఘకాలిక సెలవుపెట్టి వెళ్ళడం కూడా అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే కమిటీలోని సభ్యులు కల్తీనెయ్యి సరఫరాలో అవసరమైన ఆధారాలు సేకరించి ,చోటుచేసుకున్న అక్రమాలు,అవినీతిపై ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. 2019–24 మధ్య ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు నెయ్యిసరఫరాకు తీసుకున్న నిర్ణయాలు, రివర్స్ టెండర్లు, సరఫరాచేసిన కాంట్రాక్టర్లు చివరకు కల్తీనెయ్యి ఉదంతంపై సమగ్ర దర్యాప్తులో ఆధారాలు సేకరించిందనేది సమాచారం. ఇప్పటికే పాత్రధారులుగా ఉన్న కొందరు ఉద్యోగులను విచారణ చేసి కీలక సమాచారం సేకరించారు. నెయ్యి సరఫరాకు టెండర్లు కేటాయించిన విధానం, డైరీల నుండి నెయ్యి సరఫరా చేసిన తీరు దర్యాప్తులో కొన్ని విస్తుబోయే విషయాలు కూడా తెలిసినట్లు విషయం.

అయితే మరింత లోతుగా దర్యాప్తుకు గత టిటిడి ధర్మకర్తలమండలి కొందరు పెద్దలను,టిటిడిలో పూర్వబాధ్యతగల అధికారులను, కొనుగోళ్ళ కమిటీలో ఉన్న అధికారులను విచారణ చేయనున్నారనేది తెలుస్తోంది. టిటిడి నిబంధనలను ఉల్లంఘించి కల్తీనెయ్యి సరఫరాచేశారనేది అంశంలో పెద్దలు బయటకు వచ్చేలా ఏకసభ్య కమిటీ సాహసం ఎంతవరకు చేయగలదనేది టిటిడిలో గుప్పుమంటోంది. ఇంకా గతడిప్యూటీ ఇఒ, ఎఇఒ స్థాయి అధికారులపై చర్యలు ఉంటాయా అనేది ఇప్పుడు పెద్దట్విస్ట్‌గా మారింది.

## వారం - వర్జ్యం

06-04-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, రేవతి కార్తె
చవితి మ.2.12
అనూరాధ రా.2.57
వర్జ్యం : లేదు
దు.మ.12.34–మ.1.24, 2)ము.3.03–మ.3.53
శుభసమయం : సా.4.30–5.30
రాహుకాలం – ఉ.7.30–9.00

## వార్తాఫలం

**మేషం** : తృప్తి ఎంత గొప్పదో తెలుసుకుంటారు. అల్ప సంతోషిత్వాన్ని అలవరచుకుంటారు.ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదు.

**వృషభం:** సంతాన పురోగతి, విద్యా సంబంధమైన విషయాలు సంతృప్తినిస్తాయి. కోర్టుకేసుల నుండి బయటపడతారు.

**మిథునం:** కొత్త వ్యాపారంలోకి అడుగు పెట్టాలన్న మీ ఆలోచన కొంత ఆలస్యంగా కార్యరూపం దాలుస్తుంది. వస్త్రలాభం.

**కర్కాటకం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**సింహం:** సోదరుల సహాయ సహకారాలు అందిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.నూతన విద్యావకాశాలు కలవు.

**కన్య** : ఎదుటి వారిని ఆకట్టుకుని ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**తుల** : కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. విందు, వినోదాలు.

**వృశ్చికం:** ఏ పని చేపట్టినా విజయవంతంగా పూర్తిచేస్తారు. అనుకోని విధంగా వస్తులాభం పొందుతారు.వాహనసౌఖ్యం.

**ధనుస్సు:** మీ స్వప్రయోజనాల అభివృద్ధి కొరకు పరపతి ఉపయోగపడుతుంది. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు.

**మకరం:** సహోదరీ వర్గానికి సంబంధించి బాధ్యతలు నెరవేరుస్తారు. మానసికంగా ప్రశాంతత నెలకొంటుంది.

**కుంభం:** స్థిర చరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో చిక్కులు, వివాదాలు ఏర్పడతాయి. శ్రమకు తగిన ఫలితం.

**మీనం:** వృత్తి, ఉద్యోగాల పరంగా అపనిందలు, పిటిషన్స్, ఎదుర్కోవలసి వస్తుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

6-4pg4.qxd:6-4pg4.qxd 1/1/02 6:03 AM Page 1



వార్త

మధ్యవర్తి మాట, అడవిలోని బాట ఎంత వరకు తీసుకెళ్తాయో ఎవరికీ తెలియదు.

న- రాఛెల్

# ఇదా శాంతి మార్గం!

నచ్చిన వాళ్ల తలనిమరడం, నచ్చకపోతే శిరచ్ఛే దానికైనా వెనుకాడకపోవడం ఒక జాతి లక్షణం కాకూడదు. కానీ ఇజ్రాయెల్ ప్రభుత్వం అటువంటి ధోరణిలోనే వ్యవహరిస్తోంది. ఎక్కడా పట్టువిడుపుల్లేని వైఖరి. ఎంత అత్యాధునిక సాంకేతిక సంపన్నులను కున్నా శత్రువులను ఊచకోత కోయాలనుకునే ఆలోచన మంచిది కాదు. ఒకేదేశంలో ఒకేరకం నేరాలకు ఒకే రకమైన శిక్ష ఉంటుందని అనుకుంటాం. కానీ ఇజ్రాయెల్ మాత్రం తమ వారకైతే ఓ రకం శిక్ష,తమ జాతికి వ్యతిరే కులన్న భావంతో ఇతర జాతీయులకు మరో రకం శిక్షను ప్రతిపాదించి వారిలోని కాఠిన్యాన్ని బయటపెట్టుకుంది. ప్రాణాంతక దాడులకు పాల్పడిన పాలస్తీనియన్లకు ఉరి శిక్ష అమలు చేసేందుకు వీలుగా ఉన్న వివాదాస్పద బిల్లు ను ఇజ్రాయెల్ పార్లమెంటు ఆమోదించడం జాతి ద్వేషం ఎలాంటిదో నిరూపించింది. ఈ వివాదాస్పద బిల్లును అనుకూలంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుసహా 62 మంది ఓటేస్తే 48 మంది ఎంపీలు ఈ బిల్లును వ్యతిరే కించారు. మెజార్టీ సభ్యులు అనే విధానంలో ఈ బిల్లుకు అనుమతి లభించింది. ఈ బిల్లు ప్రకారం ఇజ్రాయెల్ వెస్ట్ బ్యాంక్‌లో నివసించే పాలస్తీనియన్లు ఉద్దేశపూర్వ కంగా చేసిన దాడులకు ఇజ్రాయెల్ మిలటరీ కోర్టులు ఉగ్రవాదచర్యగా భావిస్తే నిందితులకు మరణశిక్ష అమలు చేయనున్నారు. ఈ చట్టంపై ముస్లిం దేశాలు భగ్గుమం టున్నాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు ముదిరిన మాట వాస్తవమే అయినప్పటికీ జాతిద్వేషంతో శిక్షల స్థాయిని మార్చడం అంగీకరించేట్లు లేదు. జాతి ద్వేషంతో నిర్దాక్షి ణ్యంగా ఊచకోత కోయాలనో ఉరిశిక్షతో ఈలోకాన్నుంచే పంపేయాలనో కత్తికడితే ఆ జాతిని రక్షించేది ఎవరు. తప్పులు చేసినవారు నేరాలకు పాల్పడిన వారు శిక్షలు అనుభవించాల్సిందే. నేరస్థులకు శిక్షలు వేసేది వారిలో పరివర్తన తీసుకురావాలన్న ఏకైక లక్ష్యంతోనే శిక్షాస్మృతు లు రూపొందుతాయి. అంతే తప్ప జాతి నెపమున ద్వేష చిత్తులై ఇజ్రాయెల్ పాలకులు పాలస్తీనియన్లను ఊరికంబమెక్కించడం ఎవరూ మెచ్చరు. ఇలాంటి కఠిన చర్యల వల్ల మానవ క్రౌర్యాన్ని పరివర్తన దిశగా నడిచే అవకాశాన్ని పోగొట్టిన వారవుతారు. అలాంటి నిర్ణయాలు ఎప్పటికైనా బెడిసికొట్టాయి. ఈ చట్టాన్ని పాలస్తీనా ఖండించింది. అంతర్జాతీయంగా విమర్శలు వెల్లువెత్తా యి. ఈ చట్టంలో ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు ముప్పు ఏర్పడినట్లేనని బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, ఇటలీ తోపాటు ఐరోపాదేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అన్ని విషయాల్లోనూ ఇజ్రాయెల్‌తో అంటకాగుతున్న అమెరికా ప్రభుత్వం మాత్రం సార్వభౌమాధికారం కిందే ఇలాంటి శిక్షలపై నిర్ణయాధికారం ఉండటంతో తప్పేమీలేదన్నారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్లకు నిలువ నీడ లేకుండా చేసినిందితులుగా నిర్ధారణ చేసి ఉరికంబమెక్కిం చాలని చేసే ఏ ప్రయత్నాన్నీ అంగకరించబోమని, పాకి స్థాన్, టర్కీ, ఈజిప్ట్, ఇండోనేషియా, జోర్డాన్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరైట్స్ తదితర దేశాల విదేశాంగ మంత్రులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొ న్నారు.ఇజ్రాయెల్ తెచ్చిన ఈ చట్టం వల్ల మధ్య ప్రాచ్యంలో శాంతిప్రక్రియకు పూర్తి విఘాతమని, ప్రాంతీ య స్థిరత్వానికి ముప్పు వాటిల్లుతుందని వారుఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ చట్టం అంతర్జాతీయ చట్టాలకు, ప్రాథమిక మానవ హక్కులకు పూర్తి విరుద్ధమని ఆయా దేశాల అధ్యక్షులు, ప్రధానులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తు న్నారు. ఇప్పటికే ఇజ్రాయెల్ జైళ్లలో పాలస్తీనా ఖైదీలు తిండితిప్పలు లేక మగ్గిపోతున్నారు. ఇలాంటి పరిస్థితు ల్లో పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా చట్టసవరణ చేసి పాలస్తీనియన్లపై ప్రయోగించేందుకు కొత్తచట్టాన్ని తేవడం మానవ హక్కుల ఉల్లంఘన కిందేవస్తుందని అభిప్రాయ పడ్తున్నారు. పాల స్తీనియన్లను వివక్షాపూరితంగా శిక్షిం చాలన్న దురుద్దేశ్యంతోనే చట్టంలో పొందుపరిచారని ఆ ఏడుదేశాలు విమర్శిస్తున్నాయి. ఇలా ఇజ్రాయెల్ విధానా లన్నీ పాలస్తీనియన్ల ఊచకోత కోసమేనని భావిస్తున్నా యి. ఇది పూర్తిస్థాయి అణచివేతకు పరాకాష్ఠ.ఖైదీలపై పెరుగుతున్న అమానుష దాడులను ఆయాదేశాలు ఎండ కట్టాయి. ఇజ్రాయెల్ పార్లమెంట్ (క్నెస్సెట్) ఆమోదించిన నూతన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ప్రపంచదేశా లు కోరుతున్నాయి. ఇజ్రాయెల్ పాలస్తీనా మధ్య దశాబ్దా లుగా కొనసాగుతున్న ఘర్షణలు ఎంత హింసాత్మకంగా మారినా గతపాలకులెవరూ పాలస్తీనియన్లపై 'ఉరి' వంటి చర్యలేమీ తీసుకోలేదు. 1962లో ఒక యుద్ధ నేరస్తుడి ఉరితీత మాత్రమే జరిగింది. కానీ తాజా చట్టం నేరస్తు లుగా చిత్రీకరించి ఏ పాలస్తీనియుడినైనా ఉరితీయగల అధికారం చేతికొస్తుంది. కేవలం పాలస్తీని యన్లను తుద ముట్టించే కిరాతక చర్యకు ఇజ్రాయెల్ పలు దారులు వెతుకుతోందని అర్థమౌతుంది. చాలా దేశాల్లో 'ఉరి' శిక్ష రద్దు కోసం ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఎన్నోఒత్తిడిలు తెచ్చింది. ఉద్యమాలు చేపట్టింది. దాదాపు పదిదేశాల్లో 'ఉరిశిక్ష' రద్దుచేసిన వైనం తెలిసిందే. ఇంత క్రితమే ఆస్కారమున్న 'ఉరి' శిక్షల రద్దుకోసం ప్రయత్నా లు జరుగు తున్నా తరుణంలో తాజాగా 'ఉరి' శిక్షను చట్టబద్ధం చేసుకునే ఏ చర్యఅయినా మానవ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుంది. ఇలాంటి చర్యలను సభ్య దేశాలు ఖండించాల్సిందే. రాజకీయ అణచివేత చర్యల కన్నా మానవత్వమే ముఖ్యమని భావించాల్సిన తరుణం ఆసన్నమైంది. నేరాన్ని నేరంగా, శిక్షని శిక్షగా చూడాలి తప్ప దాని వెనుక జాతి, కుల,మత, ద్వేషాలను కారణా లుగా ఎంచుకోకూడదు. తాజా చట్టం అమలు చేస్తే ఇజ్రాయెల్‌కు పాలస్తీనియన్ల మధ్య శాంతి సదృశ్యమైన



మన భవిష్యత్తు మనం పుట్టిన ఘడియలు బట్టిగాని మరింకా దేనిమీదనో గాని ఆధారపడి లేదు. అది కేవలం మన స్వశక్తిపై ఆధారపడి ఉంది.

షేక్స్పియర్



ప్రతి వాడు ఓర్పుతో ఉండలేడు. అలా ఉన్నవాడే తనను తాను జయించగలడు.

మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు

### పెరుగుతున్న డిజిటల్ మోసాలు

డిజిటల్ యుగంలో సాంకేతికత జీవితం సులభతరం చేస్తున్నకొద్దీ,అదేసాంకేతికతను ఆయుధంగా మలచుకుని మోసాలకు పాల్పడే శక్తులు కూడా పెరుగుతున్నాయి. ఇటీవలి కాలంలో అత్యంత ప్రమాదకరంగా మారుతున్న సైబర్ నేరాలలో కృత్రిమమేధ ఆధారితనకిలీ రూపకల్పన మోసాలుముఖ్యమైనవిగానిలుస్తున్నాయి.మనిషి ముఖం, స్వరం,మాటతీరు, భావప్రకటనలను అసలైనట్లే అనుక రించి నకిలీదృశ్యాలు,ధ్వనులు సృష్టించడం ఇప్పుడు నేర గాళ్లకు సులభమైంది. వినోదం,పరిశోధన కోసం ఉప యోగించాల్సిన ఈసాంకేతికత, ప్రజల నమ్మకాన్ని దోచు కునే సాధనంగా మారడం ఆందోళనకరం. మాట్లాడని మాటలను మాట్లాడినట్లుగా,చేయనిపనులను చేసినట్లుగా చూపించే నకిలీ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వేగం గా వ్యాప్తి చెందుతున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బిసిలపై దృష్టి సారించాలి

బిసి కుటుంబాలు చాలావరకు దిగువస్థాయి ఆదాయం లోనే ఉంటారు. వృత్తులు బాగా పడిపోయిన తర్వాత కు టుంబఆదాయం బాగాతగ్గినది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పథకాలుపెడుతున్న కూడా బిసిలు నిరుద్యోగులుగా ఉంటున్నారు. కేంద్ర,రాష్ట్రప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో ఏ మాత్రం రిజర్వేషన్ ఇచ్చినా అది సమంజసమే. పోటీ పరీక్షల ఎంపికలో వీరికి పరీక్ష ఫీజు రాయితీ, హాజరు అయ్యేందుకు ఉచిత ట్రైన్ రిజర్వేషన్ ఇవ్వడం న్యాయ మైన కోరిక. ప్రస్తుతం ప్రభుత్వం నడుపుతున్న కోచింగ్ కేంద్రాలలోకూడా నామమాత్రపు ఫీజుఉంటేఎంతో మంది పోటీలో తప్పకనెగ్గుతారు.ప్రభుత్వంచేపట్టే ఇతర నూతన పథకాల్లో ఈఅంశాన్ని చేరిస్తే బిసిల అభ్యున్నది సాధ్యం.

- బి.మేఘనాదం, విశాఖపట్నం

### కాలాన్ని తక్కువ అంచనా వేయొద్దు

ఎక్కడో యుద్ధం జరుగుతే భారతదేశంలో ప్రస్తుతం నడు స్తున్నకథ ఏంటంటే గ్యాస్‌ఉందిగా కట్టెలు ఎందుకు మన కు అని దూరం పెట్టిన కట్టెలు కూడా ఈ రోజు కావాలి అంటున్నావ్ కదా. బండిఉందిగా నడవడం ఎందుకు దం డగ అనే రోజు నుంచి ఇక నడవడానికి అలవాటు పడాలి అనేరోజువరకు తెచ్చిందికదా.సోదర ఏదితక్కువ అంచనా లేదా చిన్నచూపు చూడొద్దు. యుద్ధాల రీత్యా ముందు ముందు ఏం జరుగుతుందో.

- ఎం. శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### వైద్య సౌకర్యాలు కల్పించాలి

రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రత్యేకంగా నగదు రహిత ఆరోగ్య బీమాపథకం ప్రవేశపెట్టడం చాలా సంతోషక రమైన విషయం. దీనివలన దాదాపు 8లక్షల మందికి లబ్ధి జరుగుతుందని తెలుస్తున్నది. ఇదే రీతిలో సింగరేణి డిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని గత సంవత్సరాలుగా కోరుతూనే ఉన్నాం. ప్రస్తుతం 40వేల రూపాయల చెల్లింపుతో జీవితాంతం భార్యాభర్తలు ఇరువురికి కలిపి 8 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. అయితే కొన్ని దీర్ఘకాల వ్యాధులకు ఉచితంగానే వైద్య సౌకర్యాలు కల్పిస్తు న్నారు. సింగరేణి దవాఖానాలలో ఉచితంగా అవుట్ పేషంట్ వైద్యసౌకర్యాలు అందిస్తున్నారు.దినదినం పెరుగుతున్న వైద్య ఖర్చులతో కొత్తగా పుట్టుక వస్తున్న రోగాలకు ఈ ఎనిమిది లక్షలు సరిపోవడం లేదు ఫలితంగా సరియైన వైద్యం కోసం తల్లడిల్లి అల్లాడిపోతున్నాం.

- డి. రాంచందర్ రావు, హైదరాబాదు

### ఆర్థిక వ్యవస్థకు పునాది

పర్యాటక రంగం కేవలం వినోద సాధనం మాత్రమే కాదు, అది ఆర్థిక వ్యవస్థకు ఊపిరిపోసే శక్తివంతమైన యంత్రం. భారతదేశం పర్వతాలు,అరణ్యాలు, తీరప్రాంతాలు, చారిత్రక కట్టడాల వంటి అపారమైన వైవిధ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల లోపం, కనెక్టివిటీ సమస్యల వల్ల పర్యాటకరంగం తన పూర్తిసామర్థ్యాన్ని అందుకోలేకపోతోంది. కేవలం హోటళ్లు నిర్మించడమే కాకుండా, మెరుగైన రవాణా, పారిశుద్ధం, భద్రత డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలను కల్పించినప్పుడే అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించగలం. ముఖ్యంగా పర్యావరణ సున్నిత ప్రాంతాల్లో స్థిరమైన టూరి జంనమూనాలను అనుసరించడం అనివార్యం.అభివృద్ధి పేరు తో ప్రకృతిని దెబ్బతీస్తే అదిదీర్ఘకాలిక నష్టానికి దారితీస్తుంది.

- కె.రామారావు, నల్గొండజిల్లా

### గ్రామీణ రోడ్లను బాగు చేయాలి

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ప్రమాదకరంగా మారాయి. చాలా గ్రామాలలో రోడ్లు గుంతలమయంగా మారి,కంకరతేలి ప్రమా దాలు జరిగే విధంగా తయారయ్యాయి. అదే విధంగా రోడ్ల వెంట కంపచెట్లు పెరిగి వాహనదారులు గాయపడేవిధంగా ఉంటున్నాయి.వెంటనే సంబంధిత అధికారులు గ్రామీణ ప్రాం తాలలో ప్రమాదకరంగా దెబ్బతిన్నరోడ్లను పరిశీలించి తాత్కా లిక మరమ్మత్తులు చేపట్టాలి. కనీసం గుంతలలో మట్టినైనా నింపి ప్రమాదాలకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలి.

-టి. యోగేందర్, నల్గొండ జిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి: ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# యుద్ధముప్పు నుంచి ఇక తప్పకొందాం

**ప్రత్యేకంగా దేశంలో అధికారంలో ఉన్నరాజకీయ నాయకుల సమన్వయం అధికార యంత్రాంగం సమయానుకూల నైపుణ్యం సామరస్య పూర్వక ధోరణి వల్ల భారత్ ఆర్థిక పురోభివృద్ధితోపాటు ప్రజాస్వామ్య దేశంగా పరిణితిని సాధిస్తున్నదన్న విశ్వాసాన్ని ప్రపంచ వ్యాప్తంగా కలిగించింది. అయితే అమెరికా, ఇరాన్, ఇజ్రాయిల్ అనవసర యుద్ధం భారత్ లాంటి దేశాలకు ఎలాంటి ముప్పు చేస్తుందో ఆర్థిక తిరోగమనానికి కారణం అవుతుందో అస్తవ్యస్త పరిస్థితులకు దారితీస్తుందో ఊహకు అందకుండా ఉంది. ఇప్పటికైనా దాదాపు నెల రోజుల్నుంచి జరుగుతున్న ఈ చిన్నసైజు యుద్ధం మూడవ ప్రపంచ యుద్ధంగా మారకుండా ఉండేందుకు రష్యా, చైనా లాంటి దేశాలు గల్ఫ్‌దేశాలు వెస్ట్ ఏషియాలోని అన్నిదేశాలు భారత్ తోడ్పాడుతో యుద్ధ విరమణ ఒప్పందం కుదిరేలా చూడగలుగుతే అసలు సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. ఇంగిత జ్ఞానం సామాన్యులకు కాని, అహంకారంతో విర్రవీగే దేశాలకు అన్నీ నష్టపోయిన తర్వాత కలుగుతుందని పెద్దలు అంటారు. ఆలస్యం చేస్తే అమృతం విషంగా మారకతప్పదు.**



రావులపాటి సీతారాం రావు

ఏ శాఖలోనైనా, ఏ ఉద్యోగంలోనైనా అనుభవంతో రిటైర్ అయిన అధికారి ఆసక్తికరమైన విషయాలు ముచ్చటించినా పెద్దగా పట్టించుకోని మనస్తత్వం చాలా మందికి ఉంటుంది. కానీ కొందరు అలాంటి ముచ్చట్లను ప్రోత్సహిస్తారు. ఈ మధ్య ఒక అధికారే ఇరాన్, ఇజ్రాయెల్ ఘర్షణలూ అమెరికా జోక్యం నేపథ్యంలో కొన్ని అంశాలు స్నేహితులతో ప్రస్తావించడం జరిగింది. లోతైన ఆ వివరణ వినేవారి ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేయటమే కాకుండా, ఆ సమస్య పట్ల అవగాహన పెంచింది. మొదటి ప్రపంచ యుద్ధం ఆస్ట్రేలియా- హంగేరీ ఆర్చ్‌డ్యూక్ ఫ్రాంజ్ ఫెర్డినాండ్‌ను చంపేయడంతో మొదలైంది. రెండవ ప్రపంచ యుద్ధం జర్మనీ,పోలెండ్‌ను ఆక్రమించటంతో మొదలైంది. ఇద్దరి మధ్య మొదలైన యుద్ధంలో ఇతర దేశాలు పాల్గొనటం జరిగింది. నిజానికి ఆ ఇద్దరి మధ్య ఉన్న కారణాలు వారి స్వప్రయోజనాలకు సంబంధించినవే. మొదటి ప్రపంచ యుద్ధంలో మిగిలి ఉన్న సమస్యలు, రెండవ ప్రపంచ యుద్ధం జరగటానికి కారణమవుతే, ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ప్రపంచ యుద్ధాలు ముగిసిన తర్వాత కూడా ఉండటం చేత 'కోల్డ్ వార్' అని పిలవబడే ప్రచ్ఛన్న యుద్ధం అంతే కొనసాగటం గమనార్హం. సోవియెట్ యూనియన్ ఆఫ్ రష్యా నిలువునా చీలిన తర్వాత కూడా సమస్యలు సమస్యలుగానే మిగిలి ఉన్నాయి. ఈ రెండు ప్రపంచ యుద్ధాలు ఇష్టంలేని రాజ్యాలను కూడా పాల్గొనేటట్లు చేశాయి. వారు ఇష్టం లేని పరిస్థితులలో కూడా యుద్ధాలవైపు వారి శత్రుత్వాలే కారణం కావటంతో గత్యంతరం లేక తల దూర్చాల్సి వచ్చింది. ఈ రెండు ప్రపంచ యుద్ధాల ప్రభావం జోక్యం చేసుకోని దేశాల మీద కూడా తీవ్రంగాపడింది. ప్రపంచ వాణిజ్య, వ్యాపారాలు, ఎగుమతి, దిగుమతులు అస్తవ్యస్త పరిస్థితులకు లోనయ్యాయి. దాదాపు అశనిపాతంలా దాపురించిన యుద్ధాల పరిణామాలు చాలా వరకు ప్రపంచ దేశాలను వెన్నాడుతూనే ఉన్నాయి. ఇప్పుడు ఈ నెల రోజుల సంరక్షణల ప్రభావం అదే విధంగా ఉండొచ్చు. మనుషులకు భగవంతుడు ఆలోచనాశక్తిని ఇచ్చాడు కానీ దురాలోచనలు చేయడానికి ప్రతిబంధకాలు మనుషుల మేధస్సుకు పెట్టకపోవడం వల్ల కొన్ని తెచ్చిపెట్టుకుంటున్న ఆపదలతో సతమతమవుతూ, నాయకుల అహానికి బలవుతూ, సామాన్యులు కడగండ్లపాలు అవుతున్నారు. డాలర్ విలువనూ, దాని ద్వారా వ్యాపారాన్ని వృద్ధి చేసుకోటానికి అమెరికా దేశం వేసిన ఎత్తుగడ ముస్లిం దేశాలను అంటే గల్ఫ్ దేశాలను తన రక్షణ నీడలో ఉండే ప్రణాళికతో మిలటరీ బేస్‌లను గల్ఫ్ దేశాలలో ఏర్పాటు చేసి, నిరంతరం తన మీద ఆధారపడే రీతిలో చాలా వరకు విజయం సాధించింది. అటు ఇజ్రాయిల్, యూదుల కోసం ఇటు ఇరాన్ లాంటి దేశాలు పాలస్తీనా కోసం ఘర్షణలు పడక తప్పని పరిస్థితిలో అమెరికా డాలర్‌కు చమురు గనుల



ఉత్పత్తులలో లాభాలు పొందుతూ బలపడేటట్లు చేసింది. ప్రస్తుతం గల్ఫ్ దేశాలు, ప్రస్తుత యుద్ధ వాతావరణంలో దెబ్బల అబ్బాయిగా అమెరికా దౌత్య విధానంతో శిక్షను అనుభవించక తప్పటం లేదు. సొమ్ము ఒకరిదైతే సోకు మరొకరిది. శిక్ష వేరొకరిది అన్న రీతిలో ప్రపంచ దేశాల పరిస్థితులు మారాయి. ఈ పరిణామాలు మొదలవటానికి ముఖ్యకారణం లోతుగా పరిశీలిస్తే అవగతమవుతుంది. షియా తెగకు చెందిన ఇరాన్ దేశం శాశ్వత శత్రువుగా యూదులకు మారటంతో ఇజ్రాయెల్ దేశం మనుగడ కష్టమయింది. ప్రపంచ దేశాలు ఇరుపక్షాల మధ్య సంధికుదిర్చి ఇరాన్, ఇజ్రాయిల్‌కు అధికారిక గుర్తింపు ఇచ్చేటట్లు చేసినట్లయితే మిడిల్ ఈస్ట్‌లో శాంతి నెలకొల్పబడేది. కానీ అది జరగలేదు. ఇప్పుడు న్యూట్రల్ దేశాలు అమెరికా, ఇరాన్ యుద్ధంలో తలదూరుస్తే మూడవ ప్రపంచయుద్ధం ఖాయంగా సంభవిస్తుంది. చరిత్ర మరోసారి పునరావృతం అవుతుంది. రష్యా, చైనాలు బహిరంగంగా యుద్ధ భూమిలోకి ప్రవేశించకపోతే మూడవ ప్రపంచ యుద్ధం జరగకుండా ఉండే అవకాశం ఉంది. ఇరాన్‌ను బలపర్చే ఎమెన్, హౌతీలను అదుపులోఉంచగలుగుతే యుద్ధపరిణామాలు మరో విధంగా ఉంటాయి.హార్మూజ్ జలసంధి ఇరాన్‌చేజారితే యుద్ధం ఆగుతుందని అమెరికా భావిస్తున్నది. అమెరికా ఎత్తుగడ పారుచే చమురు గనుల మీద పట్టుసాధించి మళ్లీ డాలర్‌ను గ్లోబల్ మారక ద్రవ్యంగా మార్చవచ్చని ట్రంప్ ఆలోచన. ఎప్పుడూ బిజినెస్ ఏంగిల్‌ను దృష్టిలో పెట్టుకొని పరిపాలన సాగించే అధ్యక్షుడ్ని అమెరికన్ ప్రజలు ఎన్నుకోవటం లాభమో, నష్టమో కాలంగడిస్తేనే గాని బయటపడదు. హార్మూజ్ అమెరికా గెలుపు, ఓటములను ప్రభావితం చేస్తుందని నిపుణుల అంచనా. అంచనాలు నిజాలు కావల్సిన అవసరం లేదని కాలగమనం తెల్పుతూనే ఉంటుంది. ఏదో చిన్నచిన్న సంఘర్షణలతో చాలావరకు యుద్ధరహిత వాతావరణంలోకాలం వెళ్లబుచ్చుతున్న ప్రపంచ దేశాలు ఈప్రస్తుత పరిణామాలతో బిక్కుబిక్కున దినమొకగండంగా ప్రమాదాల అంచున ఉన్నాయి. కాశ్మీరు సమస్యకు పాకిస్థాన్ చైనా లాంటి దేశాలు అప్పుడప్పుడూ నిప్పురాజేస్తూ భారత్‌కుగడ్డుకలాన్ని సృష్టించాలని విఫల ప్రయత్నాలు చేశాయి. సంయమనంతో, సమస్యను సమస్యగానే కుదించి,ఇతరదేశాల జోక్యాలను అదుపులో ఉంచుతూ ప్రపంచ దేశాలకు ముఖ్యంగా పెద్ద దేశాలకు భారత్ ఏ సమస్యనైనా సమర్థవంతంగా పరిష్కరించుకోగలదన్న నమ్మకాన్ని కల్గించింది. ప్రత్యేకంగా దేశంలో అధికారంలో ఉన్నరాజకీయ నాయకుల సమన్వయం అధికార యంత్రాంగం సమయానుకూల నైపుణ్యం సామరస్య పూర్వక ధోరణి వల్ల భారత్ ఆర్థిక పురోభివృద్ధితోపాటు ప్రజాస్వామ్య దేశంగా పరిణితిని సాధిస్తున్నదన్న విశ్వాసాన్ని ప్రపంచ వ్యాప్తంగా కలిగించింది.అయితే అమెరికా,ఇరాన్, ఇజ్రాయిల్ అనవసర యుద్ధం భారత్ లాంటి దేశాలకు ఎలాంటి ముప్పు చేస్తుందో ఆర్థిక తిరోగమనానికి కారణం అవుతుందో అస్తవ్యస్త పరిస్థితులకు దారితీస్తుందో ఊహకు అందకుండా ఉంది. ఇప్పటికైనా దాదాపు నెల రోజుల్నుంచి జరుగుతున్న ఈ చిన్నసైజు యుద్ధం మూడవ ప్రపంచ యుద్ధంగా మారకుండా ఉండేందుకు రష్యా,చైనా లాంటి దేశాలుగల్ఫ్‌దేశాలు వెస్ట్ ఏషియాలోని అన్నిదేశాలు భారత్ తోడ్పాడుతో యుద్ధ విరమణ ఒప్పందం కుదిరేలా చూడగలుగుతే అసలు సమస్యలను చర్చలద్వారా పరిష్కరించుకోవచ్చు. ఇంగిత జ్ఞానం సామాన్యులకు కాని,అహంకారంతో విర్రవీగే దేశాలకు అన్నీ నష్ట పోయిన తర్వాత కలుగుతుందని పెద్దలు అంటారు. ఆలస్యం చేస్తే అమృతం విషంగా మారకతప్పదు.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న కేన్సర్

ఎల్లబోయిన వెంకటేశ్వర్లు

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి 10 నిమిషాలకు ఒక కొత్త క్యాన్సర్ కేసు నమోదవుతుండగా, ప్రతి 20 నిమిషాలకు ఒక ప్రాణం కోల్పోతుండటం అత్యంత ఆందోళనకర విషయం. 2025 సంవత్సరంలోనే సుమారు 53 వేల కొత్త క్యాన్సర్ కేసులు నమోదై, దాదాపు 29 వేల మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వెల్లడించడం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోంది. అంటే రోజుకు సగటున 147 మంది క్యాన్సర్ బారిన పడుతుండగా, 80మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇది సాధారణ ఆరోగ్య సమస్య కాదు సమాజాన్ని మెల్లగా కుదిపేస్తున్న మౌన మహమ్మారి. ఇది కేవలం వైద్య రంగానికి సంబంధించిన సమస్యగా చూడటం సరైంది కాదు. ఇది పర్యావరణం, ఆహార భద్రత, పారిశ్రామిక నియంత్రణ, ప్రజా ఆరోగ్య విధానాల వైఫల్యానికి ప్రతిబింబంగా మారింది. ముఖ్యంగా కలుషిత నీరు, పరిశ్రమల వ్యర్థాలు, అధికంగా ఉపయోగిస్తున్న పురుగుమందులు పేగు క్యాన్సర్లకు ప్రధాన కారణాలుగా ఐసీఎంఆర్ పేర్కొనడం పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారిందో సూచిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో పెరుగుతున్న రసాయన కాలుష్యం, వ్యవసాయంలో అధికంగా వాడుతున్న పురుగుమందులు, పట్టణాల్లో నియంత్రణ లేకుండా విడుదలవుతున్న పారిశ్రామిక వ్యర్థాలు ప్రజల ఆరోగ్యాన్ని నిశ్శబ్దంగా దెబ్బతీస్తున్నాయి. చాలాసందర్భాల్లో ప్రజలు తాగుతున్న నీరు సురక్షి తమా కాదా అన్న అవగాహన కూడా లేకుండా జీవిస్తున్నారు. దీని ఫలితంగా క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. మరో ముఖ్యమైన సమస్య క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యం. చాలామంది రోగులు మొదటి దశలో గుర్తించకపోవడం వల్ల చివరి దశలోనే ఆసుపత్రులకు చేరు తున్నారు. ఈపరిస్థితి మరణాల సంఖ్య పెరగడానికి ప్రధా న కారణంగా మారుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో స్క్రీనింగ్ సౌకర్యాలు తక్కువగా ఉండటం, ప్రజల్లో అవగాహన లోపించడం కూడా పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. ప్రభుత్వాలు ఇప్పటికైనా ఈ సమస్యను అత్యవసర ప్రజా ఆరోగ్య సంక్షోభంగా గుర్తించి చర్యలు తీసుకోవాలి. ప్రతి జిల్లాలో క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయ డం, తాగునీటి నాణ్యతపై కఠిన నియంత్రణలు అమలు



చేయడం, పరిశ్రమల వ్యర్థాల విడుదలపై కఠిన పర్యవేక్షణ అవసరం. ముఖ్యంగా వ్యవసాయంలో విషపూరిత పురుగు మందుల వినియోగాన్ని నియంత్రించాల్సిన అవసరం అత్యవసరం.అలాగే ప్రజల్లో అవగాహన పెంచడం అత్యంత కీలకం. క్యాన్సర్ ప్రారంభ లక్షణాలపై గ్రామస్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తే, చాలా కేసులను ముందుగానే గుర్తించవచ్చు. ముందస్తు గుర్తింపు జరిగితే క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేసే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. ఇది వైద్యపరంగా నిరూపితమైన నిజం.జీవనశైలి మార్పులు, ఫాస్ట్ ఫుడ్ అలవాట్లు, వ్యాయామం లేకపోవడం, ధూమపానం, మద్యం వినియోగం కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతున్నాయి. ప్రజలు తమ ఆరోగ్యంపై బాధ్యత తీసుకోవాల్సిన సమయం వచ్చింది. ఆరోగ్యకరమైన ఆహారం,పరిశుభ్రమైన నీరు,క్రమమైన ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి చేయాలి. క్యాన్సర్ పెరుగుదల కేవలం వైద్య సమస్య కాదు ఇది అభివృద్ధి నమూనాపై ప్రశ్నలు లేవనెత్తుతున్న హెచ్చరిక.పరిశ్రమల అభివృద్ధి ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి జరగకూడదు. అభివృద్ధి అంటేప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి కానీ వారి ప్రాణాలు ప్రమాదంలో పడకూడదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితి ప్రభుత్వానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా హెచ్చరిక. ప్రతి గ్రామం, ప్రతి పట్టణం ఆరోగ్య భద్రతను ప్రాధాన్యతగా తీసుకోవాలి. లేకపోతే ఈ మౌన మహమ్మారి భవిష్యత్తులో మరింత పెద్ద సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా మేల్కొని చర్యలు తీసుకుంటేనే ప్రాణాలను కాపాడగలం. రాష్ట్రంలో క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్న ఈపరిస్థితి కేవలం వైద్యరంగానికి మాత్రమే చెందిన సమస్య కాదనిగుర్తించాలి. ఇది సమగ్ర ప్రజాఆరోగ్య సంక్షోభంగా మారుతోంది.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటినాణ్యతపై సరైనపర్యవేక్షణ లేకపోవడం, వ్యవసాయంలో అధికంగా ఉపయోగిస్తున్న రసాయన ఎరువులు, పురుగుమందులు ప్రజలఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.అదేసమయంలో పట్టణాల్లో పారిశ్రామికకాలుష్యం, వాయు కాలుష్యం కూడా క్యాన్సర్ వ్యాప్తికి కారణమవుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తు నిర్ధారణ(స్క్రీనింగ్) వ్యవస్థను గ్రామస్థాయికి తీసుకెళ్లడం అత్యంత అవసరం. ప్రతి మండలంలో ఆరోగ్యపరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచిత పరీక్షలు అందిస్తే మరణాల సంఖ్య గణనీయంగా తగ్గేఅవకాశం ఉంది.అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలి,పరిశుభ్రమైన ఆహారం,శుద్ధమైన తాగునీటి వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రభుత్వం, వైద్యనిపుణులు,సమాజం కలిసి పనిచేస్తేనే ఈమౌన మహమ్మారిని అరికట్టడంసాధ్యం.ఇప్పుడే చర్యలుతీసుకుంటే

# తమిళ రాజకీయాలు కొత్త చరిత్రను లిఖిస్తాయా!

ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ, తమిళనాట రాజకీయ వాతావరణం గతంలో ఎన్నడూ లేనంతగా వేడెక్కుతోంది. ఇక్కడ రాజకీయాలు ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన ఒరవడిని, విభిన్నమైన సిద్ధాంతాలను కలిగి ఉంటాయి. ద్రవిడ సిద్ధాంతం, సినీ గ్లామర్, భావోద్వేగపూరితమైన ఓటింగ్ సరళి అక్కడ విజయకేతనాన్ని నిర్ణయించే కీలక శక్తులు. అటు దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని శాసించిన కరుణానిధి, జయలలిత వంటి ధ్రువతారలు లేని లోటు ఈసారి ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు వారి వ్యక్తిగత ప్రభావితంతో సాగిన రాజకీయం, ఇప్పుడు సంస్థాగత బలం, కొత్త ఎత్తుగడల చుట్టూ తిరుగుతోంది. ముఖ్యమంత్రి స్టాలిన్ తన పరిపాలనా దక్షతతో పట్టు నిలుపుకోవాలని ప్రయత్నిస్తుంటే, అటు ప్రతిపక్ష అన్నాడీఎంకే, బీజేపీతో కలిసి తన ఉనికిని చాటుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది. గత ఐదు దశాబ్దాలుగా డీఎంకే అన్నాడీఎంకేల మధ్యే సాగిన ద్వంద్వ పోరు కాస్త, సినీ నటుడు విజయ్ ఎంట్రీతో త్రిముఖ పోరుగా మారింది. ఐదేళ్ల పాలన తర్వాత అధికార డీఎంకేకు భిన్నమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. ముఖ్యమంత్రిగా స్టాలిన్ తన మార్కును చూపే ప్రయత్నం చేసినప్పటికీ, కొన్ని అంశాలు ఇటు రాజకీయ నేతల్లో, అటు ప్రజల్లో ప్రతికూలతను పెంచాయి. తన కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌ను డిప్యూటీ సీఎం చేయడం, పార్టీలో ఆయన ప్రాధాన్యత విపరీతంగా పెరగడం వారసత్వ రాజకీయాలపై విమర్శలకు దారితీసింది. ఇది యువతలో, పార్టీలోని సీనియర్ నాయకులలో కొంత అసంతృప్తిని రగిలించింది. పలువురు మంత్రులపై ఈడీ దాడులు, సెంథిల్ బాలాజీ వంటి కీలక నేతలు జైలుకు వెళ్లడం పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీశాయి. ప్రభుత్వ కాంట్రాక్టులలో అవినీతి జరుగుతోందని ప్రతిపక్షాలు బలంగా ప్రచారం చేస్తున్నాయి. అటు తమిళనాడులో డ్రగ్స్ విక్రయాలు పెరిగాయనే ఆరోపణలు, ముఖ్యంగా స్కూల్ పిల్లల వరకు ఇవి చేరుతున్నాయనే వార్తలు సామాన్య ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. చెన్నైతో పాటు ఇతర ప్రధాన నగరాల్లో ఇటీవల జరిగిన కొన్ని హత్యలు, రాజకీయ గొడవలు ప్రభుత్వంపై విమర్శలకు తావిచ్చాయి. మరోవైపు విద్యుత్ ఛార్జీలు, ఆస్తి పన్నులపెంపు మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలపై భారాన్ని పెంచింది. 'ద్రవిడ మోడల్' అంటే ప్రజలపై పన్నులు వేయడమేనా అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన కొన్ని ప్రధాన వాగ్దానా



లు అమలు కాకపోవడంపై ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థుల్లో అసహనం నెలకొంది. గత ఏడాది వర్షాలు, వరదల సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ద్రవిడ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి అన్నాడీఎంకే బీజేపీ పొత్తుపైనే ఉంది. అన్నాడీఎంకేకు ఉన్న పక్కా గ్రామీణ ఓటు బ్యాంక్, బీజేపీకి ఉన్న పట్టణ/హిందూ ఓటు బ్యాంక్ కలిస్తే అది డీఎంకేకు గట్టి పోటీనిస్తుంది. అటు బీజేపీతో పొత్తు వల్ల అన్నాడీఎంకేకు ఉన్న ముస్లిం, క్రైస్తవ ఓటు బ్యాంక్ దూరమయ్యే ప్రమాదం ఉంది. గత ఎన్నికల్లో ఓటమికి ఇదే ప్రధాన కారణం. మరోవైపు బీజేపీ నేత అన్నామలై శైలి అన్నాడీఎంకే నేతలకు నచ్చడం లేదు. స్వతంత్రంగా ఎదగాలని చూస్తున్న బీజేపీ, అన్నాడీఎంకేను కేవలం ఒక మెట్టుగా వాడుకోవాలని చూస్తోందని వారి అనుమానం. ఈ పొత్తు వల్ల డీఎంకే వ్యతిరేక ఓట్లు ఎన్నికల్లో కూటమికి కలిసి వచ్చే అవకాశముంది. 'దళపతి' విజయ్ ప్రవేశంతమిళ రాజకీయాల్లో ఒక సంచలనం. ఆయన కొత్త పార్టీ 'తమిళగ వెట్రి కళగం'పై భారీ అంచనాలు ఉన్నాయి. విజయ్‌కుఉన్న భారీ అభిమాన సంఘాలు ఓట్లుగా మారితే, ఆయన కింగ్ మేకర్ అయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా 18-35 ఏళ్ల మధ్య ఉన్న యువత మార్పు కోరుకుంటున్నారు. విజయ్ తన ఎజెండాలో 'ద్రవిడ జాతీయవాదం', 'తమిళ జాతీయ వాదం' రెండింటినీ బ్యాలెన్స్ చేస్తున్నారు. ఇది ఇతర పార్టీల నుంచి ఓటర్లను ఆకర్షించే అవకాశం ఉంది. గతంలో కమల్ హాసన్ కూడా ఇలాగే భారీ అంచనాలతో వచ్చినప్పటికీ ఆశించిన ఫలితం సాధించలేదు. విజయ్ కేవలం తన చరిష్మా మీద ఆధారపడుతున్నారా లేక క్షేత్రస్థాయిలో బలమైన వ్యవస్థను నిర్మిస్తున్నారా అన్నది చూడాలి.ఈఎన్నికల్లో విజయ్ పార్టీ 15-18శాతం ఓట్లను సాధించవచ్చని ప్రాథమిక అంచనాలు చెబుతున్నాయి. ఇది ఏపార్టీని దెబ్బతీస్తుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్. సాంప్రదాయ ఓటు బ్యాంకుకు తోడుగా, ఈసారి కొత్త పార్టీలరాకతో ఓట్ల చీలిక తప్పనిసరి అనిపిస్తోంది. సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి అద్భుతాలు సృష్టించిన చరిత్ర కలిగిన ఈ గడ్డపై,విజయ్ ప్రభావం రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేలా కనిపిస్తోంది. సిద్ధాంతాల వారసత్వాన్ని కాపాడుకోవాలనే తపన ఒకవైపు, మార్పు కోరుకునే కొత్తతరం ఆకాంక్షలు మరోవైపు వెరసి తమిళనాడు రాజకీయాలు ఇప్పుడు ఒక అత్యంత ఉత్కంఠభరితమైన దశకు చేరుకున్నాయి. రాబోయే ఎన్నికలు కేవలం ఒకపార్టీ గెలుపును మాత్రమేకాదు,తమిళనాట భవిష్యత్ రాజకీయ దిశను కూడా నిర్ణయించబోతున్నాయి. ఈ నెల23న జరిగే అసెంబ్లీ ఎన్నికలు ద్రవిడ రాజకీయాల భవిష్యత్తును ఎటు తేల్చుతాయో వేచిచూడాలి.

# ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కుట్ర

## టిఎంసి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

### జియాగంజ్ సభలో సిఎం మమతా బెనర్జీ



**ముర్షిదాబాద్, ఏప్రిల్ 5:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఇవిఎంలు) ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అనుమానం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ యంత్రాలను అత్యంత అప్రమత్తతతో కాపలా కాయాలని ఆమె పిలుపు నిచ్చారు. ముర్షిదాబాద్ జిల్లాలోని జియాగంజ్‌లో నిర్వహించిన ఎన్నికల సభలో బెనర్జీ మాట్లాడుతూ 'ఒకవేళ ఏదైనా ఇవిఎం పాడైతే, మీరు వేచి ఉండాల్సి వస్తుంది. ఓటింగ్ కోసం అదే ఇవిఎంలను మళ్లీ ఉపయోగించడానికి అనుమతించవద్దు. మరమ్మతుల తర్వాత ఆ ఇవిఎంలను తిరిగి వాడటానికి వారిని అనుమతించకండి. మరమ్మతు పేరుతో వారు దానిలో ఏదైనా చిప్ అమర్చి ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉంది. వారు చేయలేని పని అంటూ ఏదీలేదు. ఓటింగ్ పూర్తయి, ఇవిఎంలను భద్రపరిచిన తర్వాత, ఆ యంత్రాలను మీ ప్రాణాల కంటే మిన్నగా కాపలా కాయండి' అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదే సమయంలో ఇటీవల భవానిపూర్ నియోజకవర్గంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొన్న బిజెపి రోడ్‌షో సందర్భంగా చోటు చేసుకున్న గందరగోళంపై కూడా సిఎం బెనర్జీ స్పందించారు. ఆ రోడ్‌షో కోసం బయటి ప్రాంతాల నుండి ప్రజలను తీసుకువచ్చారని ఆరోపించారు. 'భవానిపూర్‌లోని నా ఇంటి ముందు దాడి జరిగింది. వారు నా పోస్టర్ల మీద ఉమ్మివేశారు. అభిషేక్ ఇంటి వైపు చెప్పులు చూపించారు. స్థానిక ప్రజలు దీనిని తీవ్రంగా నిరసించారు. ఇది రాజకీయాలు అనిపించుకోదు. తమ నామినేషన్లు దాఖలు చేయడానికి కూడా వారు బయటి వ్యక్తులను తీసుకువచ్చారు' అని ఆరోపణలు గుప్పించారు. రాష్ట్రంలో పరిపాలనా పనులకు అంతరాయం కలిగించే రీతిలో ఎన్నికల సంఘం సుమారు 500 మంది అధికారులను బదిలీ చేసిందని ఆమె ఆరోపించారు. ఓటర్ల జాబితాల నుండి పేర్లను తొలగించడం అనేది ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడమే అవుతుందని కూడా బెనర్జీ హెచ్చరించారు. 'ఈసారి తాము రైతుల కోసం ప్రత్యేక బడ్జెట్‌ను తీసుకువస్తాము, బెంగాల్ పనులు నిలిచిపోయేలా చేయడానికి, ఇక్కడి నుండి 500 మంది అధికారులను తొలగించారు. మీరు పనులను ఒక నెల పాటు అడ్డుకోవచ్చు, కానీ ఎన్నికల తర్వాత, పనులన్నీ తిరిగి ప్రారంభమవుతాయి. ఒకరి పేరును జాబితా నుండి తొలగిస్తున్నారంటే, మీరు వారిని భయపెట్టడానికి ప్రయత్నిస్తున్నట్లే' అని మమతా బెనర్జీ మండిపడ్డారు.

# మాకివ్వాల్సిన క్షిపణులను ఇరాన్‌పై వాడుతున్నారు: జెలెన్‌స్కీ



**కీవ్, ఏప్రిల్ 5:** పశ్చిమాసియాలో యుద్ధం వల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు తమకు అమెరికా నుంచి అందిన సైనిక, ఆయుధ సరఫరాను ఆ యుద్ధం కారణంగా తగ్గించి వాటిని ఇజ్రాయెల్‌కు మళ్లిస్తున్నారన్నారు. ఈ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే అగ్రరాజ్యం నుంచి తమకు వస్తున్న మద్దతు భవిష్యత్తులో మరింత తగ్గే అవకాశం ఉందన్నారు. రష్యా ప్రయోగిస్తున్న బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోవడానికి ఇన్నాళ్లు తాము అమెరికా సరఫరా చేసే పేట్రియాట్ వైమానిక రక్షణ వ్యవస్థలను ఉపయోగించామన్నారు. ఇప్పుడు వాటి సరఫరా నిలిచిపోవడంతో యుద్ధంలో తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. తమ ఆయుధ నిల్వలు రోజురోజుకు తగ్గితున్నాయని జెలెన్‌స్కీ వాపోయారు. కొద్ది కాలంగా అమెరికా మద్దతు తగ్గుతుండడంతో స్వదేశీ డ్రోన్ల తయారీని పెంచామన్నారు. కాగా డ్రోన్లు, క్షిపణుల ఉత్పత్తికి అంతరాయం కలిగించడానికి రష్యా తమ ఇంధన నిల్వలను టార్గెట్ చేయడం ఇబ్బందికరంగా మారిందన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడడంతో మిత్ర దేశాల నుంచి కూడా ఎటువంటి సహాయం అందట్లేదన్నారు. మరోవైపు యుద్ధం ముగింపునకు అమెరికా మధ్యవర్తిత్వంతో జరుగుతున్న చర్చల్లోనూ పురోగతి కనిపించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే అదునుగా తీసుకొని రష్యా తమపై దాడులను మరింత తీవ్రం చేస్తోందన్నారు. పశ్చిమాసియా యుద్ధం వల్ల రష్యా ఆర్థిక ప్రయోజనాలు పొందుతోందని జెలెన్‌స్కీ ఆరోపించారు. ఇరాన్ హార్ముజ్‌ను మూసివేయడంతో ప్రపంచ దేశాలు మళ్లీ రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్నాయన్నారు. దీంతో మాస్కో తమ సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసుకుంటుందన్నారు. ఇరాన్ ప్రయోగిస్తున్న డ్రోన్లను ఎదుర్కోవడానికి తామ సైనిక నిపుణులు గల్ఫ్ దేశాలకు సాయం చేస్తున్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. తద్వారా ఆయా దేశాలు తమ వద్ద ఉన్న యాంటీ-బాలిస్టిక్ క్షిపణులను తమకు సరఫరా చేసే అవకాశం ఉందన్నారు.

# రెస్టారెంట్‌లోకి దూసుకెళ్లిన విమానం: నలుగురి మృతి

**రియోగ్రాండే (బ్రెజిల్), ఏప్రిల్ 5:** బ్రెజిల్‌లో ఓ షాకింగ్ ప్రమాదం చోటు చేసుకుంది. దక్షిణ బ్రెజిల్ రాష్ట్రమైన రియో గ్రాండే డోసుల్‌లో ఒక విమానం ఓ రెస్టారెంట్‌లోకి దూసుకుపోయింది. భారీగా మంటలు చెలరేగడంతో నలుగురు మరణించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బ్రెజిల్‌లో ఓ షాకింగ్ ప్రమాదం చోటు చేసుకుంది. దక్షిణ బ్రెజిల్ రాష్ట్రమైన రియో గ్రాండే డో సుల్‌లో ఒక విమానం ఓ రెస్టారెంట్‌లోకి దూసుకుపోయింది. భారీగా మంటలు చెలరేగడంతో నలుగురు మరణించారు. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10.30 గంటల తర్వాత జరిగిన ఈ ప్రమాదంలో పైలట్, ముగ్గురు ప్రయాణికులు మరణించినట్లు అగ్నిమాపక సిబ్బందిధ్రువీకరించారు. రియోగ్రాండేలో కాపావో డా కానోవా విమానాశ్రయానికి సమీపంలో ఉన్న ఓరెస్టారెంట్‌లోకి ఓ తేలికపాటి విమానం దూసుకెళ్లింది. విమానాశ్రయంలో రన్‌వే చివరన ఉన్న ఒక స్తంభాన్ని ఢీకొట్టడంతో అదుపు తప్పిన విమానం నేరుగా రెస్టారెంట్ లోపలికి వెళ్లిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో ఆ రెస్టారెంట్ మూసిఉండడంతో పెద్దప్రమాదం తప్పింది. రెస్టారెంట్ మొత్తంమంటల్లో కాలిబూడిదైంది. సమీపంలో మూసి ఉన్న ఒక దుకాణం కూడా ఈ ప్రమాదంలోతీవ్రంగా దెబ్బతిన్నట్లుస్థానిక అధికారులుధ్రువీకరించారు. ఈప్రమాదానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# 37 రోజులుగా ఇరాన్‌లో ఇంటర్నెట్ షట్‌డౌన్



**టెహ్రాన్, ఏప్రిల్ 5:** టెహ్రాన్‌పై అమెరికాఇజ్రాయెల్ సంయుక్తంగా సైనిక దాడులు ప్రారంభించిన తర్వాత ఇరాన్‌లో విధించిన దేశవ్యాప్త ఇంటర్నెట్ బ్లాక్అవుట్ ఐదో వారంలోకి ప్రవేశించింది. ఇది ఇప్పటివరకు ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన జాతీయ స్థాయి ఇంటర్నెట్ షట్‌డౌన్‌గా రికార్డు సృష్టించిందని డిజిటల్ మానిటరింగ్ సంస్థ నెట్‌బ్లాక్స్ ఆదివారం వెల్లడించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో నెట్‌బ్లాక్స్ చేసిన పోస్ట్ ప్రకారం, ఈ షట్‌డౌన్ వరుసగా 37 రోజులుగా (864 గంటలకు పైగా) కొనసాగుతోంది. ఇంతటి తీవ్రతతో, ఇంత సుదీర్ఘకాలం పాటు కొనసాగిన ఘటన చరిత్రలో ఇదే మొదటిదని పేర్కొంది. గతంలో మయన్మార్, సూడాన్, కశ్మీర్ వంటి ప్రాంతాల్లో అంతరాయాలతో కూడిన లేదా ప్రాంతీయ షట్‌డౌన్‌లు ఉన్నప్పటికీ, సాధారణ ఇంటర్నెట్ సదుపాయం ఉన్న ఒక దేశం ఇంతకాలం పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ఉండటం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ బ్లాక్ అవుట్‌తో ఇరాన్ ప్రజలు ప్రపంచ ఇంటర్నెట్‌కు పూర్తిగా దూరమయ్యారు. ప్రభుత్వం ఎంపిక చేసిన వారికి మాత్రమే యాక్సెస్ ఇచ్చే వైట్‌లిస్టింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్ నిరంతరం ఇరాన్‌లోని లక్ష్యాలపై క్షిపణి, డ్రోన్ దాడులు చేస్తుండగా, ఇరాన్ కూడా పొరుగున ఉన్న గల్ఫ్ దేశాల్లోని వారి స్థావరాలపై ప్రతీకార దాడులకు దిగుతోంది. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలైన వీపీఎన్, శాటిలైట్ కనెక్షన్లను కూడా ఉపయోగించకుండా ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది. ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టే సూచనలు కనిపించకపోవడంతో, ఇంటర్నెట్‌ను ఎప్పుడు పునరుద్ధరిస్తారనే దానిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత లేదు.

# పిక్చర్ అభీ బాకీహై..రాఘవ్‌ఛద్దా వీడియో సందేశంతో కౌంటర్



**అమృత్‌సర్, ఏప్రిల్ 5:** ఆమ్ ఆద్మీ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. తనపై సొంత పార్టీ నేతలు చేస్తున్న విమర్శలపై రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా తీవ్రంగా స్పందించారు. పంజాబ్ సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడం లేదన్న ఆరోపణలను తిప్పికొడుతూ, తాను రాష్ట్రం కోసం పని చేస్తున్నానని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్‌మీడియా వేదికగా ఓ వీడియో క్లిప్‌ను పంచుకున్నారు. రాజ్యసభలో తాను పంజాబ్ సమ స్యలపై మాట్లాడుతున్న దృశ్యాలు ఆ వీడియోలో ఉన్నాయి. రాఘవ్ చద్దా పంజాబ్ సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించడంలో విఫలమయ్యారని వీడియోలు విడుదల చేయమని ఒత్తిడికి గురైన నా సహచరులకు ఇది ఒక చిన్న ట్రైలర్ మాత్రమే పిక్చర్ అభీ బాకీ హై అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పంజాబ్ తనకు కేవలం చర్చనీయాంశం కాదని, అది తన ఇల్లు, విధి, మట్టి, ఆత్మ అని ఆయన ఉద్ఘాటించారు. రాజ్యసభలో ఆప్ ఉప నేత పదవి నుంచి రాఘవ్ చద్దాను తొలగించిన తర్వాత ఈ వివాదం మొదలైంది. పార్టీలో కొందరు నేతలు ఆయనపై బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. దీనిపై చద్దా శనివారం స్పందిస్తూ, నాపై మూడు ఆరోపణలు చేశారు. అందులో సున్నా శాతం నిజం ఉంది. నేను మౌనంగా ఉంటే, పదేపదే చెప్పే అబద్ధం కూడా నిజంలా అనిపిస్తుందని పేర్కొన్నారు. తనపై ఒక పక్కా ప్రణాళిక ప్రకారం, పథకం ప్రకారం ప్రచారం జరుగుతోందని చద్దా ఆరోపించారు. నాపై ఒకే రకమైన ప్రశ్నలు, ఒకే రకమైన ఆరోపణలు వస్తున్నాయి. ఇది యాదృచ్ఛికం కాదు, సమన్వయంతో చేస్తున్న దాడి అని ఆయన ఒక వీడియో సందేశంలో తెలిపారు. ప్రతిపక్షాలు వాకౌట్ చేసినప్పుడు తాను మద్దతు ఇవ్వలేదన్న వాదనను కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా పచ్చి అబద్ధం. పార్లమెంటు చుట్టూ సీసీటీవీ కెమెరాలు ఉన్నాయి. ఎవరైనా వాటిని తనిఖీ చేసి సమాధానం తెలుసుకోవచ్చని ఆయన సవాల్ విసిరారు. తన పార్లమెంటరీ బాధ్యతలను విస్మరించారని పార్టీలోని ఒక వర్గం ఆరోపిస్తుండగా, తన దృష్టి మొత్తం పంజాబ్, దాని ప్రజల పైనే ఉందని, వారి సమస్యలను రాజ్యసభలో నిరంతరం ప్రస్తావిస్తూనే ఉంటానని చద్దా పునరుద్ఘాటించారు.

# ఎజెపి అభ్యర్థి కుంకిచౌదరిపై అసోం సిఎం ఆగ్రహం





**గువావాతి, ఏప్రిల్ 5:** అసోం అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. బీఫ్ వినియోగానికి సంబంధించిన వివాదం ఇప్పుడు అధికార బీజేపీ, ప్రతిపక్ష అస్సాం జాతీయ పరిషత్ (ఏజేపీ) గొడవకు కారణం అయింది. సెంట్రల్ గువహటి ఏజేపి అభ్యర్థి కుంకి చౌదరి, ఆమె తల్లి సుజాత గురుంగ్ చౌదరి లక్ష్యంగా ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్ర విమర్శలు చేశారు. అస్సాం సంస్కృతిలో గోమాంస భక్షణకు తావులేదని, కుంకీ చౌదరి తల్లి పాకిస్థాన్‌కు మద్దతు తెలుపుతూ.. సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారని సీఎం హిమంత బిశ్వ శర్మ ఆరోపించారు. సనాతన భావాలు ఉన్న పరజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. చౌదరి తల్లి బీఫ్ వినియోగానికి సంబంధించి కూడా అనేక పోస్టులు షేర్ చేశారని.. కొన్ని వర్గాలను కించపరిచేలా వ్యాఖ్యానించారని అన్నారు.

కుంకీ చౌదరి తల్లి సుజాత గురుంగ్ చౌదరి. ఆమె సిక్కింకు చెందిన మహిళ. దానితో మాకు ఎలాంటి సమస్య లేదు. కానీ ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో బీఫ్ తింటున్న అనేక ఫోటోలను పంచుకున్నారు. ఆమె సనాతన వాదులకు సవాలు విసురుతున్నారని చెబుతూ ముఖ్యమంత్రి తన మొబైల్ ఫోన్‌లో ఆమెకు సంబంధించిన ఫోటోను కూడా చూపించారు. అస్సాంలో గోవుల సంరక్షణ చట్టం అత్యంత కఠినంగా ఉందని గుర్తు చేశారు. నా విన్నపాన్ని మన్నించి ముస్లిం సోదరులు కూడా ఇప్పుడు గోమాంసానికి బదులు బర్రె మాంసాన్ని తింటున్నారు. కానీ కొందరు కావాలనే గోమాంస సంస్కృతిని ప్రోత్స హిస్తున్నారు.

చట్టాన్ని ఉల్లంఘించి గోమాంసం తినే వారిని నేను వదిలి పెట్టను. వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తాం. వారు నిజంగానే గోమాంసం తిన్నట్లు నిరూపితమైతే మూడేళ్ల జైలు శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు.

మరోవైపు ప్రచారం నిర్వహిస్తున్న కుంకి చౌదరికి చుక్కెదురైంది. శుక్రవారం గువహటిలో ఆమె ర్యాలీ నిర్వహిస్తుండగా నిరసన కారులు ఏజేపి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ ఉద్రిక్తతల మధ్య కుంకి చౌదరి బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు బీజేపీ ఐటీ సెల్ ఏఐ సాంకేతి కతను వాడుకుని తప్పుడు వీడియోలను సృష్టిస్తోందని ఆమె మండిపడ్డారు. బీజేపీ ఇంతగా దిగజారాల్సిన అవసరం ఏముంది తప్పుడు వీడియోల కోసం కోట్లాది రూపాయలు ఎందుకు ఖర్చు చేస్తున్నారు ధైర్యముంటే నా ఇంటికి రండి. నేనే నేరుగా స్టేట్‌మెంట్ ఇస్తానని ఆమె సవాల్ విసిరారు.



## ఇండియా మళ్లీ దాడులుచేస్తే

# కోల్‌కతాపైనా దాడి

### పాక్ రక్షణమంత్రి అసందర్భపు ప్రేలాపనలు

**ఇస్లామాబాద్,ఏప్రిల్ 5:** ఆపరేషన్ సిందూర్, సర్జికల్స్ స్ట్రైక్స్‌తోనే ఖంగుతిన్న పాకిస్తాన్ పైకి మాత్రం గంభీరం ప్రదర్శిస్తోంది. నిరంతరం ఇండియాపై కుట్రలు చేస్తూనే తాము మాత్రం నిజాయితీ పరులమన్నట్లు ప్రవర్తిస్తుంది. ఇండియాకు పాకిస్తాన్ మళ్లీ వార్నింగ్ ఇచ్చింది. తమ దేశంపై తప్పుడు ఆరోపణలతో ఇండియా కనుక దాడి చేస్తే, తాము కోల్‌కతాపై దాడి చేసి చూపిస్తామని పాక్ హెచ్చరించింది. ఎవరోకాదు స్వయంగా పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా అసిఫ్ తాజా వ్యాఖ్యలు చేశారు. పాక్‌లోని సియాల్‌కోట్‌లో అసిఫ్ మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా ఒకవేళ పాకిస్తాన్‌పై ఏదైనా తప్పుడు ఆరోపణలతో ఇండియా దాడి చేస్తే ఈసారి మేం కోల్‌కతాను స్వాధీనం చేసుకుంటాం. భారతీయుల ద్వారాగానీ, లేదా ఇండియాలో పట్టుబడ్డ పాకిస్తాన్ పౌరుల్ని తీవ్రవాదులుగా చూపించి, వారిని అడ్డం పెట్టుకుని ఏదైనా తప్పుడు ఆపరేషన్ చేపడితే, మేం కోలకతా వరకు వస్తాం అని అసిఫ్ హెచ్చరించారు. ఈ ఆరోపణలకు ముందే కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇదే తరహాలో పాకిస్తాన్‌కు ఇటీవల వార్నింగ్ ఇచ్చారు.

# ఇరాన్ టాప్ కమాండర్లందరినీ అంతం చేశాం

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై అమెరికా భారీ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన మిలిటరీ అగ్రనేతలు చాలా మంది మరణించారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో ప్రకటన చేశారు. టెహ్రాన్‌పై అమెరికా జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ సైన్యాన్ని బలహీనంగా, తెలివితక్కువగా నడిపించిన చాలా మంది ఆ దేశ సైనిక లీడర్లు చాలా మంది హతమయ్యారని ట్రంప్ ప్రకటించారు. ఇందుకు సంబంధించి వీడియోల్ని కూడా ట్రంప్ విడుదల చేశారు. మరణించిన మిలిటరీ లీడర్ల వివరాల్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. ట్రంప్ ప్రకటనపై ఇరాన్ నుంచి ఎలాంటి స్పందనా లేదు. మరోవైపు ట్రంప్ హార్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్‌కు హెచ్చరిక జారీ చేశారు. 48 గంటల్లోగా జలసంధిని తెరవాలని అల్టిమేటమ్ ఇచ్చారు. లేకుంటే ఇరాన్‌పై విరుచుకుపడుతామని ట్రంప్ అన్నారు. ఈ వార్నింగ్ అనంతరం ఇరాన్‌పై అమెరికా దాడులకు దిగింది. మరోవైపు తమ పైలట్‌ను కాపాడుకునేందుకు అమెరికా చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. ఇరాన్‌లో చిక్కుకున్న పైలట్‌ను అమెరికా రక్షించుకుంది.



## పొలాల్లో కూలిపోయిన మానవరహిత విమానం

**లక్నో, ఏప్రిల్ 5:** మానవరహిత వైమానిక వాహనం (యూఏవీ)ను పరీక్షించేందుకు ఎగురవేస్తే సాంకేతిక లోపాల వల్ల ఒక పొలంలో అది కూలిపోయింది. గమనించిన స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. కూలిన యూఏవీ గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గతనెల 3న సాయంత్రం వేళ లాట్ ఏరోస్పేస్ సంస్థ తయారు చేసిన మానవరహిత వైమానిక వాహనం (యూఏవీ) నమూనాను సఫాయ్ ఎయిర్‌స్ట్రిప్ నుంచి పరీక్షించారు. సాంకేతిక సమస్య వల్ల అదుపుతప్పిన అది నంద్‌పూర్ గ్రామం సమీపంలోని పొలంలో కూలిపోయింది.



# పట్టుబడ్డ రూ.650 కోట్ల నగదు, మద్యం, డ్రగ్స్

### వివరాలు వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలు లేకుండా నిర్వహించేందుకు, అమలు చేసే ఏజెన్సీలు ఇప్పటివరకు రూ.650 కోట్లకు పైగా విలువైన అక్రమ నగదు, మద్యం, డ్రగ్స్, మిక్సీలు, గ్రైండర్లు, సైకిళ్లు, తదితర ఉచితాలను స్వాధీనం చేసుకున్నాయని భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) ఆదివారం తెలిపింది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వాటిని తరలిస్తుండగా పట్టుకున్నట్లు వివరించింది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి మొత్తం రూ.651.51 కోట్ల విలువైన సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు కమిషన్ తెలిపింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసిసి)ని కఠినంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రలో భాలను నిరోధించి, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా చూడాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేశారు. అమలును మరింత పటిష్టం చేయడానికి, ఫిర్యాదులపై సత్వరమే స్పందించేందుకు ఇసిఐ 5,173కు పైగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లను మోహరించింది. అదనంగా, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడానికి, అనుమానాస్పద కార్యకలా పాలను పర్యవేక్షి ంచడానికి కీలక ప్రదేశాలలో 5,200కు పైగా స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లను (ఎస్ఎస్‌టిలు) ఏర్పాటు చేశారు. రాష్ట్రాల వారీగా చూస్తే, పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా రూ.319 కోట్ల విలువైన స్వాధీనాలు జరగ్గా, ఆ తర్వాతి స్థానాల్లో తమిళనాడులో రూ.170 కోట్లు, అసోంలో రూ. 97 కోట్ల విలువైన స్వాధీనాలు నమోదయ్యాయి. కేరళలో రూ.58 కోట్ల విలువైన స్వాధీనాలు నమోదు కాగా, పుదుచ్చేరి లో రూ.7 కోట్ల విలువైన స్వాధీనాలు నమోద య్యాయి. వర్గాల వారీగా చూస్తే, మొత్తం స్వాధీ నాలలో రూ.230కోట్ల విలువైన మాదకద్రవ్యాలు లభించగా, ఆ తర్వాతి స్థానంలో రూ. 231.01 కోట్లవిలువైన ఉచితాలు, ఇతర ప్రలోభాలు ఉన్నాయి. రూ. 79.3కోట్ల విలువైన 29.63 లక్షలలీటర్లకు పైగా మద్యం స్వాధీనం చేసుకోగా, రూ.53.2కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రూ.58 కోట్ల విలువైన విలువైనలోహాలను కూడా జప్తు చేశారు.

# అసోం సిఎం అత్యంత అవినీతిపరుడు

### కాంగ్రెస్ అధికారంలోకొస్తే ఆయన్ను జైలుకు పంపుతాం బిశ్వనాథ్ ఎన్నికల సభలో రాహుల్ గాంధీ



**బిశ్వనాథ్, ఏప్రిల్ 5:**అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మపై దేశంలోనే అత్యంత అవినీతిపరుడు అని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. అంతేకాదు, విద్వేషాలు వ్యాప్తి చేయడం ఆయన దిట్ట అంటూ విమర్శలు గుప్పించారు. అసోం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, ఆయన్ను జైలుకు పంపుతాం, క్షమాపణలు చెప్పినా ఆయన్ను వదిలిపెట్టమని పేర్కొన్నారు. తమ పార్టీ బబ్బర్ షేర్‌లు ఆయనను జైలుకు పంపుతారనే విషయం సిఎంకు తెలుసునని పేర్కొన్నారు. అసోంలోని బిశ్వనాథ్‌లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, హిమంత బిశ్వ శర్మ పెద్ద తప్పు చేశారని, ఆయన కుటుంబ సభ్యులను కూడా అవినీతిలో దింపారన్నారు. దీనిపై తాము చర్యలు తీసుకుంటామని చెప్పారు. అసోం ప్రజల ఐక్యతకు జుబీన్ గార్గ్ జీవితాంతం పాటుపడ్డారని, ఎవరితోనే ఆయన అనుచితంగా ప్రవర్తించలేదని చెప్పారు. తమ పార్టీ అసోంలోని ఆరు కమ్యూనిటీలకు ఎస్సీ/ఎస్టీ హోదా కల్పిస్తుందని హామీ ఇచ్చారు.'తాము చాలా స్పష్టంగా చెబుతున్నాం. అసోంలోని 6 కమ్యూనిటీలకు ఎస్సీ, ఎస్టీ హోదా ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పాం. టీ కార్మికులకు రోజుకు రూ.450 వేతనం ఇస్తాం. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తక్కువ సమయంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. ఆరు ప్రధాన నిర్ణయాలు అమలు చేస్తాం. ప్రతి మహిళకు ఎలాంటి షరతులు లేకుండా వారి అకౌంట్లలోకి నెలవారీ ఆర్థిక సాయం జమచేస్తాం. వ్యాపారం చేసుకోవాలనుకుంటే రూ.50,000 ఇస్తాం. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే జుబీన్ గార్గ్ కేసులో నిందితులపై చర్యలు తీసుకుంటాం' అని రాహుల్‌గాంధీ వివరించారు.

# మంటల్లో పశ్చిమాసియా

## అమెరికా సైన్యం కదలికలపై చైనా 'ఏఐ' నిఘా



**బీజింగ్, ఏప్రిల్ 5:** పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధంలో చైనా ఇరాన్‌కు రహస్యంగా సాయం చేస్తున్నట్లు పలు నివేదికలు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అమెరికా సైన్యం మోహరింపులు, ఆయుధ నిల్వలు, యుద్ధ విమానాలు, విమానవాహక నౌకల కదలికలు, సైనిక స్థావరాలు వంటి వాటిని నిరంతరం పర్యవేక్షించడానికి చైనా టెక్ కంపెనీలు ఏఐ టెక్నాలజీ, ఓపెన్ సోర్స్ డేటాను వాడుతున్నాయట. ఉపగ్రహ చిత్రాలు.. ఫ్లైట్ ట్రాకర్లతో ట్రాకింగ్ ఓవైపు యుద్ధం ముగించాలని చైనా బహిరంగంగా ఇరువర్గాలకు సూచిస్తున్నప్పటికీ మరోవైపు రహస్యంగా ఇరాన్‌కు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం తమ ప్రైవేట్ కంపెనీల సాయం తీసుకుంటున్నాయి. అమెరికా దళాల మోహరింపును బహిర్గతం చేసేలా నిఘా టూల్స్‌ను బహిరంగంగా మార్కెటింగ్ చేస్తున్నట్లు తెలిసింది. ఈ నిఘా టూల్స్‌ను ఉపయోగించి ఎవరైనా ఎక్కడి నుంచైనా విమానాల కమ్యూనికేషన్‌లను విశ్లేశించవచ్చని, భారీ సైనిక కదలికలను పర్యవేక్షించవచ్చని నిఘా నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ముప్పును ఎలా ఎదుర్కోవాలనే విషయంపై అమెరికా అధికారులు, నిపుణులు పరిశోధిస్తున్నట్లు సమాచారం.

## 48 గంటల్లోగా ఒప్పందానికి రాకుంటే నరకమే..



**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** శాంతి ఒప్పందం కుదరకపోతే తతఇరాన్‌లోని కీలక మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. 48 గంటల్లోగా ఒప్పందం జరగకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ట్రంప్ అల్టిమేటం జారీ చేయగా, ఇరాన్ దీన్ని తీవ్రంగా ఖండించింది. ట్రంప్ బెదిరింపులను నిస్సహాయ, తెలివి తక్కువ చర్యగా అభివర్ణించింది. ట్రూత్ సోషల్ వేదికగా స్పందించిన ట్రంప్ శాంతి ఒప్పందం కుదుర్చుకుని, కీలకమైన హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవకపోతే ఇరాన్‌కు నరకం చూపిస్తామని హెచ్చరించారు. గతంలో మార్చి 26న ఇచ్చిన 10 రోజుల గడువు ఈ నెల 6తో ముగియ నుండగా, ట్రంప్ ఈ తాజా అల్టిమేటం జారీ చేశారు. ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ సైనిక ఉన్నతాధికారి జనరల్ అలీ అబ్దుల్లాహి ఘాటుగా స్పందించారు. ఇరాన్‌పై అమెరికా లేదా ఇజ్రాయెల్ దాడికి పాల్పడితే తీవ్ర ప్రతిచర్య ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. పశ్చిమాసియాలోని అన్ని అమెరికా సైనిక స్థావరాలు, ఇజ్రాయెల్ మౌలిక సదుపాయాలపై వినాశకరమైన, నిరంతర దాడులు చేస్తామని స్పష్టం చేశారు.

## అమెరికా సి130 విమానాన్ని కూల్చివేశాం: ఇరాన్

**టెహ్రాన్, ఏప్రిల్ 5:** అమెరికాతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో అమెరికాకు చెందిన సీ130 రవాణా విమానాన్ని తాము కూల్చివేసినట్లు ఇరాన్ ఆదివారం వెల్లడించింది. చిక్కుకుపోయిన ఒక అమెరికన్ సైనికుడిని గుర్తించేందుకు యూఎస్ చేపట్టిన ఆపరేషన్ సందర్భంగా ఈ ఘటన జరిగిందని పేర్కొంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా గగనతలంలోకి వచ్చిన పలు 'ఫ్లయింగ్ ఆబ్జెక్ట్స్'ను కూడా ధ్వంసం చేసినట్లు తెలిపింది. ఒక ఇరాన్ అధికారి మాట్లాడుతూ అమెరికాకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అమెరికాకు, దాని మిత్రపక్షాలకు మా వద్ద ఒక పెద్ద సర్‌ప్రైజ్ ఉంది. దానికి ఎంతో సమయం పట్టదు. దక్షిణ ఇరాన్‌లో వారి ప్రవర్తనను బట్టి మా ప్రణాళికల సమయాన్ని మరింత ముందుకు జరిపే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఇదే సమయంలో అబుదాబిలోని బోరూజ్ పెట్రోకెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గగనతలంలో దాడులను విజయవంతంగా అడ్డుకున్న తర్వాత, వాటి శకలాలు ఫ్యాక్టరీపై పడటంతో మంటలు చెలరేగినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఈ ఘటనతో పశ్చిమాసియాలో ఉద్రిక్త వాతావరణం మరింత తీవ్రమైంది.

## హార్ముజ్‌ను దాటిన గ్రీన్ శాన్వి చమురు నౌక



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ కీలకమైన హార్మూజ్ జలసంధి గుండా భారత నౌకల రాకపోకలు నిరంతరాయంగా సాగుతున్నాయి. తాజాగా గ్రీన్ ఆశా అనే భారత ఎల్పీజీ నౌక హార్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. శనివారం గ్రీన్ శాన్వి ఈ జలసంధిని, దాటగా ఇవాళ గ్రీన్ ఆశా దాటింది. గ్రీన్ శాన్వి హార్మూజ్‌ను దాటిన 8వ భారత నౌక కాగా, గ్రీన్ ఆశా 9వ భారత నౌక కావడం గమనార్హం. పశ్చిమాసియాలో సంక్షోభం మొదలైనప్పటి నుంచి హార్మూజ్ జలసంధి గుండా నౌకల రవాణాను ఇరాన్ అడ్డుకుంటోంది. భారత్ సహా కొన్ని మిత్రదేశాల నౌకలను మాత్రమే అనుమతిస్తున్నది. గ్రీన్ ఆశా కంటే ముందు కూడా అనేక భారత నౌకలు ఈ ప్రాంతాన్ని విజయవంతంగా దాటాయి. బీడబ్ల్యూ టైర్, బీడబ్ల్యూ ఎల్మ్ అనే రెండు ఎల్పీజీ నౌకలు సుమారు 94 వేల టన్నుల కార్గోను రవాణా చేశాయి.

6-4Pg6exHMNWJQE.qxd:6-4Pg6exHMNWJQE.qxd 1/1/02 6:07 AM Page 1





# స్ఫూర్తి ప్రదాత బాబు జగ్జీవన్ రామ్

**● బడుగుల ఆశాజ్యోతిగా ఆయన సేవలు చిరస్మరణీయం ● ఆయన ఆశయాలు, ఆదర్శాల స్ఫూర్తితో ముందడుగు వేద్దాం ● జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు**

విజయవాడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘసంస్కర్త, రాజకీయవేత్త, దేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు, ఆదర్శాల స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందడుగు వేద్దామని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శ్రీ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి మహోత్సవం సందర్భంగా స్థానిక రామవరప్పాడు రింగ్ సెంటర్ వద్ద జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కేవెల్ హర్షిత, వివిధ శాఖల అధికారులు, స్థానిక పెద్దలతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధునిగా, సంఘ సంస్కర్తగా, సమర్థవంతమైన పరిపాలకుడిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యావకాశాల విస్తరణ, సామాజిక న్యాయం సాధనలో ఆయన చేసిన కృషి అమూల్యమని తెలిపారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు కల్పించాలనే దృక్పథంతో ఆయన అమలు చేసిన విధానాలు నేటికీ మార్గదర్శకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఆయన ఆశయాల బాటలో సామాజిక బాధ్యతతో ముందడుగు వేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ కేంద్ర కార్మిక శాఖతో పాటు వివిధ శాఖల మంత్రిగా బాబు జగ్జీవన్‌రామ్ గారు విశిష్ట సేవలు అందించారని.. కనీస వేతనాలు చట్టం, ప్రావిడెంట్ ఫండ్ చట్టం వంటి ఎన్నో చట్టాల నిర్మాణంతో పాటు కష్టజీవుల, శ్రామికుల సాంఘిక భద్రతకు దారులు వేసిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలు సమాజ నిర్మాణానికి బలమైన పునాది వేశాయని.. సమానత్వం, సహకారం, పరస్పర గౌరవం వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా సమగ్ర అభివృద్ధి, నిరంతర ప్రగతికి సమష్టిగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్‌డబ్ల్యూవో వీఎస్ఎస్ గణేష్ బాబు, సూపరింటెండెంట్ ఎన్.బాబురావు, వివిధ శాఖల అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నేతలు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శం

**- తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టిబాబు**

తిరుపతి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి: బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆదివారం జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని తిరుపతిలోని జగ్జీవన్ రామ్ పార్కులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్రం కోసం తన సర్వస్వం ధారబోసిన యూధుడని కొనియాడారు. బీహార్‌లో వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన ఆయన జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొన్నారని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై వీరోచిత పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. దేశ ఉప ప్రధానిగా ఆయన చిరస్మరణీయ సేవలు అందించారని, వివిధ మంత్రి పదవులు నిర్వహించి ఆదర్శంగా నిలిచారన్నారు.
పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూల్ రెడ్డి మాట్లాడుతూ 1935లో అంటరానితనంకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ అనే సంస్థను ఏర్పాటు చేసి సమానత్వం కోసం ఉద్యమాలు నడిపారని చెప్పారు. భారతదేశ మొట్టమొదటి క్యాబినెట్లో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన రాజ్యాంగంలో సామాజిక న్యాయం పొందపరచబడిందని నిర్ధారించారని అన్నారు.
కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ సభ్యుడిగా 45 సంవత్సరాలకు పైగా కొనసాగారని వివరించారు. కాంగ్రెస్ పార్టీపై ఆయనకున్న నమ్మకానికి ఇదినిదర్శనమని చెప్పారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో దేశంలో హరిత విప్లవం సాధించడానికి, కరువు నిర్మూలనకు, ఆహార సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి జగ్జీవన్ రామ్ స్ఫూర్తిదాయకమైన చర్యలు చేపట్టారని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకటనరసింహులు, ఎఐసిసి ఓబిసి సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, తిరుపతి మహిళా విభాగం అధ్యక్షురాలు ముసీనా బేగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు శివశంకర్, ఎన్ఎస్‌యుఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివబాలాజీ, తిరుపతి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### టెన్త్ విద్యార్థులకు ఏపి ప్రభుత్వం శుభవార్త

# హిందీ, ఇంగ్లీష్ సబ్జెక్ట్‌ల్లో గ్రేస్ మార్కులు

విజయవాడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి: టెన్త్ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులకు విద్యాశాఖ శుభవార్త తెలిపింది. ఈ ఏడాది జరిగిన పబ్లిక్ పరీక్షల్లో కొన్ని పొరపాట్లు జరిగాయి. ప్రధానంగా హిందీ, ఆంగ్ల (ఇంగ్లీష్) సబ్జెక్టుల ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లాయి. సిలబస్, బ్లూప్రింట్‌కు వ్యతిరేకంగా కొన్ని ప్రశ్నలు వచ్చాయి. దీంతో విద్యార్థులు నష్టపోకూడదనే సదుద్దేశంతో వారికి 6 మార్కులు ఉచితంగా (గ్రేస్ మార్కులుగా) ఇవ్వాలని ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్ణయించింది. సబ్జెక్టు నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది.

**హిందీ పేపర్‌లో తప్పులు:** హిందీ పరీక్ష రాసిన విద్యార్థులకు 2 మార్కులు అదనంగా కలవనున్నాయి. హిందీ ప్రశ్నపత్రంలోని 3, 6 బిట్లలో ఇచ్చిన ప్రశ్నల కింద కొన్ని ఐచ్ఛికాలు (ఆప్షన్స్) ఉన్నాయి. ఆ ఆప్షన్లలో ముద్రణా పరంగా అక్షర దోషాలు ఉన్నట్లు సబ్జెక్టు నిపుణుల కమిటీ గుర్తించింది. దీంతో ఆ రెండు ప్రశ్నలకు ఒక్కో మార్కు చొప్పున మొత్తం రెండు మార్కులు కలపాలని నిర్ణయం తీసుకున్నారు.
అయితే, దీనికి ఒక చిన్న షరతు ఉంది. విద్యార్థులు కచ్చితంగా ఆ ప్రశ్నలకు జవాబు రాసి (అటెంప్ట్ చేసి) ఉండాలి. వారు తప్పు సమాధానం రాసినా సరే, ఆ మార్కులు ఇచ్చేస్తామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు (డైరెక్టర్) శ్రీనివాసులురెడ్డి స్పష్టం చేశారు.

**ఇంగ్లీష్‌లో నాలుగు మార్కులు:** ఆంగ్ల భాష (ఇంగ్లీష్) సబ్జెక్టు ప్రశ్నపత్రంలో ఒక పెద్ద పొరపాటే జరిగింది. పేపర్‌లో ఇచ్చిన 28వ ప్రశ్న నిర్దేశిత పాఠ్యపుస్తకం (టెక్స్ట్ బుక్) నుంచి రాలేదు. దాన్ని నేరుగా వర్క్ బుక్ నుంచి ఇచ్చారు. అండర్ లైన్ చేసిన నాలుగు పదాలకు వ్యతిరేక పదాలు రాయాలంటూ నాలుగు మార్కులకు ఈ ప్రశ్నను ఇచ్చారు. ఇలా ఇవ్వడం పరీక్షల బ్లూప్రింట్‌కు పూర్తిగా వ్యతిరేకం. దీనిపై విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సబ్జెక్టు నిపుణుల కమిటీ ఈ ఫిర్యాదులను నిశితంగా పరిశీలించింది. వర్క్ బుక్ నుంచి ప్రశ్న ఇవ్వడాన్ని తప్పుబట్టింది. దీంతో ఆ 28వ ప్రశ్నకు విద్యార్థులు ఎలాంటి సమాధా నం రాసినా, పూర్తిస్థాయిలో నాలుగు మార్కు లు వేయాలని తుది నిర్ణయం తీసుకున్నారు.

**ఏప్రిల్ 6 నుంచి మూల్యాంకనం:** హిందీ, ఇంగ్లీష్ రెండు సబ్జెక్టులకు కలిపి అదనంగా 6 మార్కులు ఇస్తారు. ఈ కీలక సమాచారాన్ని ఇప్పటికే అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులకు (డీఈఓ) అధికారికంగా పంపించారు. పేపర్లు దిద్దే ఉపాధ్యాయులకు ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయనున్నారు.
ఏప్రిల్ 6వ తేదీ నుంచి పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం (కరెక్షన్) రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానుంది. విద్యార్థులు, తల్లిదం డ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫలితాల విడుదలపైనా స్పష్టత వచ్చింది. ఈ ఏడాది ఇంటర్మీడియట్, పదో తరగతి ఫలితాలను ఏప్రిల్ నెలలోనే విడుదల చేయనున్నట్లు సమాచారం. కేవలం పది రోజుల వ్యవధిలోనే ఈ రెండు కీలక ఫలితాలు వెల్లడి కానున్నట్లు తెలుస్తోంది.



## మహనీయుడు జగజ్జీవన్ రామ్

**రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు సీతారాం**

ఎచ్చెర్ల (శ్రీకాకుళం జిల్లా), ఏప్రిల్ 5 ప్రభాతవార్త: ఎచ్చెర్ల మండలం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల వసతి గృహంను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం ఆదివారం సందర్శించారు. అనంతరం డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా మహనీయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో ఆయన మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ సామాన్య ప్రజల హక్కుల కోసం,దళితులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన దూరదృష్టి కలిగిన నాయకుడని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు భారతదేశ రాజకీయ, సామాజిక రంగాలకు ఆయన ఆశయాలను, ఆలోచనలను విద్యార్థినిలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఓ మేడం, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




తిరుపతి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఒక గొప్ప నాయకుడిగా సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, ఆయన ఆలోచనలు, ఆదర్శాలు మనందరికీ స్ఫూర్తిదాయక మని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన లక్ష్యాలను ఆదర్శంగా తీసుకొని, ప్రతి వ్యక్తిని గౌరవించే న్యాయసమ్మతమైన, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ గీతావాణి, డీన్‌లు ఆచార్య వాణి, ఆచార్య సుధ, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సముద్ర గస్తీపై ఐజీ తనిఖీ

**జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను సందర్శించిన వైజాగ్ ఐజీ గోపినాథ్ జెట్టి**

**● పట్టుబడిన తమిళనాడు బోట్లు... గస్తీ బోట్‌లో సముద్రంలోకి వెళ్లి పరిశీలన**



బిట్రగుంట (నెల్లూరు), ఏప్రిల్ 5 ప్రభాతవార్త: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె పిషింగ్ హార్బర్ ను ఆదివారం వైజాగ్ ఐజీ, మెరైన్ ఇంచార్జ్ గోపినాథ్ జెట్టి సందర్శించారు. అనధికారికంగా ఏపీ సరిహద్దులోకి చేపల వేటకు వచ్చి పట్టుబడిన తమిళనాడు బోట్లు పిషింగ్ హార్బర్ వద్ద ఉంచగా వాటిని పరిశీలించారు. అనంతరం గస్తీ తిరుగుతున్న బోటులో సముద్రంలోకి వెళ్లి గస్తీ తీరును స్వయంగా తెలుసు కున్నారు. అనంతరం ఇటీవల జరిగిన పరిణామాలు, ఆ తదుపరి పోలీసు, మెరైన్, ఇతర శాఖలు తీసుకుంటున్న చర్యలను మెరైన్ డీఎస్పీ బాలిరెడ్డి ఐజీకి వివరించారు. పట్టుబడిన తమిళనాడు బోట్లును తరలించకుండా కాపలాకాచే గార్డులకు అక్కడ వసతులు కల్పించాలని ఐజీ అధికారులను ఆదేశించారు. అనంతరం ఐజీ మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్, కావలి, నాయుడుపేట డీఎస్పీలు ఘట్టమనేని శ్రీనివాసరావు,శ్రీధర్, చెంచుబాబు, ఎస్బీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, మెరైన్ సీఐలు మాలకొండయ్య, శివన్నారాయణ, శేషయ్య, మెరైన్ ఎస్సైలు జానకిరాం రెడ్డి, కిషోర్ బాబు, మత్స్య శాఖ, అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ వేధింపులతో యువకుడు ఆత్మహత్య



బాలాయపల్లి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా, బాలాయపల్లి మండలం అక్కసముద్రం గ్రామంలో కానిస్టేబుల్ వేధింపులతో నాగరాజు అనే యువకుడు తీవ్ర మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, నాగరాజు అదే గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ తమ్మిశెట్టి శివప్రసాద్ వద్ద రూ.50 వేల అప్పు తీసుకున్నాడు. ఆ మొత్తాన్ని సకాలంలో చెల్లించలేకపోవడంతో శివప్రసాద్ అతనిపై దురుసుగా ప్రవర్తించి, దూషిస్తూ శారీరకంగా దాడి చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో మానసికంగా కుంగిపోయిన నాగరాజు ఇంటికి వెళ్లి తన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని వివరించాడు. అనంతరం తల్లి శివప్రసాద్‌ను ప్రశ్నించేందుకు వెళ్లిన సమయంలో, నాగరాజు ఇంట్లోనే ఉరివేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. తలుపులు బద్దలు కొట్టి చూడగా అతను ఉరివేసుకొని కనిపించాడు. తన కుమారుడిని బైక్‌పై ఈడ్చుకెళ్లి గాయపరిచినట్లు నాగరాజు తల్లి ఆరోపణలు చేసింది. ఈ ఘటనపై కానిస్టేబుల్ శివప్రసాద్‌పై నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని, త్వరలోనే అరెస్ట్ చేస్తామని వెల్లడించారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నాగరాజు మరణానికి కారణమైన కానిస్టేబుల్ శివప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# చిత్తూరు జిల్లాలో నేటి నుండి 'హెల్మెట్ పెట్టు-బహుమతి పట్టు'

తిరుపతి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి: చిత్తూరు జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణ కు, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు సోమవారం నుండి "హెల్మెట్ పెట్టు - బహుమతి పట్టు" కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ఈ కార్యక్రమంలో హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకు వారాంతం, నెలవారీ లక్కీ డ్రాల ద్వారా నగదు బహుమతులు అందజేసేలా వినూత్న కార్యక్రమాలు చేపడు తున్నారు. హెల్మెట్ పెట్టి బహుమతులు గెలుచుకోండి అని ప్రచారం మొదలుపెట్టారు. హెల్మెట్ పెట్టుకోకుండ జరిమానాలకు గురి కావద్దని, 1.67లక్షలు రూపాయలు విలువైన మొత్తం బహుమతులు విజేతలకు నగదు బహుమతులతో పాటు మెమెంటోలు, సర్టిఫికేట్లు అందజేయబడతాయని ఎస్పీ డూడి తెలిపారు.
చిత్తూరు నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను నమోదు చేస్తారు. ఇతర ప్రాంతాల వారు అధికారిక సామాజిక మాధ్యమాల ద్వారా నమోదు చేసుకోవచ్చు. నమోదు కోసం సామాజిక మాధ్యమాల్లో 91548 81257 నంబర్‌కు ఎస్పీ చిత్తూరు, చిత్తూరు డిస్ట్రిక్ట్ పోలీస్ చాట్‌చేయాలన్నారు. మరిన్ని వివరాలకు చిత్తూరు ట్రాఫిక్ సిఐ నిత్యబాబు 94910 74515 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు. చిత్తూరు జిల్లా ప్రజలు వాహనాలను నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొని, రోడ్డు భద్రతకు సహకరించాలని చిత్తూరు జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.



## గోవిందరాజస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

తిరుమల, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ఏప్రిల్ నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. ఏప్రిల్ 10, 24వ తేదీల్లో శుక్రవారాల్లో సాయంత్రం 6 గంటలకు ఆండాళ్ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఏప్రిల్ 12వ తేదీ శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలకు శ్రీభూసమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. ఏప్రిల్ 13 నుండి 22వ తేదీ వరకు శ్రీ భాష్యకార్ల ఉత్సవం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 20న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారథిస్వామివారు మాడవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షి స్తారు. 21 నుండి 30వ తేదీ వరకు మధురకవి ఆళ్వార్, అనంతాల్వార్ ఉత్సవం నిర్వహించనున్నారు. 23న శ్రీ భాష్యకార్లవారి గంధపుపొడి ఉత్సవం, ముదలియాండాన్ స్వామి వారి (దాశరథి) తిరునక్షత్రం వేడుకలు జరగనున్నాయి. 28 నుండి 30వ తేదీ వరకు గోవిందరాజస్వామివారి ఆలయంలో బుగ్గోత్సవం జరగనుంది.

# తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం

**సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**



విజయవాడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి: తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును స్వాగతి స్తున్నామని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్కువ వేతనాలతో ఏళ్ళ తరబడి తాత్కాలిక ఉద్యోగులతో పనిచేయించుకోవడం శ్రమ దోపిడీక్రిందకే వస్తుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ళతరబడి 3 లక్షల మందిని ఔట్‌సోర్సింగ్ పేరిట, మరో లక్ష మందిని కాంట్రాక్టు పేరిట, దాదాపు 30 వేల మందిని దినసరి, కంటింజంట్, పార్ట్‌టైమ్, కన్సాలిడేటెడ్, ఎన్ఎంఆర్ పేరిట ఏళ్ళ తరబడి అతి తక్కువ వేతనాలతో, ఎటువంటి సౌకర్యాలు అమలు చేయకుండా కొనసాగిస్తుందన్నారు. కనీసం రెగ్యులర్ ఉద్యో గుల మినిమమ్ టైమ్‌స్కేల్‌ను కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీరందరినీ రెగ్యులర్ చేయాలని, అలాగే రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు ఈ నెల నుండే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇక తక్కువ వేతనంతో ఏళ్ల తరబడి ఉద్యోగుల సేవలు వినియోగించు కోవడం శ్రమదోపిడీ కిందకే వస్తుందని హైకోర్టు ఘాటుగా స్పందిం చింది. శాశ్వత ప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయకపోవడం వల్ల శ్రమ దోపిడీ పెరుగుతోందని చెప్పింది. తాత్కాలికం పేరుతో అవసరమై నప్పుడల్లా నిరంతరాయంగా పనులు చేయించుకోవడమే ఇందుకు కారణ మంది. దశాబ్దాలుగా తాత్కాలికం పేరుతో ఉద్యోగుల సేవలను వినియోగించుకోవడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ప్రభుత్వం శ్రమ దోపిడీకి ఆస్కారం ఇవ్వరాదని, రాజ్యాంగ బద్ధంగా, ఆదర్శవంతంగా ప్రభుత్వం వ్యవహరించాలని చెప్పింది. వేర్వేరు శాఖల్లో తాత్కాలిక ప్రాతిపదికపై ఏళ్ల తరబడి ఉద్యోగుల సేవల్ని వినియోగించుకోవడం దోపిడీ కిందకే వస్తుందని వ్యాఖ్యానించింది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో టైపిస్టులు, ట్రేసర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆఫీస్ సబార్డి నేట్లు, వాచ్‌మెన్లు, గార్డెనర్, ఎలక్ట్రీషియన్, డ్రైవర్లుగా దశాబ్దాలుగా చేస్తున్నప్పటికీ సర్వీసులను క్రమబద్ధీకరణ చేయడం లేదంటూ కె.శ్రీనివాస్ సహా 37 మంది 2018లో ఎపి అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. ఇదే తరహాలో తెలుగు గంగ ప్రాజెక్టులో చేసే నారాయణ రెడ్డి, టిఎస్ ఖాజామైనుద్దీన్లు వేసిన కేసులను ట్రిబ్యునల్ కొట్టివేయడంతో వారంతా హైకోర్టులో సవాల్ చేశారు. వీటిపై హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ సుబేందు శమంతో కూడిన డివిజన్ బెంచ్ కీలక తీర్పు వెలువరించింది. పిటిషనర్ల సర్వీసులను 2 మసా ల్లోగా రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను శాశ్వత ప్రాతిపదికపై ఎంపిక చేయకపోవడం వల్ల అర్హులైన ప్రతిభావంతులైన విద్యావంతులు అవుట్ సోర్సింగ్ ద్వారా కాంట్రాక్టు పద్ధతుల్లో తక్కువ జీతాలకే సేవలు అందిం చాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసింది. తమ సర్వీసుల్ని క్రమబద్ధీకరించాలని వారు కోరితే అసలు నియామక ప్రక్రియే సరిగ్గా లేదని ప్రభుత్వం సాంకేతిక కారణాలను సాకుగా చూపి తప్పించుకుంటోందని ఆక్షేపించింది. దశాబ్దాల తరబడి కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో మార్పులు కనబడటం లేదంది. పిటిషనర్లు 1987, 1989లో ఎన్ఎంఆర్‌లుగా విధుల్లో చేరారని, 1993 నాటికి ఐదేళ్ల సర్వీసు పూర్తి చేయలేదనే ఒక్క కారణంతో వాళ్ల సర్వీసులను క్రమబద్ధీకరణ చేయకపోవడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా రోజంతా సేవ అందిస్తూ సమాన వేతనం పొందలేకపోతున్నారని, ఉద్యోగాలను క్రమబద్ధీకరణ కాలేకపో తున్నారని చెప్పింది. ప్రభుత్వం పర్మినెంట్ చేస్తుందనే ఆశలోనే ఇప్పటి వరకు వేచి ఉన్నారని పేర్కొంది. అన్యాయం కొనసాగుతూనే ఉందని తప్పుబట్టింది. ఇది అధికరణం 21 మేరకు జీవించే హక్కును కాల రాయడమేనని తెలిపింది. దశాబ్దాలుగా కాంట్రాక్టు విధానంలో ఉద్యోగం చేయడం వల్ల వయోపరిమితి దాటిపోయి కొత్తగా రెగ్యులర్ ఉద్యోగ పరీక్షలు రాసే అర్హతను కూడా కోల్పోయారనే విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తంచేసింది. "ఈ విధానం ఏకపక్షం, రాజ్యాంగ వ్యతిరేకం. చట్టవిరుద్ధం" అని తీర్పు వెలువరించింది.

## నేడు డయల్ యువర్ ఎస్‌పిడిసిఎల్ సిఎండి




తిరుపతి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం పరిధిలోని తొమ్మిది జిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు "డయల్ యువర్ ఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యక్రమం" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ సిఎండి సిఎండి శివశంకర్ లోతేటి స్వయంగా పాల్గొని వినియోగదారుల సమస్యలపై పరిష్కారం చూపుతారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 89777 16661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు తిరుపతి: 08712 652679, చిత్తూరు: 79931 47979, నెల్లూరు: 08612 320427, అన్నమయ్య: 94408 17449, కడప: 08562 242457, కర్నూలు: 73826 14308, నంద్యాల: 73826 18976, అనంతపురం: 91547 90350, శ్రీసత్యసాయి: 99637 07847 సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ong-8_ong-8.qxd 4/6/2026 1:05 AM Page 1



మొదటిపేజీ తరువాయిలు

## అవాస్తవాలను ఖండించిన వియంఆర్‌డిఎ కమీషనర్

లోగడ నాలుగు చక్రాల వాహనంకు (5 సీటర్) రూ. 50/ ప్రస్తుతం రూ. 30/ + తల ఒక్కొంటికి రూ. 10/ 4 లోగడ నాలుగు చక్రాల వాహనంకు (5 సీట్ల కంటే ఎక్కువ) రూ. 70/ ప్రస్తుతం రూ. 50/ + తల ఒక్కొంటికి రూ. 10/ 5 లోగడ మినీ బస్సు కు రూ. 150/ ప్రస్తుతం రూ. 100/ + తల ఒక్కొంటికి రూ. 10/ 6 లోగడ పెద్ద బస్సుకు రూ. 300/ ప్రస్తుతం రూ. 150/ + తల ఒక్కొంటికి రూ. 10/దీనివల్ల ప్రతీ ఏటా సందర్శకుల సంఖ్యను కచ్చితంగా తెలుసుకోవచ్చని, తద్వారా సంస్థ ఆర్థిక నష్ట నివారణకు అత్యంత ఉపయుక్తంగా ఉండి పారదర్శకంగా మారుతుందన్నారు. అదేవిధంగా ఏదైనా ఒక కొత్త పనిని ప్రారంభించినపుడు బాలారిష్టాలు సహజమని వాటినన్నింటినీ అధిగమించి ప్రజలకు, పర్యాటకులకు అత్యున్నత స్థాయిలో సేవలు అందించటంలో జులీళిదీతి ఎప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు. కావునా, పర్యాటకులు మరియు ప్రజలందరూ ఈ మార్పులను గమనించి జులీళిదీతికు సహకరించవలసిందిగా కోరుతున్నామన్నారు.

## జిల్లా ప్రగతికి భాగస్వామినై అల్లూరి జిల్లాను ముందుకు నడిపిస్తా

నియమితులయ్యారని ఆయనతో జిల్లాకు సంబంధించిన అన్ని విషయాలు చర్చించి అయన అమలు చేసిన కార్యక్రమాలు మెరుగుపరుస్తూ కొనసాగిస్తానని కలెక్టర్ నిశాంతి స్పష్టం చేసారు.జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన,రహదారి సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, విద్యా రంగాల్లో మరింత పురోగతి సాధించేందుకు అధికారుల సమన్వయంతో పనిచేస్తామన్నారు. త్వరలో జిల్లాను పర్యటించి ప్రజలు అభిప్రాయాన్ని, సమస్యలను తెలుసుకొని వారి సమస్యలకు పరిష్కారం అందించే దిశగా చూస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్త కలెక్టర్ బాధ్యతలు స్వీకరించడంతో జిల్లాలో అభివృద్ధి పనులను మరింతగా ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.గిరిజన ప్రాంతంలో తొలిసారిగా విధులు నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ నిశాంతి తెలిపారు.ఈ సమావేశంలో అల్లూరి జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్,ఐటిడిఎ పీఓ తిరుమాని శ్రీపూజ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## దైవాన్ని ప్రార్థిస్తేనే దైవానుగ్రహం కలుగుతుంది

శ్రీ విష్ణు సేవానందగిరి స్వామి వన్ టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ గీతాభవనంలో శ్రీకాళహస్తి ఏర్పేడులో సుఖబ్రహ్మ ఆశ్రమాన్ని స్థాపించిన పరమపధాన్యులైన పూజ్యశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామివారి జయంతిని వేద మంత్రములతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అసంఘానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీవిష్ణు సేవానందగిరి స్వామివారు భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ భూమి మీద నివసిస్తున్న ప్రతి ఒక్కరూ దైవాన్ని ప్రార్థించాలని దైవాన్ని ప్రార్థిస్తేనే దైవానుగ్రహం కలుగుతుందని అన్నారు . దైవం యెడల శరణాగతి భావంతో జీవించాలని పేర్కొన్నారు . పరమపధాన్యులైన పూజ్యశ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వామివారు వారి జీవితకాలంలో నిర్వహించిన ప్రవచనములు , అనేక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను కొనియాడి వారిచే రచించబడిన గీతామకరందం అనే గ్రంథం యొక్క విశిష్టతను తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ , మరడాన నాగేశ్వరరావు , శ్రీ గీతా ప్రచార సమితి అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు , ఉపాధ్యక్షులు పి జగన్ మోహనరావు , కార్యదర్శి ఎం వనజాదేవి , సంయుక్త కార్యదర్శి పి నూకరాజు , కోశాధికారి జివిఆర్ ప్రసాద్ , జి లక్ష్మీనరసింహ శ్రీ గీతా ప్రచార సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## అమరావతి రాజధాని చట్టబద్ధతపై హర్షం

**అనకాపల్లి ఏప్రిల్ 5 ( ప్రభాతవార్త)**



అమరావతి రాజధానికి పార్లమెంట్ లో చట్టభద్దత కల్పించేలా సవరణ బిల్లు ఆమోదం పొందడానికి కృషి చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి పవన్ కళ్యాణ్ కి, నారా లోకేష్ కి,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కూటమి నాయకులు కి ధన్యవాదములు తెలుపుకుంటూ, అమరావతి రైతు లకు, ఆంధ్ర ప్రజలు కి శుభాకాంక్షలు తెలుపుతూ అనకాపల్లి టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పీలా గోవిందసత్యనారాయణ ఆదేశాలు తో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కొణతాల రత్నకుమారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక మహిళలు చే దీపాలు వెలిగించే కార్యక్రమం చేపట్టి జై తెలుగు దేశం, జై అమరావతి అంటూ నినాదాలు చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఏసు పుట్టిన రోజు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు..

**(ఎస్ రాయవరం ఏప్రిల్ 05 ప్రభాతవార్త)**



మండలంలో ఆదివారం తిమ్మాపురం, కోరుప్రోలు,ఎస్ రాయవరం,ధర్మవరం అగ్రహారం పలు గ్రామాల్లో క్రైస్తవులు సోదరులు ఏసు పుట్టిన రోజు పండుగను చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు శిలువ మరణం అనంతరం మూడవరోజు తిరిగి లేవడం (జన్మించడం) సూచించే ఈ పండుగ. ఆశ కొత్త జీవితం చెడుపై మంచి సాధించి నా విజయానికి ప్రతిగా నిలుస్తుందని క్రైస్ట్ సాల్వేషన్ చర్చి బిషప్ పాస్టర్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలియజేశారు. ఆదివారం చర్చి ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలు నిర్వహించారు. మూడు రోజులు పాటు ఉపవాసం ఉండడంతో వీరికి చర్చిల్లో విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకున్న రూరల్ పోలీసులు..

- కౌన్సెలింగ్ అనంతరం మైనర్ యువకులను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు..

**ఎలమంచిలి, ఏప్రిల్ 05, ప్రభాతవార్త:**

మండలంలోని మర్రిబంద కాలనీ శివారులో గంజాయి సేవిస్తున్న ఎలమంచిలి పట్టణానికి చెందిన ఇద్దరు మైనర్లను రూరల్ ఎస్సై ఉపేంద్ర మధ్యవర్తుల సమక్షంలో అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 500 రూపాయలు విలువ గల 100 గ్రాముల గంజాయిని స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. ఇద్దర మైనర్లకు రూరల్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి అనంతరం వారికి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎవరైనా గంజాయి తాగుతూ దొరికిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలియజేశారు.

## హాకీ జిల్లా జూనియర్ మహిళల జట్టు ఎంపిక..

**ఎలమంచిలి ఏప్రిల్ 5, ప్రభాతవార్త**

పట్టణంలోని గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల మైదానంలోని అనకాపల్లి జిల్లా జూనియర్ మహిళల హాకీ జట్టు ఎంపిక ఆదివారం నిర్వహించారు. ఈ జిల్లా జట్టు కోసం 18 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ కోటారు నరేష్ తెలిపారు. ఎంపికైన జిల్లా జట్టు సభ్యులు ఈనెల 16 17 18 తేదీలలో చిత్తూరులో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. సెలక్షన్ కమిటీ సభ్యునిగా శెట్టి రమేష్, జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులు జీవీ రెడ్డి, రాంబాబు, ఎస్ రమేష్, ఈ మహేష్ పాల్గొన్నారు.

## అనకాపల్లిలో ఎం.వి.ఆర్ ఉదారత

- ఇమ్మానుయేలు మందిరానికి లక్ష వితరణ
- నూతన ప్రార్థన మందిర ప్రతిష్ఠను ప్రారంభించిన ఎం.వి.ఆర్

**అనకాపల్లి:ఏప్రిల్ 5(ప్రభాతవార్త)**



పట్టణంలోని స్థానిక గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఇమ్మానుయేలు ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన ప్రార్థన మందిర ప్రతిష్ఠా కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త, సేవాతత్పరులు ముత్యాల వెంకటేశ్వర రావు(ఎం.వి.ఆర్ ) విచ్చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మరియు నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. దీనిలో భాగంగా ఎంవిఆర్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి మందిరాన్ని ప్రతిష్టను ప్రారంభించారు.పాస్టర్ రాజు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ మాట్లాడుతూ, దేవుని కృపతో నిర్మించిన ఈ నూతన ప్రార్థన మందిరం ద్వారా సమాజానికి ఎంతో మేలు చేకూరాలని కోరుకుంటున్నాను. ఇటువంటి ఆధ్యాత్మిక వేదికలు ప్రజల మధ్య ప్రేమను, ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. నన్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి, మీ అందరితో పాలుపంచుకునే అవకాశం కల్పించినందుకు పాస్టర్ రాజు మరియు సంఘ సభ్యులకు నా కృతజ్ఞతలు అని అన్నారు. అనంతరం, పాస్టర్ రాజు మాట్లాడుతూ, సమాజంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, నూతన మందిరం ప్రజల ఆధ్యాత్మిక ఎదుగుదలకు తోడ్పడుతుందని ఆకాంక్షించారు.ఈ మందిరం నిర్మాణం కొరకు ఎం.వి.ఆర్ ఉదారతను కొనియాడారు. లక్ష రూపాయలు విరాళం అందించారన్నారు. దీని కొరకు ఎం వి ఆర్ కు ధన్యవాదములు తెలియజేసారు. ఈ మేరకు,పాస్టర్ రాజు సమక్షంలో శాలువా కప్పి పుష్పగుచ్ఛ ఇచ్చి ఎం వి ఆర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మానుయేలు ప్రేయర్ ఫెలోషిప్ సంఘ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరీసోదరుల తో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు గైపూరి రాజు, ఏపూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

## అరట్లకోటలో ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు

**పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త :**



మండలంలోని అరట్లకోట ఎస్సీ కోలనీలో ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని, పేదల పెన్నిధి, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కుందూరు కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డప్పు కళాకారులు డప్పులు వాయించి సందడి చేశారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. గ్రామస్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా శ్రీను, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల గణేష్, దూలపల్లి ప్రభాకరావు, ఆరుగుల రాజు, గంపల సత్తిబాబు, నందిక రవి, అనంతరపు రాజు, కుందూరు తాతారావు, ఆకుమర్తి అప్పలకొండ, ఆరుగుల మోషే, మొయ్యేటి పోమయ్య, మొయ్యేటి అప్పారావు, నందిక వినయ్, దూలపల్లి తాతాజీ, తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు పై పోలీసులు దాడి

- రెండు కోళ్లు పది బైకులు స్వాధీనం

**(రాంబిల్లి ఏప్రిల్ 05 ప్రభాతవార్త)**

రాంబిల్లి మండలం లాలంకోడూరు గ్రామ శివారులో అక్రమంగా కోడిపందాలు నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో పోలీసులు ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో దాడి నిర్వహించారు, ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులు ను పట్టుకొని రూ 510, రెండు కోళ్ళు, 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని స్థానిక ఎస్సై డి. నాగేంద్ర తెలిపారు, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

## శిథిలావస్థలో వాటర్ ట్యాంక్ పట్టించుకోని అధికారులు:: ప్రజల్లో ఆందోళన

**(రాంబిల్లి ఏప్రిల్ 5 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం వెంకయ్య పాలెం గ్రామంలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న పాత వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం స్థానికుల ఆందోళనకు కారణం అవుతుంది, సుమారు 25 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ ట్యాంక్ ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితుల్లో ఉంది, కాంక్రీట్ భాగాలు ఊడిపోవడం, స్తంభాల్లో పగుళ్లు ఏర్పడడం, ఇనుప రాడ్లు బయటకు స్పష్టంగా కనిపిస్తున్నాయి, ట్యాంకు కు సంబంధించిన మెట్లు మరియు పైభాగం కూడా బలహీనంగా మారీ ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం లో ఉందని గ్రామస్తులు చెబుతున్నారు, ముఖ్యంగా ప్రధాన రహదారికి ఆనుకొని ఉండటం వలన జన సంచారం అధికంగా ఉండడం, పశువులు తిరగడం వల్ల ప్రమాదం మరింత పెరిగే అవకాశం లేకపోలేదు, ఈ సమస్యను పలుమార్లు అధికారులకు తెలియజేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు, తక్షణమే ఈ శిధిల నిర్మాణాన్ని తొలగించి ప్రజల భద్రత కోసం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## పెనుగొల్లు గ్రామంలో బాబు జగజ్జీవన్ రాయ్ జయంతి వేడుకలు

(ఎస్ రాయవరం ఏప్రిల్ 5 ప్రభాతవార్త )

మండలంలో పెనుగొల్లు గ్రామంలో ఆదివారం బాబు జగజ్జీవన్ రాయి 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆషా గోరింట్ల పాయకరావుపేట నియోజకవర్గం యస్ .సీ.సెల్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బాబు జగజ్జీవన్ రాయ్ యూత్ మరియు కుల పెద్దలు అందరూ కలిసి బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలతో అలంకరించి పూలమాలలు వేసి ఘనంగా ఒక పండగ వాతావరణంలా చిన్నా, పెద్దా అందరూ కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశా మాట్లాడుతూ .. ఆయన ఆశయ సాధనలో దళిత సోదరులందరూ ముందుకు సాగాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు.కార్యక్రమంలో సి హెచ్ .రామారావు, .అర్జున్, రాజు, చైతన్య, ఎం.శ్రీను, జగదీశ్, నాగేశ్వరరావు, పి .రఘు, సి హెచ్ .వరప్రసాద్ మరియు బాబు జగజ్జీవన్ రామ్ యూత్ , కుల పెద్దలు,దళిత బిడ్డలు భారీగా పాల్గొన్నారు.



## చరకాం గ్రామంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం

**కసింకోట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**




ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సాయిరాజా వెల్ఫేర్ ట్రస్ట్ కళ్ళ డాక్టర్ పి. దేవిప్రభాకర్ తెలిపారు. కూటమి నాయకులు చిట్టంరెడ్డి ఈశ్వరరావు, పైలా నూకరాజు, యడ్ల నాయుడు, బండారు అప్పారావు గార్ల ఆధ్వర్యంలో సాయిరాజా వెల్ఫేర్ ట్రస్ట్ అనకాపల్లి, రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆసుపత్రి అనకాపల్లి, శంకర్ ఫౌండేషన్ విజన్ సెంటర్ వారి సహకారంతో కసింకోట మండలం చరకాం గ్రామంలో ఆదివారం ఉచిత కంటి మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ ఉచిత కంటి మెగా వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించిన సాయి రాజా వెల్ఫేర్ ట్రస్ట్ కళ్ళ డాక్టర్ పి.దేవిప్రభాకర్ మాట్లాడుతూ ఈరోజుల్లో రేడియేషన్, పొల్యూషన్ వల్ల కంటిపొర, చూపు దెబ్బతినే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చ్చిట్టరెడ్డి ఈశ్వరరావు మాట్లాడుతూ మన గ్రామంలో జరుగుతున్న ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రామ్కి ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, ఇటువంటి కార్యక్రమాలు ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ ఉచిత కంటి మెగా వైద్య శిబిరంలో 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 29 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. కళ్లద్దాలు అవసరమైన వారికి సాయిరాజా వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా అతి తక్కువ ధరలకు కళ్లద్దాలు అందిస్తున్నామని పూసర్ల రాజా తెలిపారు. తమ గ్రామాలలో మరియు ఎక్కడైనా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించాలంటే తనను 903 222 3330 సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పైలా నూకరాజు, యట్ల నాయుడు, బండారు అప్పారావు మరియు కూటమి నాయకుల కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న ఇటుక బట్టీలు - అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం"

**(అచ్చుతాపురం ఏప్రిల్ 5 ప్రభాతవార్త)**





అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలంలో ప్రధాన రహదారుల పక్కన ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలు ప్రజలకు శాపంగా మారాయి. ముఖ్యంగా రహదారులను ఆనుకుని బట్టీలకు అనుమతులు ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.ఇటుక తయారీలో ఉపయోగించే యాష్‌ను రహదారి పక్కనే నిల్వ చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం అచ్చుతాపురం జంక్షన్ వద్ద వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో(ఏపిఐఐసి)కి వెళ్లే వాహనాలను వెంకటాపురం మార్గం వైపు మళ్లించారు. దీనివల్ల మెట్ట ధర్మవరం, లంక ధర్మవరం, ఎస్ ఇ జెడ్ కాలనీ వరకు రహదారులు భారీ వాహనాలతో నిండిపోయాయి.ఒకవైపు భారీ వాహనాల రాకపోకలు, మరోవైపు రహదారి పక్కన పేరుకుపోయిన యాష్ కారణంగా పగటిపూట కూడా ప్రయాణం ప్రమాదకరంగా మారింది.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ బోర్డ్ అనుమతులు ఎలా మంజూరు చేస్తోందన్న ప్రశ్నలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ఆరోగ్యం, ప్రాణాలకు విలువ లేదా అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్, మండల అభివృద్ధి శాఖ అధికారులు తక్షణమే స్పందించి, రహదారి పక్కన ఉన్న యాష్‌ను తొలగించడంతో పాటు ఇటుక బట్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

## నూకాంబికను దర్శించుకున్న స్వరాభిషేకం మల్లికార్జున్ గోపిక పూర్ణిమ దంపతులు

**అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 5 (ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు రాష్ట్ర పండుగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో కొత్త అమావాస్య రాష్ట్ర జాతర మహోత్సవ భాగంగా ఆదివారం స్వరాభిషేకం మల్లికార్జున్ గోపిక పూర్ణిమ దంపతులు, ప్రపంచంలోనే మొదటిసారిగా యోగాలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించి చరిత్ర సృష్టించిన అనకాపల్లి గవరపాలెం నివాసి కొణతాల విజయ్ అమ్మవారికి దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని అమ్మవారి చిత్రపటం, ప్రసాదం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, బిఎస్ ఎం కె జోగులాయుడు ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకం..

**సర్పంచ్ వజ్రపు ఇంద్ర శ్రీనివాస్**

**బుచ్చయ్య పేట ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



బాబు జగజ్జీవన్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని సర్పంచ్ వజ్రపు ఇందిర శ్రీనివాస్ అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన దేశానికి మంచి సేవలు అందించారని,వ్యవసాయ రంగంలో విప్లమాత్మక మార్పులు తీసుకువచ్చారని, అణగారిన వర్గాల కోసం కృషి చేశారని ఆయన వివరించారు. సీతయ్య పేట గ్రామ మాదిగ దండోరా సేవా సంఘ సభ్యులు గౌరవప్రదంగా, ఉత్సాహంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వజ్రపు ఇందిరా శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కరణం నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వార్త CLASSIFIEDS వార్త

**CHANGE OF NAME**

★ I, **SISTU YOGESWARI** W/O DEVI PRASAD, previously called BAMMIDI YOGESWARI R/O PUCHAPADU, GUDARURAJAMANI PURAM, MANDASA, SRIKAKULAM, now changed my name from BAMMIDI YOGESWARI to SISTU YOGESWARI. Henceforth I will be called as **SISTU YOGESWARI** for all purposes.

(Ro.No.548)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

ong-9_ong-9.qxd 4/6/2026 1:06 AM Page 1



## సీతానగరంలో ఈస్టర్ శాంతి ర్యాలీ

**గాజువాక,ఏప్రిల్ 5,ప్రభాతవార్త**




సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఆదివారం 75వ వార్డు సీతానగరం ఎస్సీ కాలనీలో ఈస్టర్ శాంతి ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ కనితి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలరాజు, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. క్రీస్తు పునరుత్థాన దినమైన ఈస్టర్ సందర్భంగా ఆయన చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని నేతలు పిలుపునిచ్చారు. లోక రక్షకుని ఆశీస్సులు అందరికీ కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మారిటిపూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, గొందెసి శ్రీనివాస్ రెడ్డి, గంగలూరు రాజారాణి, నక్క వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి వెన్నెముక: ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**గాజువాక,ఏప్రిల్ 5,ప్రభాతవార్త**



ప్రతి కార్యకర్తను నాయకునిగా గుర్తించే ఏకైక పార్టీ బిజెపి అని ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. ఆదివారం పాత కర్ణవానిపాలెంలోని శ్రీకృష్ణదేవరాయ కల్యాణ మండపంలో నిర్వహించిన ఖిపండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్2026ఖి వర్క్ షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా, రక్షణ పరంగా ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని కొనియాడారు. బూత్ స్థాయి నుండి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పరశురామ్ రాజుతో పాటు కరణంరెడ్డి నరసింగరావు, సిరసపల్లి నూకరాజు, వర్రి లలిత తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా అసత్య ప్రచారాలు మానుకోవాలి

**- గాజువాక టీడీపీ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్**

**గాజువాక,ఏప్రిల్5,ప్రభాతవార్త:**



లోక్‌సభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం లభించడం పట్ల గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి, కొవ్వొత్తులు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు రాజధానుల పేరుతో గత వైకాపా ప్రభుత్వం ప్రజలను గందరగోళానికి గురిచేసిందని విమర్శించారు. ఇప్పటికైనా రాజధానిపై నీచ రాజకీయాలు, తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు మండా నరేంద్ర, ప్రతినిధులు పోతిన రాంబాబు, ప్రవీణ్ కుమార్, పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాకలో ఛాంపియన్స్ చెస్ అకాడమీ ప్రారంభం

**గాజువాక,ఏప్రిల్ 5,ప్రభాతవార్త**



స్థానిక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ఖిఛాంపియన్స్ చెస్ అకాడమీఖి ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. చెస్ ఇన్‌స్ట్రక్టర్ పట్నాల శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ క్రీడాకారిణి, హైకోర్టు న్యాయవాది అండిబోయిన లక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి అకాడమీని ప్రారంభించారు. ఏపీ పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అండిబోయిన అప్పారావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అండిబోయిన లక్ష్మి మాట్లాడుతూ.. చదరంగం ఆలోచనా శక్తిని పెంపొందిస్తుందని, పిల్లలకు క్రమశిక్షణ, నిర్ణయాధికారం నేర్పుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ నరసింహ పాత్రుడు మాట్లాడుతూ.. స్టేడియంలో అందుబాటులో ఉన్న క్రీడా సౌకర్యాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ పొందగోరే వారు 9247598640 నంబరును సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

**గాజువాక,ఏప్రిల్ 5,ప్రభాతవార్త**



సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కొనియాడారు. ఆదివారం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరస్తుల మార్పుకోసం కౌన్సెలింగ్ : 78 మందికి అవగాహన కార్యక్రమం

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**





విశాఖ ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని టౌన్ హాల్లో ఆదివారం 78 మంది నేర చరిత్ర కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ , ఒకటో పట్టణ పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేర ప్రవృత్తి నుంచి దూరంగా ఉండి సమాజంలో గౌరవప్రదమైన జీవనం సాగించాలని సూచించారు. నైతిక విలువలు, బాధ్యతాయుత ప్రవర్తన, ఆత్మగౌరవం, కుటుంబ బంధాల పరిరక్షణ, స్వయం ఉపాధి అవకాశాలపై వారికి అవగాహన కల్పించారు. పునరావాసం, వ్యక్తిగత ఎదుగుదల దిశగా అడుగులు వేయాలని సూచించారు. సామాజిక మార్పు, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ తరహా కార్యక్రమాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## సిరిపురంలో మహిళ అనుమానాస్పద మృతి

**(విశాఖక్రైమ్, ప్రభాతవార్త)**



విశాఖ నగరంలో సిరిపురం ప్రాంతంలోని బాలాజీ 99 అప్లాండ్స్‌లో మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైదరాబాద్ కు చెందిన అల్లూరి మణికుమారి (58), తన కుమార్తె ఇంటికి వచ్చిన సమయంలో ఈ ఘటన జరిగింది. ఆమె తన కుమార్తె చెరుకూరి శిరీష నివాసంలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ చిన్నం నాయుడు మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

## జగజ్జీవన్‌రామ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం: సీపీ శంఖబ్రత బాగ్చి నివాళి

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



విశాఖ నగర పోలీసు కమిషనరేట్‌లో ఆదివారం బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్‌రామ్ జీవిత ప్రస్థానం భారత చరిత్రలో సువర్ణ అధ్యాయమని పేర్కొన్నారు. కుల వివక్ష, సామాజిక అంటరానితనం వంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని అత్యున్నత స్థాయికి చేరుకోవడం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశాభివృద్ధిలో ఆయన పాత్ర విశిష్టమని, రక్షణ మంత్రిగా ఇండో పాకిస్తాన్ వార్ ఆఫ్ 1971 సమయంలో చూపిన నాయకత్వం, వ్యవసాయశాఖ మంత్రిగా హరిత విప్లవానికి అందించిన దోహదం చిరస్మరణీయమని గుర్తుచేశారు. అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు సామాజిక న్యాయానికి బలమైన పునాదులుగా నిలిచాయని వివరించారు. కార్మికులు, రైతులు, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన సమతామూర్తిగా జగజ్జీవన్‌రామ్‌ను కొనియాడారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభయాన్ 2026

**మహారాణిపేట, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ మహారాణిపేట మండలం ఆధ్వర్యంలో 29వ వార్డు రామజోగిపేట శ్రీ రామలింగేశ్వర కళ్యాణమండపము ఆవరణలో జరిగినది ఈ కార్యక్రమంలో వక్తగ పాల్గొన్న భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ మరియు విశాఖ నగర బిజెపి ఉపాధ్యక్షురాలు తలాడ గిరిజ, మండల అధ్యక్షులు దేవర చంద్రశేఖర్, చొక్కాకుల రాంబాబు, ఆంధ్రప్రదేశ్ బిజెపి బిల్డింగ్ డెవలప్మెంట్ కార్యదర్శి సురేష్, మైనార్టీ మోర్చా నాయకులు సిహెచ్ రాజబాబు, సుశీల, రమాదేవి, శ్రీనివాస్, ముందుగా పండిట్ దీన దయాల ఉపాధ్యాయ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. బాబు జగజీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా రవికుమార్ బిజెపి చరిత్ర కాలాంశమును వివరంగా తెలియజేశారు ముఖ్యంగా బిజెపి ఎదుగుదల మూడు దశలుగా వర్ణించారు సైద్ధాంతిక బలముతో ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడం 2. సంస్థాగత నిర్మాణం విస్తృతమైన ప్రజా భాగస్వామ్యం 3 జాతీయ అంతర్జాతీయ నాయకత్వంలో శిఖర స్థాయికి చేరటం మొదలు అంశాల మీద విశ్లేషించారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ, శ్యామ ప్రసాద్ ముఖర్జీ, భారతరత్న వాజ్పాయ్, లాల్ కిషన్ అద్వానీ, పార్టీ అభివృద్ధి కోసం వారు చేసిన కృషిని కార్యకర్తలకు వివరంగా తెలియజేశారు. ప్రధాని మోడీ పేద ప్రజల సంక్షేమం కోసము 200 పైగా కార్యక్రమాలు రూపొందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు దీని తదనంతరము దుర్గాలమ్మ గుడి మండలము ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రశిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఓ ఆల్బర్ట్, రామ్ కుమార్, సూరాడ రాజు, సురేష్, పూర్ణ మార్కెట్ గోవింద్, శ్రీనివాస్ మొదలవారు పాల్గొన్నారు,

## అత్యంత వైభవంగా క్రీస్తు పునరుత్థాన పండుగ

**విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతావార్త**




ఆదివారం యేసు క్రీస్తు పునరుత్థానం పండుగను పురస్కరించుకుని ఉదయం 3 గంటల నుంచి క్రైస్తవ ఆత్మీయుల సమాధులను వివిధ రకాల పువ్వులతోను, కోవొత్తులతోను, రంగు రంగులు అద్ది అతి సుందరంగా తీర్చిదిదుకున్నారు. ఈ సందర్భంగా వివిధ సంఘాలకు చెందిన మత పెద్దలు, పాస్టర్లు, బిషప్లు ఆత్మీయుల సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చనిపోయిన వారి కుటుంబాలకు ఆదరణ కలిగించారు. తెల వారుజామునుంచే ప్రారంభమైన జన సందోహం వేలాదిగా తరలి వచ్చారు. సమాధులను అలంకరించుకోడం కోసం పువ్వులు పూలదండలు, కోవొత్తులు, చెరుకూరసం, క్రీస్తు బొమ్మలకు మంచి గిరాకీ లభించింది. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సిమెట్రీ లోపల మంచినీటి సౌకర్యం కలిపించామని వాల్తేరు సిమెటరీ అధ్యక్ష కార్యదర్శులు జార్జ్ చీడి, ద్పీ. జి . మాత్యూ పీటర్, కోశాధికారి జార్జ్ పులెట్ తెలిపారు. సహకరించిన ప్రతిఒకరికి ధన్యవాదాలు తెలియచేసారు.

## రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్ సన్మార్గంలో నడవాలని సూచన

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



పెందుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ మార్గదర్శకత్వంలో ఎస్ఐ ఎస్‌కే జిలాని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంచి ఆలోచనలతో సమాజంలో సజ్జనులుగా మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరి ప్రవర్తనపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యక్తిగత ప్రవర్తన కుటుంబం, సమాజంపై ప్రభావం చూపుతుందని, కుటుంబ గౌరవం నిలబెట్టుకోవాలంటే సన్మార్గంలో నడవాలని వివరించారు. క్రమశిక్షణతో జీవనం సాగిస్తూ సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని ప్రోత్సహించారు. సమాజ శాంతి, భద్రత కోసం పోలీసులకు సహకరించాలని కోరారు.

## వంగ, బెండ తోటలకు సోకిన వింత తెగుళ్ళుతో రైతులు దిగాలు

**పద్మనాభం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



మండలంలో వివిధ గ్రామాలలో రబీసీజనులో వేసిన వంగ, బెండ తోటలకు వింత తెగుళ్ల సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అనంతవరం, కొవ్వాడ, కోరాడ, గెద్దపేట, నర్సాపురం, సుంకరపేట, దువ్వుపేట, లింగన్నపేట, తదితర గ్రామాలలో వంగ, బెండ తోటలకు వింత తెగుళ్ల సోకాయి. అయితే ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో కానరాకపోవడంతో తమకు తెలిసీ తెలియని పురుగు మందులను పిచికారి చేస్తున్నారు. అయనప్పటికీ తెగుళ్ల నివారణకాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ తెగుళ్లతో పూత, పిందెలు నేలరాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెళ్లల సీజను పంటలకు తెగుళ్ళు సోకడంతో రైతులు నష్టాలు బారిన పడ్డారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



విశాఖపట్నంలో నూతన గౌడ సంఘం విశాలాక్షినగర్ జోన్ కైలాషగిరి కాలనీలో సంఘం నాయకులు మెరువా సీతారామారావు గృహంలో విశాఖ గౌడ సంఘం అధ్యక్షులు మార్గాన రామారావు, ఏపీ స్టేట్ గౌడ సంఘం అసోసియేషన్ ప్రెసిడెంట్ కమన వెంకట సుబ్బారావు విశాఖ జిల్లా గౌడ సంఘమ్ ప్రధాన కార్యదర్శి దివి నారాయణ రావ్ ఆధ్వర్యంలో నగరంలో కార్యాలయంలో సంఘం ఈ క్రింది వారిని నూతనంగా ఎనుకున్నారు గౌరవ అధ్యక్షులుగా మెటవ సీతారామ రావ్ గౌడ్ , అధ్యక్షులు నేరేల నర్సింగ్ రావ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొంకనా కృష్ణ రావ్ గౌడ్, ఉపాధ్యక్షులు గా మేరవ రవి శంకర్ గౌడ్, కొసాదికారిగ చెబోలు వేణు గంగాధర్ గౌడ్, జాయింట్ సెక్రటరీలుగా దేవి చంద్రశేఖర్ గౌడ్, దొంకెనా మురళీకృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మెరువ వెంకట ఫకేంద్ర గౌడ్, నేరల చక్ర రమేష్ గౌడ్లు ఎన్నిక అయ్యారని మాగాణి రమణ రావ్ గౌడ్ ప్రకటించారు.

## హోలీ క్రాస్ చర్చిలో ఈస్టర్ వేడుకలు

**గాజువాక,ఏప్రిల్ 5,ప్రభాతవార్త**



యేసుక్రీస్తు పునరుత్థాన పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక హోలీ క్రాస్ చర్చిలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజామున 2 గంటల వరకు ఫాదర్ ఆర్జీ ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ మాట్లాడుతూ.. క్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేవడమే మానవాళికి విజయ సంకేతమని పేర్కొన్నారు. క్రైస్తవ సోదరులు కొవ్వొత్తుల వెలుగుల మధ్య, నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సమేతంగా ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఫాదర్లకు, సంఘ సభ్యులకు పునరుత్థాన మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముగిసిన హెచ్పీవీ వ్యాక్సిన్ శిబిరం

**విశాఖపట్నం ఏప్రిల్ 5. ప్రభాతవార్త**



విశాఖపట్నం పోర్టు సహకారంతో ప్రభుత్వ క్వీన్ మేరీ పాఠశాలలో చదువుతున్న 9 నుండి 14 ఏళ్లలోపు బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా సీతమ్మధారలోని లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రిలో రెండు రోజులపాటు నిర్వహించిన హెచ్పీవీ వ్యాక్సినేషన్ శిబిరం ఆదివారం ముగిసింది. సుమారు 200 మందికి పైగా బాలికలు ఈ శిబిరంలో పాల్గొని టీకాలు వేయించుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విశాఖపట్నం, లయన్స్ క్లబ్ అఫ్ విశాఖపట్నం చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఈ శిబిరం నిర్వహించాయి. ముగింపు కార్యక్రమం నుద్దేశించి చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ శిబిరంలో బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. 9నుండి 14ఏళ్ల లోపు బాలికలకు మాత్రమే వ్యాక్సినేషన్ చేశామన్నారు. ఇందుకు పోర్టు ట్రస్టుతో పాటు ఇతర సంస్థలు అందించిన సహకారం మరువలేమని అన్నారు. 9 నుండి 14 ఏళ్లలోపు ఆడపిల్లలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణ శిబిరంకి అనూహ్య స్పందన లభించిందని చెప్పారు. ఇందుకు సహకరించిన వారందరికి ధన్యవాదములు తెలిపారు. వారందరికీ తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్పీవీ వ్యాక్సిన్ సరఫరా చేసే సీరం ఇన్నిట్యూట్ ఏరియా మేనేజర్ రాంరతన్, చైతన్య స్రవంతి ప్రతినిధులు విజయ రుకియాభాను, శారద, రోజా, ఎస్ లక్ష్మి, కుమారి, అనసూయ, జి. లక్ష్మి, సీహెచ్ లక్ష్మీ,. పి. సుజాత, ఉమ, తదితరులు పాల్గొన్నారు

## నేరెళ్లకోనేరులో కార్డన్ సెర్చ్: పత్రాలు లేని 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



అల్లిపురం నేరెళ్లకోనేరులో ఆదివారం ఉదయం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. శంఖబ్రత బాగ్చి, ఇతర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ జె. రమేష్ సిబ్బందితో కలిసి కాలనీలోని ఇళ్లను తనిఖీ చేశారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ ఎర్రం నాయుడు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 1972 టోల్‌ఫ్రీ నంబరుకు తెలియజేయాలని కోరారు. అనుమానాస్పద సంఘటనలు గమనించినట్లయితే 112కు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ క్రైమ్, గంజాయి నియంత్రణ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, కొత్త చట్టాలు, మూఢనమ్మకాలపై స్థానికులకు ఎస్ఐ రమేష్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్ఐ సాయిరాం, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరాజు, కానిస్టేబుళ్లు సోనోధర్, భార్గవ్, నవ్య పాల్గొన్నారు.

## జీవీఎంసీలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**విశాఖపట్నం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



దళిత సాధికారత కోసం జీవితాన్నే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ అని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి ఎమ్. సత్యవేణి పేర్కొన్నారు. ఆదివారం ఆమె బాబు జగజ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, కార్యదర్శి బి.వి. రమణ, జోనల్ కమిషనర్ బి.రాము, ఇతర అధికారులు, సిబ్బంది లతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ పి ఎమ్. సత్యవేణి మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రావు దళిత సాధికారత, కుల వివక్షన, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్నే అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి సహాయక ఇంజనీర్ ఆఫీస్ ఇంచార్జ్ ఆనంద్, పర్యవేక్షకులు రియాజ్, అధికారులు ,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు జగజ్జీవన్ రామ్ ఆదర్శం

**ఆనందపురం,ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



భారతదేశ మాజీ ఉప ప్రధాని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అతని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కాకర వెంకటరమణ మాట్లాడుతూ అయన షెడ్యూల్డ్ కులాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు అన్నారు. అతని జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమన్నారు. ప్రతి అడ్డంకిని ఒక అవకాశంగా మలుచుకొని అభివృద్ధి పథంలో సాగాలని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాకర వెంకటరమణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాకర సురేష్ కుమార్, దళిత సంఘం నాయకులు కొమ్ము అప్పలరాజు, తురకపూడి శ్రీనివాస్, వసి పైడిరాజు, కొమ్ము ఆసి, చిన్న రాజు, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏజ్ కేర్ ఫౌండేషన్‌కు రూ. 1.13 కోట్ల పరికరాలు అందజేత

**ఆనందపురం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



రోటరీ క్లబ్ సమకూర్చిన రూ. 1.13 కోట్ల వైద్య పరికరాలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గంభీరంలోని స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ కు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న వారికి ఫౌండేషన్ అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయమన్నారు. లాభాపేక్ష లేకుండా అత్యధునాతనమైన పరికరాల ద్వారా చికిత్స అందించడం రోగులకు స్వాంతన చేకూరుస్తుందని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గంలోని ఒక ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకోవాలని గంటా సూచించగా.. ఏజ్ కేర్ ఫౌండేషన్ నిర్వాహకులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు అంగీకరించారు. ఏజ్ కేర్ ఫౌండేషన్ లో అందిస్తున్న సేవలను వారు వివరించారు. రోటరీ క్లబ్ అందించిన వాటిలో ఫిజియోథెరపీ, డయాగ్నొస్టిక్ లాబొరేటరీ, నర్స్ కాలింగ్ సిస్టం, లాండ్రీ, కిచెన్, డైనింగ్ పరికరాలు ఉన్నాయి. కార్యక్రమంలో ఏజ్ కేర్ ఫౌండేషన్, రోటరీ క్లబ్ ల ప్రతినిధులు జి.సాంబశివరావు, కిషోర్ కుమార్, శరత్ చౌదరి, ఎన్.ఎస్. రాజు, డి.ఎస్.వర్మ, ఓ.నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథం చాటిన పెందుర్తి పోలీసులు

**- తప్పిపోయిన వృద్ధురాలు క్షేమంగా కుటుంబానికి**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాతిచెరువు జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో అనాధ స్థితిలో తిరుగుతున్న వృద్ధురాలిని పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. స్థానికుల సమాచారం మేరకు పెందుర్తి ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాలపై హెడ్ కానిస్టేబుల్ ఉష, హోంగార్డు పూర్ణిమ సంఘటన స్థలానికి చేరుకుని సుమారు 85 ఏళ్ల వృద్ధురాలిని రక్షణలోకి తీసుకున్నారు. వృద్ధురాలు వయోభారం, మతిమరుపు కారణంగా సరైన వివరాలు చెప్పలేకపోయినా, పలుమార్లు విచారించగా తన పేరు మేకల సత్తెమ్మ అని, కొత్తవలస ప్రాంతానికి చెందినదని తెలిపింది. అనంతరం పోలీసులు కొత్తవలసలో విచారణ జరిపి ఆమె 202 కాలనీకి చెందినదని గుర్తించారు. తర్వాత ఆమె మనవడు, మనవరాలిని సంప్రదించి పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సురక్షితంగా అప్పగించారు. కుటుంబ సభ్యులు గత కొన్ని రోజులుగా మతిమరుపు సమస్యతో బాధపడుతున్న ఆమె ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని, ఉదయం నుంచే వెతుకుతున్నామని తెలిపారు. వృద్ధురాలిని క్షేమంగా అప్పగించినందుకు కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీవాసులు కూడా పోలీసుల తక్షణ స్పందన, మానవతా దృక్పథాన్ని అభినందించారు.

ong-10_ong-10.qxd 4/6/2026 1:06 AM Page 1






## హైదరాబాద్‌కు దీటుగా విశాఖ అనకాపల్లి అభివృద్ధి

- 84వ కార్పొరేటర్ చిన్నతల్లి నీలిబాబు అభినందన సభలో ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి ఏప్రిల్ 5 :(ప్రభాతవార్త)**



హైదరాబాద్ కు దీటుగా విశాఖ, అనకాపల్లి అన్ని రంగాలుగా అభివృద్ధి చెందుతుందని తద్వారా ఈ ప్రాంత యువకులు హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాలకు ఉద్యోగాల కోసం వెళ్లవలసిన అవసరం లేదని మన ప్రాంతంలోనే లక్షలాదిమంది కి రానున్న రోజుల్లో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉంటాయని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. అనకాపల్లి 84 వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చిన్న తల్లి నీలి బాబు పదవి విరమణ అభినందన సభ ఆదివారం స్థానిక దేవుని గుమ్మం సీతారామ కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో 84 వ వార్డు కార్పొరేటర్ తెలుగుదేశం అభ్యర్థి కావడంతో అవార్డు అభివృద్ధి విషయంలో నిధులు మంజూరు చేయకుండా వివక్షత చూపిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే 50 కోట్ల నిధులు 84 వ వార్డు కు మంజూరు చేసి విశేషంగా అనేక అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మిగతా కార్పొరేటర్లకు కూడా ప్రాధాన్యత కల్పిస్తూ అవసరమైన నిధులు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వం దక్కించుకుందన్నారు. మన అదృష్టం కొద్ది చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ మీద ఉన్నటువంటి నరేంద్ర మోడీ ఆశీస్సులతో కోట్ల రూపాయలతో రూపకల్పన చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఏర్పడుతుందన్నారు. కార్పొరేటర్ చిన్నతల్లి నీలి బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారాయణ సహాయ సహకారాలతో వార్డులో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు విశేష సేవలు అందించే భాగ్యం కలిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, టిడిపి నేత గండి బాబ్జి, బిజెపి జిల్లా అధ్యక్షులు తదితరులు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రసంగించారు. అనంతరం కార్పొరేటర్ చిన్నతల్లి నీలి బాబు దంపతులను ఘనంగా సత్కరించారు. 84 వ వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు తరలివచ్చి వారికి అభినందనలు తెలియజేశారు.

## చోద్యం మహిళకు.. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

**గొలుగొండ ఏప్రిల్ 5 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చోద్యం గ్రామానికి చెందిన పైల చిట్టమ్మకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన క్యాంప్ కార్యాలయంలో చెక్కు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు చికిత్స నిమిత్తం ఈ ఆర్థిక సహాయం పొందినట్లు పైల చిట్టెమ్మ తెలిపారు. ఆరోగ్య సమస్యపై సర్పంచ్ ద్వారా స్పీకర్ ద్వారా వివరాలు తెలియజేయడంతో సీఎం సహాయ నిధికి సిఫార్సు చేశారని అన్నారు. కుటుంబఆర్థిక ఇబ్బందులతో మతం అవుతున్న తనకు అనారోగ్య సమస్య వెంటాడుతుందని ఈ సహాయనిది తనకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరుకు కృషి చేసిన చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ స్పీకర్ అయ్యన్నపాత్రుడి గారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. చెక్కి పంపిణీలో ఎల్లవరం సర్పంచ్ కొల్లు రాంబాబు, మాజీ సర్పంచ్ ఆధపురెడ్డి ప్రభాకర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అడిగర్ల స్వామి నాయుడు, పార్టీ నాయకులు దేవాడ శేషు, మాకిరెడ్డి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## పేద విద్యార్థి ఆరోగ్యానికి అండగా మనం చారిటబుల్ ట్రస్ట్..

**ఎలమంచిలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలో ఎన్టీఆర్ కాలనీకి చెందిన భీశెట్టి శ్రీనివాస్ (22) మాకవరపాలెం దగ్గర ఉన్న అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో క బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. గత కొద్ది రోజులు కిందట కాలేజీ నుంచి ఇంటికి వచ్చే సమయంలో ద్విచక్ర వాహనం ప్రమాదంలో తలకు బలమైన గాయం . ఆసుపత్రిలో చికిత్స చేయగా తల లో ఎముక విరిగింది అని సర్జరీ చేయాలని చెప్పగా పేదవారైనా తల్లిదండ్రులు తలడిల్లారు. ఖర్చు సుమారుగా ఆరు లక్షల వరకు అవుతుందని డాక్టర్లు చెప్పారు. అంత ఖర్చు భరించలేని తల్లిదండ్రులు సహాయం చేయమని పలువురని వేడుకున్నారు. చాలామంది వాళ్ళ పరిస్థితిని గమనించి తగు సహాయ సహకారాలు అందించారు.అందులో భాగంగానే ఇప్పటికే ఎంతోమందికి సహాయ సహకారాలు అందించినటువంటి మనం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కూడా స్పందించి తమ వంతు ఆర్థిక సహాయంగా పది వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రెసిడెంట్ మురుకుర్తి గోపి, వైస్ ప్రెసిడెంట్ స్. సతీష్,ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి పి. సురేష్,కోశాధికారి సీ. హెచ్. శ్యామలరావు ట్రస్ట్ సభ్యులు కర్రి వీరు నాయుడు మాస్టారు, ఏ. మణి కుమార్,తంగేటి. సూర్య ప్రకాష్,ఎమ్. ప్రసాద్,బొద్దేటి సురేష్, దాడి రమేష్, హాకీ సాయి తదితరులు పాల్గొన్నారు.

## హాకీ జిల్లా జూనియర్ మహిళల జట్టు ఎంపిక..

**ఎలమంచిలి ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



పట్టణంలోని గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల మైదానంలోని అనకాపల్లి జిల్లా జూనియర్ మహిళల హాకీ జట్టు ఎంపిక ఆదివారం నిర్వహించారు. ఈ జిల్లా జట్టు కోసం 18 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ కోటారు నరేష్ తెలిపారు. ఎంపికైన జిల్లా జట్టు సభ్యులు ఈనెల 16 17 18 తేదీలలో చిత్తూరులో జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. సెలక్షన్ కమిటీ సభ్యునిగా శెట్టి రమేష్, జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులు జీవీ రెడ్డి, రాంబాబు, ఎస్ రమేష్, ఈ మహేష్ పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధతపై గ్రామ జ్యోతి యువత ఆధ్వర్యంలో సంబరాలు

- పాల్గొన్న పప్పల చలపతిరావు

**ఎలమంచిలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని కొక్కిరాపల్లి గ్రామంలో గ్రామ జ్యోతి యువత ఆధ్వర్యంలో అమరావతి చట్టబద్ధత లభించడంపై ఇంటింటా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడప లో నూ అమరావతి రంగవల్లులు మెరిసాయి. నియోజకవర్గంలోని ఎక్కడ చూసినా అమరావతి పేరుతో మారు మోగింది. మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు కొక్కిరాపల్లి గ్రామంలో అమరావతి మద్దతుగా వేసిన రంగవల్లుల కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ ధాని మద్దతుగా రంగవల్లులు వేసి అమరావతికి జై కొట్టారు. అమరావతి వర్ధిల్లాలంటూ నినదించారు. రంగుల హోలీ పాల్గొని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని అమరావతి అంటూ జేజేలు పలికారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆకాంక్ష నెరవేరాయని అందుకే ఊరు వాడా అని తేడా లేకుండా ఇంటింటా అమరావతి సంబరాలు చేసుకుంటున్నామన్నారు. అమరావతి ఏకైక రాజధాని కావాలని తలపించిన ప్రతి హృదయానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ మూర్తి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దాడి రమేష్,రాజాన సూర్య నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, విసం కోటి బాబు, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, సేనాపతి రాజారావు, పాల్గొన్నారు.

# ఆదర్శవాది,సమతావాది బాబూజగజ్జీవన్

- జయంతోత్సవ సభలో ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి, ఏప్రిల్ 5;( ప్రభాతవార్త)**





దళిత వర్గాల ఆశాజ్యోతి సమతావాది భారత రాజకీయరంగంలో అర్థ శతాబ్దానికి పైగా అగ్రశ్రేణి నేత గా, ఉప ప్రధాని గా,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఖ్యాతి గాంచారని స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కొనియాడారు బాబూజగజ్జీవన్ రామ్ 119 వ జయంతి మహోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీనగర్ గుండాల జంక్షన్లో శంకరన్ మీటింగ్ హాల్ ఏర్పాటుచేసిన జయంతోత్సవాలలో మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా ఈ జగజ్జీవన్ రామ్ కి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ ఒక ఆదర్శవంతమైనటువంటి నాయకత్వంలో. ఆనాడు పూలే ఏ విధంగా అయితే అక్షరాభ్యాసత లేనటువంటి రోజుల్లో కూడా మహిళలకు అక్షరాభ్యాసం ఉండాలని ఇప్పుడు సావిత్రిబాయి పూలే మొదలు పెడితే ఆవిడ చాలా వివక్షతకు గురై న పరిస్థితులు కూడా ఉన్నాయి. అటువంటి పరంపర నుంచి వచ్చినటువంటి అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు ఎన్నో వివక్షలకు గురై ఎన్ని వివక్షలు వచ్చినప్పటికీ అన్నీ ఎదురించి పోరాడి పైకి రావాలన్న దానికి స్ఫూర్తి అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రావు అడ్డదారుల్లో వెళ్ళినటువంటి వాళ్ళు కాదు, వారి తాలూకా ప్రజ్ఞతో, వారి తాలూకా తెలివితేటలతో చక్కగా చదువుకొని. అత్యున్నత స్థాయికి వచ్చారన్నారు. తర్వాత బెనారస్ హిందూ యూనివర్సిటీలో చదువుకోవడం, కలకత్తా యూనివర్సిటీలో చదువుకోవడం జరిగిందన్నారు . ఒక ప్రజ్ఞాశాలిగా ఎదిగి అతి చిన్న వయసులోనే బీహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్ కి సభ్యుడిగా 28 సంవత్సరాలకు అయ్యారు. ఆయన చిన్న వయసులో అవ్వడమే కాదు ఈ దేశ చరిత్రలో సుదీర్ఘమైనటువంటి 40 సంవత్సరాలు రాజకీయ జీవితం ఉన్నటువంటి ఏకైక వ్యక్తి బాబు జగ్జీవన్ రావు . ఆయన జీవిత కాలం పదవిలో ఉన్నారు. కేంద్రం పదవులు, ఆయన అతి ముఖ్యమైన డిఫెన్స్ మినిస్ట్రీ చేశారు. వ్యవసాయ శాఖ , ఇరిగేషన్ , కమ్యూనికేషన్,. ట్రాన్స్పోర్ట్ , అగ్రికల్చర్ తదితర కీలక శాఖలకు మంత్రిగా చేశారన్నారు. . ప్రధాని అయ్యేటువంటి అవకాశం కూడా కొన్ని అనివార్య పరిస్థితుల వల్ల చేయి జారిపోయినటువంటి పరిస్థితి లేదంటే ప్రధాని చూసే అవకాశం కలిగి ఉండేదవి పేర్కొన్నారు 2047 కి ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా రూపొందించాలన్నదే మన ప్రధానమంత్రి ఆకాంక్ష. ఆకాంక్ష నెరవేరాలంటే అందరూ పిల్లలందరూ కూడా చక్కగా చదువుకోవాలి. ఉన్నత స్థాయికి వెళ్ళాలి. పోటీ తత్వంతో పెరగాలి. ఏ ఆటంకాలు వచ్చినా, ఏ ఇబ్బందులు వచ్చినప్పటికీ కూడా, ఏ ఈతి బాధలు వచ్చినా, ఎన్ని సమస్యలు ఉన్నా, కుటుంబ సమస్యలు ఉన్నా అవన్నీ ఎదిరించి పోరాడి ముందుకు వెళ్లి విజయ సంకేతం ఎగిరించిన నాడే బాబూజగజ్జీవన్ ఆశయ సాధన సాదించాలన్నారు. . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, పెద్దలు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన నూకాంబిక ఆలయం మొక్కలు తీర్చుకున్న భక్తులు

**అనకాపల్లి ఏప్రిల్ 5, (ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదైవం రాష్ట్ర పండగ గుర్తింపు పొందిన అనకాపల్లిలో గవరపాలెం లోవెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మాజీమంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్త అమావాస్య, రాష్ట్ర జాతర మహోత్సవాల్లో భాగంగా మూడవ ఆదివారం అధిక సంఖ్యలు భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా 10 వ అదనపు జిల్లా జడ్జి నరేష్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమర శెట్టి రామకృష్ణ (రామ్కి) అమ్మవారి చిత్రపటం ప్రసాదాలు ఇచ్చి ఘనంగా సత్కరించారు. సుదూర ప్రాంతాల నుండి కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు , పిల్లలకు పాలు, పంపిణీ చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని భక్తిశ్రద్ధలతో ఈస్టర్.. చర్చిల వద్ద ప్రత్యేక ప్రార్థనలు..

**ఎలమంచిలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



పట్టణంలోని క్రైస్తవులు ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు శిలువ మరణం అనంతరం మూడవరోజు తిరిగి లేవడం సూచించే ఈ పండుగ. ఆశ కొత్త జీవితం చెడుపై మంచి సాధించి నా విజయానికి ప్రతీగా నిలుస్తుందని ఆంధ్ర సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ సంఘ కాపరి కె అగస్టిన్ రాజు తెలిపారు. ఆదివారం చర్చి ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ అధ్యక్షులు టి కృపావరం, ఉపాధ్యక్షులు జిడి రాజశేఖర్, కార్యదర్శి పి చిన్ని కుమార్, సహాయ కార్యదర్శి ఎం సునీల్, కోశాధికారి జి మురళి రాజు, సహా కోశాధికారి వైడి దినకరన్, టీ మోజెస్, కే శామ్యూల్, టి ఆనంద్ రాజు పాల్గొన్నారు.

## శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంలో అన్న సమారాధన

**(ఎస్ రాయవరం ఏప్రిల్ 5 ప్రభాతవార్త)**



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసి యున్న గ్రామదేవత శ్రీ నూకంబిక అమ్మవారు ఆలయంలో ఆదివారం అన్న సమారాధన కార్యక్రమం కర్రి వెంకటేశ్వరరావు కుమారి దంపతుల ఆర్థిక సహాయం తో నిర్వహించామని ఆలయ కమిటీ చైర్మన్ దుబాస్ రమేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఆదివారం భక్తుల ఆర్థిక సహాయంతో పేదలకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రాయ్ 118వ జయంతి

**(ఎస్ రాయవరం ఏప్రిల్ 5 ప్రభాతవార్త)**



మండలంలో వమ్మ వరం గ్రామంలో ఆదివారం మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రాయ్ 118వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కాలనీ నుండి ప్రధాన సెంటర్ వరకు డప్పులు లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్ అప్పలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేడు దేశంలో దళితులపై దాడులు అనేక ప్రాంతాల్లో జరుగుతున్న పాలక ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని డాక్టర్ బాబు జగజ్జీవన్ రాయ్ దేశంలో ఉపప్రధాని,న్యాయశాఖ మంత్రి అనేక పదవులను అలంకరించారు. అయన చిన్నతనంలో బీహార్ రాష్ట్రంలో స్కూల్ చదువుకున్నప్పుడు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు. నేడు సుప్రీంకోర్టు. దళిత క్రిస్టియన్ కు. రిజర్వేషన్ వర్తింపజేయవని. తీర్పు వచ్చింది. ఈ తీర్పు సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఫీల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు.వారి స్ఫూర్తితో ముఖ్యంగా దళిత యువకులు, మహిళలు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ బాలం సూరిబాబు,పాలపర్తి పాపయ్య,దోసపాత్రుని హను మంతు రావు, బుజ్జి కొండలరావు, చిందాడ మంగ తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయమే రక్ష... ఆయుర్వేదమే ఆరోగ్యం

**అనకాపల్లి రూరల్ ఏప్రిల్ 5 (ప్రభాతవార్త)**



సంప్రదాయ పద్ధతులను అనుసరించడం ద్వారా రోగ నిరోధకతను పెంపొందించుకోవాలని ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యలమంచిలి శ్రీరామూర్తి (బుజ్జి) పిలుపునిచ్చారు. మాధవ్‌బాగ్ అడ్వాన్స్‌డ్ ఆయుర్వేద క్లినికల్స్ అండ్ హాస్పటల్స్, స్టీల్ ప్లాంట్ సహకారంతో శ్రీ గౌరీ గ్రంథాలయంలో యంగ్ స్టూడెంట్స్ క్లబ్, కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్, శ్రీ గౌరీ గ్రంథాలయం, ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరామూర్తి మాట్లాడుతూ వారసత్వ సంపద, సహజసిద్ధమైన వనమూలికలు, వంట దినుసులు, ప్రకృతిలో లభించే వివిధ పదార్థాల సమ్మేళనమే ఆయుర్వేదమని పేర్కొన్నారు. 2025 నుంచి ఏటా సెప్టెంబరు 23న ఆయుర్వేద దినోత్సవంగా నిర్వహించాలని భారత ప్రభుత్వం నిర్ణయించడం అందుకు నిదర్శనమన్నారు. ఏపీ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎస్.వి.ఎస్.నాయుడు (వాసు) మాట్లాడుతూ ప్రకృతి ఆధారిత జీవన విధానం పాటించడం ఆరోగ్యానికి కీలకమన్నారు. మాధవ్‌బాగ్ అడ్వాన్స్‌డ్ ఆయుర్వేద క్లినికల్స్ అండ్ హాస్పటల్స్ వైద్యులు పి.సుస్మ, అడ్మిన్ పీఆర్ జి.నానాజీ మాట్లాడుతూ క్రమబద్ధమైన ఆహారపు అలవాట్లు, యోగా, ప్రకృతి సిద్ధమైన మూలికల ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చన్నారు. శ్రీ జగన్నాథస్వామి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ దాడి ఈశ్వరరావు మాట్లాడుతూ రోజువారీ జీవితంలో ఆయుర్వేద ఉపయోగంపై అవగాహన కల్పించి, అందరూ దీన్ని ఆచరించేలా చేయడం ఉచిత వైద్య శిబిరం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల వెంకటరమణ, శ్రీ గౌరీ గ్రంథాలయ అధ్యక్షుడు బుద్ధ రమణాజీ, గ్రంథాలయ సభ్యులు యల్లపు శ్రీను, మళ్ల బాపునాయుడు, కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్ ఎఫ్ ఐ), యంగ్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## ఎన్నికల హామీకి కార్యరూపం - ఎర్రవరం డ్రైనేజ్ పనులకు శ్రీకారం

**(అచ్చుతాపురం ఏప్రిల్ 5 ప్రభాతవార్త)**



అచ్చుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో సంవత్సరాలుగా నిలిచిపోయిన డ్రైనేజ్ కాలువల సమస్యకు ముగింపు పలుకుతూ అభివృద్ధి దిశగా కీలక అడుగు పడింది. గతంలో ప్రజలు ఎదుర్కొన్న అనేక ఇబ్బందులకు పరిష్కారం చూపాలనే సంకల్పంతో, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నెరవేర్చారు.ప్రస్తుతం గ్రామంలో డ్రైనేజ్ కాలువల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. అభివృద్ధి పట్ల అంకితభావం, ప్రజల సంక్షేమం పట్ల కట్టుబాటు ఉన్న నాయకుడిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరొకసారి తన పనితీరును నిరూపించుకున్నారు. ఆయన చొరవ, పట్టుదల వల్లే ఈ పనులు కార్యరూపం దాల్చాయని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ సమస్య పరిష్కారమవుతుండటంతో ఎర్రవరం ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కి ఎర్రవరం గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాగే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

## టైలర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలి

- ప్రస్తుత పరిస్థితుల్లో జీవనం కష్ట సాధ్యముగా కొనసాగుతుంది... సత్యనారాయణ..

**ఎలమంచిలి ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



పట్టణంలోని పివి కాంప్లెక్స్ ఆవరణలో ఎలమంచిలి టైలర్స్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అతికినిశెట్టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో టైలరింగ్ వృత్తికి పూర్తిగా ఆదరణ తగ్గిపోయిందని ఆదాయం చాలక వృత్తి దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో టైలర్స్ ను ప్రభుత్వాలు ఆదుకోవాలని, ప్రధాన మంత్రి విశ్వ కర్మ పథకం ద్వారా కుట్టు మిషన్లు అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే అనేక మంది టైలర్స్ అనులైన్ లో దరఖాస్తు చేసుకున్నారు. కాని ఒక్కరికి కూడా మిషన్ లు అందజేయలేదు.సభ్యత్వం వున్న టైలరింగ్ వృత్తి దారులందరికి కుట్టు మిషన్లు అందించాలని, 50 సంవత్సరాలు నిండిన టైలర్స్ కు పింఛన్లు మంజూరు చెయ్యాలని, చేనేత వృత్తి దారులకు ఇస్తున్నట్టు గా టైలరింగ్ షాపులకు 150 యూనిట్లు విద్యుత్ ఉచితంగా అందించాలని అన్నారు . సమావేశానికి అధ్యక్షత వహించి న ఎలమంచిలి టైలర్ సొసైటీ అధ్యక్షులు వియ్యపు సత్యనారాయణ మాట్లాడుతూచాలా కాలం నుండి టైలర్స్ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించ లేదని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలు ఏర్పాటు చేసి టైలర్స్ సొసైటీ లను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని సబ్సిడీతో కూడిన రుణాలను టైలర్లకు మంజూరు చేయాలని, సామాజిక భవనం నిర్మించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో పిల్లా శివ. డి. శేసుబాబు.. కట్టా. సత్యనారాయణ. శంకర్ రావు.డి వెంకటరావు.వేగి రమేష్ కె. భద్రరావు.పసగడుగుల అప్పారావు. రమణ పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు..

**ఎలమంచిలి ఏప్రిల్ 5, ప్రభాతవార్త**



రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మండలంలోని సోమన్నపాలెం, లైన్ కొత్తూరు, మర్రి బంధ ప్రధాన జంక్షన్లో వద్ద 11 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పరవాడ డి.ఎస్.పి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు పర్యవేక్షణలో రూరల్ ఎస్సై ఉపేంద్ర మండలంలోని గ్రామాలలో ప్రధాన జంక్షన్లో వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు గ్రామాలలో ఎవరైనా అపరిచితులు ప్రవేశించిన కనుగొనడానికి వీలుగా ఈ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సీసీటీవీ కెమెరాలు ఆదివారం రూరల్ ఎస్ఐ ఉపేంద్ర ఆ గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, జనసేన నాయకులు లాలం సోమనాయుడు పర్యవేక్షించారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవాలు

**కశింకోట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త;**

కసింకోటలో గుర్రం జాషువా కాలనీలో స్వాతంత్ర సమరయోధుడు, సామాజిక సంస్కర్త, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతోత్సవాలు ఘనంగా జరిగాయి. చెవిటి నాగరాజు ఆధ్వర్యంలో కొల్లి చిన్న అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు బాబు జగజ్జీవన్ రామ్ అంబేద్కర్ విగ్రహాల వద్ద సామాజిక భవనం, కళ్యాణ మండపం నిర్మాణంలో సహకరించి పూర్తిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టిడిపి నాయకులు వేగి గోపి పిఏసిఎస్ డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు జనసేన నాయకులు బొబ్బరి పవన్ బుదిరెడ్డి మోహన్ తాకాసి కృష్ణ సిపిఎం పార్టీ నాయకులు దాకారపు శ్రీనివాసరావు దళిత సంఘం నాయకులు కొల్లి రామాజీ కొల్లి సత్యారావు ఎమ్మార్పీఎస్ నాయకులు చెప్పేటి అప్పారావు కమిటీ నాయకులు కమిటీ నెంబర్లు కొల్లి రమణ చెవిటి పరమేశ్వరరావు చెవిటి నరసింహారావు కొల్లి ఆనంద్ కొన్ని సురేష్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ బీహార్ లోని భోజ్పూర్ జిల్లా చాంద్వా గ్రామంలో 5 ఏప్రిల్ 1908వ సంవత్సరంలో దళిత కుటుంబంలో జన్మించారని అన్నారు. బాబు జగజీవన్ రామ్ హర్ర టౌన్ స్కూల్ తర్వాత బనారస్ హిందూ విశ్వవిద్యాలయం మరియు కలకత్తా విశ్వవిద్యాలయంలో తన విద్యను అభ్యసించి తరువాత మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్వాతంత్ర పోరాటంలో చేరి ఆనాటి తెల్ల దొరల కబంధహస్తాల నుండి భారత దేశాన్ని కి స్వతంత్రం తేవడానికి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని ప్రజల కోసం జైలుకు వెళ్లారని అన్నారు. ఏప్రిల్ 5వ తేదీన బాబు జగజీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని సమానత్వ దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆయన ఆశయాలను కొనసాగించి సాధించడమే ఆయనకిచ్చిన ఘనమైన నివాళిని అన్నారు. అనంతరం నిరుపేదలకు 10 కేజీల బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది.






## అమ్మవారిని దర్శించుకున్న అల్లూరి జిల్లా నూతన కలెక్టర్ టి.నిశాంతి

**- పూర్ణకుంభంతో కలెక్టర్‌కు ఘన స్వాగతం**

**పాడేరు,ఏప్రిల్5, ప్రభాతవార్త:**



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవతమ న్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీమోద కొండమ్మ తల్లి అమ్మవారిని అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన జిల్లా కలెక్టర్ టి నిశాంతి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం దర్శించు కన్నారు. అల్లూరి నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించే ముందు శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి దర్శనానికి కలెక్టర్ రావడంతో ఆలయ సాంప్రదాయ మర్యాదలతో..థింసా నృత్యాలతో కలెక్టర్ నిశాంతి,కుటుంబ సభ్యులకు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ,ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి గర్భ గుడిలోకి కలెక్టర్ కుటుంబ సభ్యులను తీసుకు వెళ్లి కలెక్టర్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు. అనంతర కలెక్టర్ నిశాంతి కి ఆలయ ప్రధాన కార్యదర్శి కోటిబాబు శ్రీ .మోద కొండమ్మ తల్లి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి శాలువా కప్పి ఘనంగా కలెక్టర్ నిశాంతి సత్కరించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఖ్యాతి,ఆలయ ప్రసిద్ధి గురించి ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఇంచార్జి ఆర్డీఓలోకేశ్వరరావు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు,అనంత కుమారి దంపతుల,కమిటీ సభ్యులు రామకృష్ణ బోనంగి వెంకటరమణ కిల్లు చంద్రమోహన్ కిల్లు రాధాకృష్ణన్ నాయుడు లకె రత్నా బాయ్ పలాసి రమణమ్మ గూడెం సూర్య ప్రకాష్, నవీన్ ,రాము తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం..

**- వైసిపి యువజన విభాగం జిల్లా నేత జెవివిఎన్. మూర్తి**

**ముంచంగిపుట్టు ఏప్రిల్ 5, (ప్రభాతవార్త)**



గిరిజన అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం అని వైసిపి సీనియర్ నాయకులు యువజన విభాగం జిల్లా నేత జెవివిఎన్ మూర్తి అన్నారు.ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి. సుభద్ర ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కించాయపుట్టు పంచాయతీ గడ్డి బంద గ్రామంలో నిర్మాణం చేపట్టనున్న అంగన్వాడీ స్థలాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన విభాగం జిల్లా నేత నాయకులు ..జెవివిఎన్ మూర్తి ఆదివారం పరిశీలించారు. అంగన్వాడీ భవన నిర్మాణం చేపట్టాలని ఆ గ్రామస్తులు గతంలోని జడ్పీ చైర్పర్సన్ సుభద్ర కు విన్నవించిన నేపథ్యంలో ఈ పరిశీలన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జెవివిఎన్ మూర్తి మాట్లాడుతూ జడ్పీ చైర్ పర్సన్ గా సుభద్ర గ్రామాలలో మోలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగానే ఇక్కడ పిల్లలు ఎక్కువ మంది ఉన్నా అంగన్వాడీ భవనం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జడ్పీ చైర్పర్సన్ దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చిన నేపథ్యంలో గడ్డి బందలో భవన నిర్మా ణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని. ఈ నేపద్యంలోని స్థల పరిశీలనకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ప్రధానంగా గ్రామాలకు అవసరమైన వాటిని ఏర్పాటు చేసే దిశగా అన్ని చర్యలు జడ్పీ చైర్పర్సన్ తీసుకుంటున్నట్లు చెప్పారు. బడి, అంగన్వాడీ, రోడ్లు, తాగునీటి ఇలా ఏ గ్రామంలో మోలిక వసతులు అవసరం ఉన్నా వాటి పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ జిల్లా పరిషత్ నిధులను కేటాయిస్తున్నట్లు చెప్పారు. జడ్పిటిసి గా ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే ఏయే గ్రామానికి ఏయే సమస్యలు ఉన్నాయో వాటికి సంబంధించిన జాబితా నమోదు చేసుకొని దశల వారిగా అన్నింటిని పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. దానిలో భాగంగానే ఎన్నికలు సమయంలోనే ఇక్కడ అంగన్వాడీ భవన నిర్మాణం చేపట్టాలని స్థానికులు అడిగారని ఆ హామీ త్వరలో నెరవేరబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం ఆ గ్రామంలో గిరిజనులు అత్యంత వేడుకగా నిర్వహించే ఇటుకల పండగకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల అధ్యక్షులు పద్మారావు, మాజీ సర్పంచ్ సుభాష్ వైఎస్ఆర్సిపి నాయకులు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పుపై సిపిఐ(ఎం) హర్షం

**పాడేరు,ఏప్రిల్5, ప్రభాతవార్త**




రాష్ట్ర ప్రభుత్వం తక్కువ వేతనాలతో ఏళ్ళ తరబడి తాత్కాలిక ఉద్యోగులతో పనిచేయించు కోవడం శ్రమ దోపిడీ క్రిందకే వస్తుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇవ్వడాన్ని సిపిఐ(యం) జిల్లా కమిటీస్వాగతిస్తున్నామని పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస పేర్కొన్నారు. ఆదివారం సీ.పి.ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్. సుందర్ రావు, పి. లక్కు, మండలం కార్యదర్శి సోమేలి చిట్టిబాబు తో కలసి పాడేరు పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి పి.అప్పల నరస నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ళతరబడి 3 లక్షల మందిని ఔట్సోర్సింగ్ పేరిట, మరో లక్ష మందిని కాంట్రాక్టుపేరిట, దాదాపు 30 వేల మందిని దినసరి, కంటింజంట్, పార్టమ్, కన్సాలిడేటెడ్, ఎన్ఎంఆర్ పేరిట ఏళ్ళతరబడి అతి తక్కువ వేతనాలతో, ఎటువంటి సౌకర్యాలు అమలు చేయకుండా కొనసాగిస్తున్నదనీ కనీసం రెగ్యులర్ ఉద్యోగుల మినిమమ్ టైమ్ స్కెల్ ను కూడా అమలు చేయడం లేదన్నారు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీరందరినీ రెగ్యులర్ చేయాలని, ఈలోగా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు ఈ నెలనుండే అమలు చేయాలని జిల్లా కార్యదర్శి అప్పల నరస కోరారు.

## నూతన జిల్లా కలెక్టర్ నిశాంతిని కలిసిన పాడేరు గిరి కైలాస క్షేత్ర ఆధ్యాత్మిక సేవ బృంద సభ్యులు

**పాడేరు,ఏప్రిల్5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ టి.నిశాంతి ని పాడేరు గిరి కైలాస క్షేత్ర ఆధ్యాత్మిక సేవ బృంద సభ్యులు కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఉప్పల సీతారామశాస్త్రి, వేద ఆశీర్వచనంతో శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి దివ్య ఆశీర్వచనం కార్యక్రమం స్వామివారి శేష వస్త్రము స్వామివారి చిత్రపతాన్ని ప్రధాన అర్చకుడు,కమిటీ సభ్యులు నూతన జిల్లా కలెక్టర్ నిశాంతి అందజేశారు.ఈ కార్యక్రమంలో గిరికైలాస క్షేత్రం ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట రత్నం,ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, సిద్దనాతి కొండలరావు, యాదగిరి శ్రీనివాసరావు, కిముడు ప్రభాకర్ రావు, పలాసి బాలన్న మాస్టారు, కొట్టగుల్లి పోతురాజు తదితర ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి

**పాడేరు,ఏప్రిల్5, ప్రభాతవార్త:**



భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు దళిత నేత, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ (బాబూజీ) 118 వ జయంతిని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల సంఘాల జాయింట్ ఏక్షన్ కమిటి అల్లూరి జిల్లా యూనిట్ మరియు పాడేరు సిటీ యూనిట్ ఆధ్వర్యంలో పాడేరు ఏ.పి.ఎన్.జి.జి.ఓఎస్ అసోసియేషన్ భవన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించామని ఎన్జీఓ అల్లూరి జిల్లా చైర్మన్ ఎల్. రవీంద్రబాబు పాత్రుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా బాబూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అల్లూరి జిల్లా ఎన్జీఓ సంఘం అధ్యక్షులు, ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల సంఘాల జాయింట్ ఏక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ ఎల్. రవీంద్రబాబు పాత్రుడు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త మరియు సమర్థవంతమైన పరిపాలనా దక్షుడని అయన తెలిపారు. దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం భారత చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిందని అన్నారు. జాయింట్ ఏక్షన్ కమిటి జిల్లా కో చైర్మన్ కుడుముల వెంకట రమణ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, కార్మిక సంక్షేమం, దేశ సమగ్ర అభివృద్ధి కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. 1971 భారత–పాకిస్థాన్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన తీసుకున్న ధైర్యమైన నిర్ణయాలు దేశ భద్రతకు బలమైన పునాదిగా నిలిచాయని తెలిపారు. అలాగే హరిత విప్లవం ద్వారా దేశాన్ని ఆహార స్వయం సమృద్ధి దిశగా నడిపిన మహానుభావుడని పేర్కొన్నారు. అనంతరం జె ఏ సి జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు కుడుముల కాంతారావు మాట్లాడుతూ బాబూజీ బోధించిన సమతా భావన, సామాజిక న్యాయం నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన ఆశయాలను ప్రతి ఉద్యోగి, ప్రతి పౌరుడు తన జీవితంలో అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల జాయింట్ ఏక్షన్ కమిటి జిల్లా చైర్మన్ శ్రీ ఎల్. రవీంద్రబాబు పాత్రుడు, కో చైర్మన్ కుడుముల వెంకట రమణ, ఎస్ సంజీవ రాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుల్లేలి సింహాద్రి, జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు కుడుముల కాంతారావు, లోహితేషుడు, జాయింట్ ఏక్షన్ కమిటి పాడేరు సిటీ చైర్మన్ కె సుబ్రహ్మణ్యం, కార్యవర్గ ప్రతినిధులు కె సతీష్, యం సూర్యనారాయణ, ఆర్ బాలకృష్ణ, యు నరేష్, యం సంజీవ పాత్రుడు మరియు పలువురు కార్యవర్గ సభ్యులు, చిన్నారులు పాల్గొని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

## ఏఎన్ఎం రాజ్యలక్ష్మీ పరామర్శ

**- వేదింపులకు పాల్పడిన హెల్త్ సూపర్ వైజర్ పుష్ప రాజుపై ఎట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**పాడేరు,ఏప్రిల్5, ప్రభాతవార్త:**



అనకాపల్లి జిల్లా, దేవరాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గరిసింగి గ్రామ సచివాలయంలో ఎఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న గుజ్జెలి రాజ్య లక్ష్మీపై హెల్త్ సూపర్ వైజర్ ఎ.పుష్ప రాజు అనే వ్యక్తి మానసికంగా శారీరకంగా లైంగికంగా వేధింపులకు పాల్పడడమేకా కుండా కులం పేరుతొ దూసిస్తూ చాలా అసభ్య పదజాలాంతో హింస్తుండడం వలన తీవ్రమైన ఒత్తిడి లోనై ఆమె శుక్రవారం రాత్రి భర్త పిల్లలు నిద్రపోయినా సమయంలో ఆదిక మోతాదులో మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం కు పాల్పడిన పాడేరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న ఏఎన్ఎం రాజ్యలక్ష్మి ని ఆంధ్రప్రదేశ్ గ్రామ సచివాలయం ఆదివాసి ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శెట్టి రాజు,జవ్వాది దామోదర్, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు మాసాడ ఈశ్వర్రావు,పాడేరు జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి సింహాచలం పరామర్శించి ధైర్యం చెప్పారు.భాదితురాలతో వారు మాట్లాడుతూ మీ వెంట ఉద్యోగ సంఘాలు ఉన్నాయని ఇటువంటి అఘాత్యాలకు పాల్పడవద్దని భరోసా కల్పించారు. ఇటువంటి చర్యలకు ఎవరైనా అధికారులు పాల్పడితే నేరుగా ఉద్యోగా సంఘాలదృష్టిలో తీసుకో రావాలన్నారు. వేదింపులకు పాల్పడిన పుష్ప రాజు పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినమైన శిక్ష వేయాలని పోలీస్ శాఖను వారు సంఘ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కిల్లోగుడలో సిఎఎస్ఓ సెర్చ్ ఆపరేషన్: సిఐ హిమగిరి

**డుమ్బ్రిగూడ: ఏప్రిల్: 05:( ప్రభాతవార్త):**



మండలంలోని కిల్లో గుడ గ్రామంలో సీ సి ఎ ఎస్ ఓ సెర్చ్ ఆపరేషన్ ఆదివారం నిర్వహించడం జరిగిందని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ఇక్కడ మండలం ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో కిల్లో గుడ గ్రామంలోని గల 82 గృహాల్లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఏపీ ఎస్పీ పార్టీ సహకారంతో సహకారంతో ఈ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా అనుమానాస్పదంగా ప్రయాణించే వాహనాలు యొక్క రికార్డులను కూడా తనిఖీ చేయడం జరిగిందన్నారు. గతంలోని గంజాయి లావాదేవీల్లో పాల్గొన్న గృహాలను కూడా క్షుణ్ణంగా పనిచేయడం అయిందని సిఐ తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు, యువతి యువకులు మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి, గంజా యి పండించడం రవాణా చేయడంలో వంటి కార్యకలాపాలకు తావిస్తున్న వ్యక్తులపై ప్రభుత్వం చట్టం తీసుకుంటున్నటువంటి చర్యల పై ప్రజలకు అవగాహన పరచడం జరిగిందన్నారు. గతంలో గంజాయి రవాణాపై కేసు నుండి ఇప్పటికి అటువంటి చట్ట వ్యతిరేక పనులకు సహకరించే వ్యక్తులపై పిడి యాక్ట్ అమలకు జైలు శిక్షకు ప్రభుత్వ యంత్రాంగం సంసిద్ధంగా ఉందని సీఐ తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డుంబ్రిగూడలో శనివారం రాత్రి కంపించిన భూమి

**డుంబ్రిగూడ: ఏప్రిల్: 05:(ప్రభాతవార్త):**

డుంబ్రిగూడ మండల కేంద్రంలో శనివారం రాత్రి 11 గంటల 30 నిమిషాల సమయంలో భూకంపించింది. దీంతో ఒక్కసారిగా మండల గిరిజన ప్రజలందరూ ఉలిక్కిపడ్డారు. భూకంపించిన సందర్భాన్ని గ్రహించిన గిరి వాసుల కథనంలో శనివారం రాత్రి 11:30 నిమిషాల సమయంలో భయంకరమైన గ్రహాలు గ్రహాలు ఢీకొన్నటువంటి శబ్దాన్ని ఇస్తూ గృహాలు తలకిందుల్లాగా అవుతున్న అనుభవాన్ని ప్రజలు తెలిపారు. దీంతో గృహాల నుండి భయభ్రాంతులతో గృహాల నుండి బయటకు వచ్చి ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఆత్మీయులకు ఫోన్లో ద్వారా సమాచారాన్ని అందిస్తూ మీరెలా ఉన్నారు. ఏం జరిగింది అన్న క్షేమ సమాచారాన్ని తెలుసుకోవడానికి ప్రజలందరూ ఫోన్లో సమాచారానికి నిమగ్నం అయ్యారు. అయితే కొంతమంది గ్రామ పెద్దలు గత 30 ఏళ్ల ముందు గ్రామంలో ఇటువంటి పరిస్థితే నెలకొందని అయితే అప్పట్లో ఇళ్లల్లో ఉన్న వంట సామాగ్రి అంతా నేలకొరిగాయని, ఈసారి సంభవించిన భూ ప్రకంపనలు భయంకరమైన శబ్దంతో సంభవించిందని చర్చించుకున్నారు. అనంతరం దేవుని యొక్క ఆశీస్సులే మా ప్రాణాలపై నమ్మకమని గంటల తరబడి చర్చించుకుని నిద్రించుకున్న సందర్భం ఏర్పడింది.

## ఈస్టర్ సందర్భంగా పాత్రికేయునికి ఘన సన్మానం

**- సిరిబాల నెతన్న చర్చిలో ఈస్టర్ వేడుక**

**గూడెం కొత్త వీది(ప్రభాతవార్త)**



గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ సిరిబాల గ్రామంలో ఈస్టర్ పండుగను ఆదివారం నేతన్య చర్చి వద్ద భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ సేవకులు వసుపరి తిమోతి ఏసుక్రీస్తు పునరుద్ధాన మహిమను విశ్వాసులకు వివరిస్తూ సందేశం అందించారు.ఈస్టర్ వేడుకల సందర్భంగా మండలానికి చెందిన పాత్రికేయుడు మాదిరి చంటిబాబును దుశాల్వ కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన ప్రజా సమస్యలను వెలికితీస్తూ సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషికి చేస్తున్న సేవలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ అమ్మ కుమారి,ముర్ల సత్యనారాయణ, జయలక్ష్మీ, ఎంపీటీసీ జోరంగి సరస్వతి, వైస్ ప్రెసిడెంట్ చల్లంగి శ్రీధర్, కోటిబాబు, బి. సత్యనారాయణ, తుచ్చా బంగారయ్య, సిహెచ్ సుహాసిని, సిహెచ్ సుదర్శన్, బి. బంగారు రాజు, బూడిద రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సెలవుల్లో పిల్లలపై తల్లితండ్రులు దృష్టి సారించాలి

**గుడెం కొత్తవీధి, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త)**



సెలవుల్లో ఇంటికి వచ్చే పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని జీకేవీధి ఎస్సై సురేష్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..పాఠశాలల్లో, హాస్టల్లో ఉండే పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత మొబైల్ ఫోన్స్, ద్విచక్ర వాహనాలతో అధికంగా గడిపేందుకు అవకాశం ఉందన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు, మొబైల్ ఇవ్వడం నేరమన్నారు. మైనర్ పిల్లలకు మొబైల్ ఫోన్, వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. అధికంగా మొబైల్ వాడుతుంటే వారు ఏ అంశాల మీద వినియోగిస్తున్నారో పరిశీలించాలన్నారు. పిల్లలు పక్కదారి పట్టకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలని కోరారు. నేరాల అదుపునకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

## ఘనంగా బాబు జగజీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలు

**- జిల్లా కలెక్టర్ టి. నిశాంతి**

**పాడేరు,ఏప్రిల్5, ప్రభాతవార్త:**



భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి,"బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఈరోజు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి. నిశాంతి బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో, ముఖ్యంగా సామాజిక సమానత్వం కోసం బాబు జగజీవన్ రామ్ చేసిన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడమే కాకుండా, వాటిని నిజజీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. జగజీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను అధికారులు గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితో సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అతి చిన్న వయసులో మంత్రి పదవి చేపట్టి, మొదటి క్యాబినెట్ కార్మిక శాఖ మంత్రిగా, భారత రాజ్యాంగ సభ్యుడిగా, భారత పార్లమెంట్లో సుదీర్ఘంగా 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులలో సేవలందించారన్నారు . ఇండో పాక్ తో జరిగిన యుద్ధ సమయంలో ఆయన భారత రక్షణ మంత్రిగా ఉన్నారని,భారతదేశంలో హరిత విప్లవం,భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం,అలాగే కేంద్ర వ్యవసాయ మంత్రిగా రెండుసార్లు చేసినప్పుడు 1974లో కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా ఆదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించారన్నారు. 1977లో ఆయన కాంగ్రెస్ పార్టీని విడిచి జనత పార్టీ కూటమిలో చేరారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ, డెమోక్రసీ పార్టీతో పాటు అతను భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశారని, దేశానికి ఎనలేని సేవ చేశారని పేర్కొన్నారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడి ప్రాజెక్టర్ అధికారి తిరుమాని శ్రీ పూజ, ఇన్చార్జి డిఆర్ఓ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి నీలకంఠరావు, ఇన్చార్జ్ ఆర్డిఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవీఎస్ లోకేశ్వరరావు, డిడి సోషల్ వెల్ఫేర్ అధికారి పివి ఎస్ ఎస్ విజయలక్ష్మి, డిడి బీసీ వెల్ఫేర్ అధికారి వేణుగోపాల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, సమాచార శాఖ డివిజనల్ పౌరసంబంధాల అధికారి కె. వెంకటరావు, జిల్లా పంచాయతీ కృష్ణారావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రింతాడ జంక్షన్ వద్ద పోలీసుల తనిఖీలు..

**- 22 వాహనదారులకు జరిమానా**

**గూడెం కొత్తవీధి, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త)**



రోడ్డు నిబంధనలు పాటించని 22 మందికి జరిమానా విధించామని జీకేవీధి ఎస్సై సురేష్ తెలిపారు. జీకేవిధి మండలం రింతాడ జాతీయ రహదారి కూడలి లో ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నలుగురు హెల్మెట్ ధరించకుండా పట్టుబడ్డారని తెలిపారు. వారితో పాటు రికార్డులు సక్రమంగా లేని 18మంది వాహనదారులకు చట్టప్రకారం జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. ప్రతీ ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం, ఆల్కహాల్ సేవించి వాహనం నడిపితే రూ. 10 వేలు జరిమానా విధిస్తామని కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

## కొత్త జిల్లా కలెక్టర్ నిశాంతికి ఘన స్వాగతం

**పాడేరు,ఏప్రిల్5, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడానికి కలెక్టర్ కార్యాలయానికి తొలి సారిగా వచ్చిన నూతన జిల్లా కలెక్టర్ టి.నిశాంతి కి జిల్లా జాయింట్ కలెక్ట్ తిరుమానిశ్రీపూజ పులబోకే ను అందజేసి ఘనస్వాగతం పలికారు.అలాగే నుత జిల్లా కలెక్టర్ జిల్లా ఆర్మేడ్ ఆర్ ఐ వారి పోలీస్ బృందంతో కలిసి గౌరవ వందనాన్ని నిర్వహించారు.కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కు పాడేరు ఆర్డీఓ లోకేశ్వరరావు,డి ఎల్ పి ఓ పీఎస్ కుమార్,డిడి పరిమళ,హౌసింగ్ పీ డి బాబు,ఐ సి డి ఎస్ పిడి, వివిధ శాఖల జిల్లా అధికారులు పూల మొక్కలను,బోకెలను అందజేసి ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిట్టి చేతులుతో చిన్న సహాయం

**పాడేరు,ఏప్రిల్5, ప్రభాతవార్త**



పాడేరు రేకులు కాలనీలో నివాసముంటున్న సునీల్ కుమార్ సుహాసిని దంపతుల రెండవ కుమార్తె మోక్ష శ్రీ పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు మరియు స్వీట్స్ పంపిణీ చేసిన మోక్ష శ్రీ మరియు కుటుంబ సభ్యులు పుట్టినరోజు అంటే స్వీట్స్ పంచడం కేక్ కట్ చేయడం ఫ్రెండ్స్ తో పార్టీ చేసుకోవడం ఇలాంటివి గుర్తొస్తాయి దీనికి భిన్నంగా సునీల్ కుమార్ ,సుహాసిని దంపతుల ఆలోచన మేరకు కూతుర్ని నచ్చి చెప్పి ,(ట్రైబల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ సొసైటీ) ట్రెజరర్ .కోటేశ్వరరావు ద్వారా విషయం తెలుసుకొని పెదబయలు మండలం అల్లం పుట్టు గ్రామానికి చెందిన భీమేశ్వరి భర్త మరణించి ఇద్దరు పిల్లల తో పాడేరు లోచలీపుట్టు లో నివాసం ఉంటున్నరుని కుటుంబ పోషణ కూడా ఇబ్బందిగా ఉందని తెలుసుకొని ఆ కుటుంబానికి రెండు నెలల సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసార. కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ రిపోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పి.సూర్యరావు ట్రైబల్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ,ఈశ్వరమ్మ ,కవిత , కుటుంబ సభ్యులు పూర్వాంగ్ సర్వజిత్ ,లాస్యశ్రీ పాల్గొన్నారు.

## తలాష్ స్టేట్ లెవెల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

**పాడేరు,ఏప్రిల్5, ప్రభాతవార్త:**

జిల్లా పాడేరు కేంద్రంలోని కిడారి క్యాంపు కార్యాలయంలో కాకినాడ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న"తలాష్" స్టేట్ లెవెల్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఫెస్ట్ పోస్టర్‌ను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ డా. ఎల్. మధు కుమార్, ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రతినిధి జర్సింగి అనిల్ కుమార్, మాజీ జడ్పీటీసీ సుబ్బారావు, మాజీ సర్పంచ్ రామలింగం పాల్గొన్నారు.



# వైభవంగా సంకష్టహర చతుర్థి



సంకష్టహర చతుర్థి వేడుకలు

ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో సంకష్టహర చతుర్ధి వేడుకలు వైభవంగా జరిపారు. ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతికి భారత పార్లమెంట్ లో చట్టబద్దత కల్పించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, అమరావతి మహాజ్వల అభివృద్ధి, రాష్ట్ర ప్రజలకు అన్నింటా సర్వత్రా విజయాలు సంప్రాప్తించాలనే సంకల్పంతో సంకష్టహర చతుర్థి పురస్కరించుకుని ఆదివారం పాత యాగ శాలలో గణపతి హోమం, నవ చండీ హోమం జరిపారు. పూర్ణాహుతిని స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్ నిర్వహించి పూర్తిచేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. దుర్గా మల్లేశ్వరుల దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాదంగా అమ్మవారి లడ్డు ప్రసాదం పంపిణీను చైర్మన్, ఈవో, అర్చకులు ప్రారంభించారు.

**ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ:** వివాహాల సీజన్, వేసవి రద్దీ వలన భక్తులందరికి శ్రీ దుర్గామల్లేశ్వరుల దర్శనం సులభతరంగా పూర్తి అవ్వాలనే ధ్యేయంతో దేవాలయ సిబ్బంది క్యూ లైన్ల క్రమబద్దీకరణ, రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఉదయం 10 నుండి 500/ టికెట్ల అమ్మకాలు నిలుపుదల చేసి, అంతరాలయ దర్శనం నిలుపుదల చేశారు. చంటి బిడ్డల తల్లులు, వృద్దులు, వికలాంగులకు ప్రత్యేక దర్శన ఏర్పాటు చేశారు. భక్తులకు వేసవి ఎండల నుండి ఉపశమనం కల్పించేందుకు ప్రధాన ఆలయం చుట్టు ప్రక్కలా చలువ పందిళ్ళు నిర్మాణం శరవేగంగా జరుగుతుంది.

**దుర్గమ్మవారి ఆలయంలో భక్తుల విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రు.1,08,000 విరాళాన్ని విజయవాడకు చెందిన జెమిని శ్రీనివాస్ నవీన్ దంపతులు ఆదివారం అందించారు. అలాగే ఉచిత ప్రసాదం పంపిణీకి రు.1లక్ష విరాళాన్ని విజయవాడకు చెందిన పి. ప్రదీప్ భార్య శార్వాణి వారి అమ్మ లక్ష్మీ లీల పేరున అందించారు.

**సామాన్య భక్తుడే ముఖ్యం:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో విధులు నిర్వర్తించే ఉద్యోగులు భక్తుల పట్ల అత్యంత మర్యాదతో, అభిమానంతో వ్యవహరించాలని ఆలయ కార్యనిర్వహణాధికారి వీకే శీనా నాయక్ స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం దేవస్థానంలోని వివిధ కీలక విభాగాల సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొన్నారు. దేవాలయానికి వచ్చే ప్రతి భక్తుడు అమ్మవారి దర్శనం ముగించుకుని వెళ్లేటప్పుడు సంతృప్తితో వెళ్లాలని, వారి పట్ల చిరునవ్వుతో సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రంగారావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పి. చంద్రశేఖర్, కె. గంగాధర్, దేవస్థానంలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం భవిష్యత్తులోనూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఈవో తెలిపారు.

## మండుతున్న ఎండలు మరో వైపు అకాల వర్షాలు

### రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు

విజయవాడ, ఏప్రిల్ 5 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో రానున్న రెండు రోజుల పాటు వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోనున్నాయి. అటు తీవ్రమైన ఎండలు, ఇటు అకాల వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. దక్షి ణ కోస్తా-బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాతావరణంలో మార్పులు సంభవిస్తాయని అధికారులు తెలిపారు. దక్షి ణ కోస్తా బంగాళాఖాతం ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా మేఘావృతమైన పరిస్థితులు నెలకొన్నాయి. రాయలసీమ ప్రాంతంపై మరో ఆవర్తనం కొనసాగుతుండటంతో వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రానున్న 48 గంటల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉత్తర కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షి ణ కోస్తా, రాయలసీమలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడవచ్చని అధికారుల తెలిపారు. పిడుగులు పడే సమయంలో రైతులు, పశు కాపరులు పొలాల్లో ఉండకూడదని, ముఖ్యంగా చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని అధికారులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. వర్ష సూచన ఉన్నప్పటికీ, రాష్ట్రంలో భానుడి భగభగలు తగ్గడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల దాటాయి. నెల్లూరు, రేణిగుంట ప్రాంతాల్లో గరిష్టంగా 42డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పోలవరం, ఎన్టీఆర్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. రాష్ట్రంలోని సుమారు 66 మండలాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపింది.

## రెండో పైలట్‌ను కూడా రక్షించుకున్నాం!

### ఏ ఒక్క సైనికుడిని వృథాగా పోనిచ్చుకోం

**వాషింగ్టన్, ఏప్రిల్ 5:** ఇరాన్‌తో జరుగుతున్న భీకర యుద్ధంలో అమెరికా రక్షణ దళాలు అద్భుత విజయాన్ని నమోదు చేశాయి. గత శుక్రవారం ఇరాన్ కూల్చివేసి ఎఫ్ 15ని



స్ట్రైక్ ఈగల్ యుద్ధ విమానానికి సంబంధించి గల్లంతైన రెండో పైలట్ ను అమెరికా సైన్యం రక్షించింది. ఈ విష యాన్ని స్వయంగా ఆదేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధృవీకరించారు. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన రెస్క్యూ ఆపరేషన్ అని అభివర్ణించారు. విమానం కూలిపోయిన తర్వాత ఒక పైలట్ వెంటనే దొరకగా రెండో పైలట్ ఆచూకీ కోసం గత రెండు రోజులుగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇరాన్‌లోని ప్రమాదకరమైన పర్వత ప్రాంతంలో సదరు పైలట్ చిక్కుకుపోయారు. ఒకవైపు ఇరాన్ సైన్యం, స్థానిక గిరిజన తెగలు అతడి కోసం వేట సాగిస్తుండగా మరోవైపు అమెరికా సాంకేతికతతో అతడి లొకేషన్‌ను నిరంతరం పర్యవేక్షించింది. కమాండర్ ఇన్ చీఫ్ నుంచి జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ వరకు ప్రతి ఒక్కరూ 24 గంటల పాటు ఈ ఆపరేషన్‌ను నిశితంగా గమనించారని ట్రంప్ వెల్లడించారు. ఈ ఆపరేషన్ కోసం ట్రంప్ డజన్ల కొద్దీ యుద్ధ విమానాలను రంగంలోకి దించారు. శత్రువుల నుంచి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు.. పైలట్ సురక్షితంగా బయటపడే వరకు ఈవిషయాన్ని అత్యంత రహస్యంగా ఉంచారు. శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి ఒక ఎయిర్‌మెన్‌ను ప్రాణాలతో వెలికి తీసుకురావడం అమెరికా చరిత్రలో ఇదే మొదటిసారి అని ట్రంప్ గర్వంగా ప్రకటించారు. ఏ అమెరికన్ యోధుడిని మేము ఎప్పటికీ ఒంటరిగా వదిలిపెట్టం. మన సైనికులకు ఇచ్చే హామీ ఇదే అని స్పష్టం చేశారు. ప్రస్తుతం సదరు పైలట్ అమెరికా బలగాల ఆధీనంలో సురక్షితంగా ఉన్నారని అతడి ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి.

## తండ్రిని హత్య చేసిన కొడుకులు

### వివాహేతర బంధమే కారణం

**రేగొండ ఏప్రిల్ 4 :** వివాహేతర సంబంధం పెట్టుకున్న తండ్రిని కొడుకులు హత్య చేసిన సంఘటన మండలంలోని రేపాక గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున జరిగింది. పోలీసుల కథనం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కుర్రే చేరాలు (55) కూలి పని చేస్తూ అదే గ్రామానికి చెందిన ఒక మహిళతో గత కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయంలో తరచూ కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో హైదరాబాదులో నివాసముంటున్న మృతుని కుమారులు కుర్రె రామ్, కుర్రే లక్ష్మణ్ లు తీవ్ర ఆగ్రహంతో గ్రామానికి చేరుకుంటారు. మహిళతో ఉండడానికి గమనించి తమతో తీసుకువచుకున్న గొడ్డలితో తీవ్రంగా దాడి చేసినట్లు సీఐ కరుణాకర్ రావు తెలిపారు. అడ్డువచ్చిన మహిళపై కూడా దాడి చేసి, మహిళ మెడలో ఉన్న బంగారం గొలుసును లాక్కొని పరారైనట్లు తెలిపారు. గాయాల పాలైన చేరాలను 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు సిఐ కరుణాకర్‌రావు తెలిపారు.

## 9 అంతస్తుల రాజగోపురం, ఈశాన్యంలో కోనేరు

### మూడు రెట్లు పెరగనున్న బాసర దేవాలయ విస్తీర్ణం

### రూ.225 కోట్లతో జ్ఞానసరస్వతి ఆలయ పునర్నిర్మాణం

### శృంగేరి పీఠాధిపతుల అనుమతితో పనుల మాస్టర్‌ప్లాన్

### పునర్నిర్మాణ పనులకు నేడు సిఎం రేవంత్‌రెడ్డి భూమిపూజ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 5:** దక్షి ణ భారతదేశంలోని ఏకైక జ్ఞానసరస్వతి ఆలయం.. అక్షరా భాస్యాలకు ఆలవాలమైన క్షేత్రం పునఃనిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షితో ప్రతిష్టతమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకు అనుగుణంగా సమున్నతమైన రాజగోపురం. కోనేరు ఉత్తర ద్వారం అభివృద్ధి, ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టకోనుంది. వేల యేళ్ల ఘన చరిత్ర కలిగిన బాసర జ్ఞానసరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లను కేటాయించింది.

పునఃనిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం నిర్మల్ జిల్లా బాసరకు వెళ్లి భూమి పూజ చేయనున్నారు. దక్షి ణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారట.. ఆ సమయంలో స్వయంగా ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహా లక్షి ్మ, మహా కాళి అమ్మ వార్ల మూర్తులను ప్రతిష్టించారనేది స్థల పురాణం. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది. జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం.. ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు. గర్భాలయం, అర్ధ మండపం, రాజ గోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు.

వారి సూచనలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు.

మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఆలయంలో ప్రతి నిర్మాణాన్ని శిలలతో చేపట్టనున్నారు. 6 వేల మంది భక్తులకు అన్ని వసతులతో (ఫీడింగ్ రూమ్, ఫుడ్ స్టాల్స్, టాయిలెట్స్ తదితరాలతో) 70 వేల చదరపు అడుగులతో క్యూ కాంప్లెక్స్‌లు, 200 మంది ఏకకాలంలో కూర్చొని ధ్యానం చేసుకునేలా ధ్యాన మందిరం, 20 వేల చదరపు అడుగుల వైశాల్యంతో వంట శాల, భోజన శాలలు, ప్రసాద పంపిణీ కేంద్రం, ఈశాన్య దిక్కున కోనేరు తూర్పు దిక్కున ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా అద్భుతమైన తోరణాలు, సమాచార కేంద్రం, దేవాలయానికి ఉత్తర, తూర్పు దిక్కుల్లో రోడ్ల అభివృద్ధి, దేవాలయం నుంచి ఆవతలి వైపు వెళ్లేందుకు అండర్ పాస్, ఆవతలి వైపున సోలార్ రూఫ్‌టాప్‌తో వాహనాల పార్కింగ్, దేవాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన మొక్కలతో పుష్పవనం పనులు చేపట్టనున్నారు.

## తారామతి బారాదరిలో 'మోర్ దేన్ ఫ్రెండ్స్'పార్టీపై ఈగల్ పోలీసుల దాడులు

### డ్రగ్స్ సేవించి పట్టుబడిన ఆరుగురికి కౌన్సెలింగ్

### పునరావాస కేంద్రానికి తరలింపు

### గంజాయి సరఫరాదారుల కోసం గాలింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** నగర శివార్లలోని తారామతి బారాదరిలో శనివారం రాత్రి కొందరు యువకులు 'మోర్ దేన్ ఫ్రెండ్స్' పేరిట నిర్వహించిన పార్టీలో పాల్గొన్న వారిలో పలువురు మాదకద్రవ్యాలు సేవించినట్లు అందిన సమాచారంపై ఈగల్ పోలీసులు శనివారం అర్ధరాత్రి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీల్లో పాల్గొన్న వారిలో అనుమానాస్పదంగా ఉన్న 64 మందికి డ్రగ్స్ పరీక్షలు చేయగా ఆరుగురికి పాజిటివ్‌గా తేలడంతో వారిపై కేసులు నమోదుచేసి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చి ఎర్రగడ్డలోని పునరావాస కేంద్రానికి తరలిం చారు. దీనికి సంబంధించిన వివరాలను ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా ఆదివారం మీడియాకు వెల్లడిం చారు. రాష్ట్రవ్యాప్తంగా ఫాంహౌస్‌లతో పాటు కన్వెన్షన్ సెంటర్లలో వారంతరాల్లో జరిగే పార్టీలపై ఈగల్ పోలీసులు స్థానిక పోలీ సులతో కలిసి మరోసారి దాడులు చేబట్టారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి గండి పేట మార్గంలో గల తారామతి బారాదరిలో కొందరు 'మోర్ దేన్ ఫ్రెండ్స్' పేరిట నిర్వహించిన పార్టీపై ఈగల్ పోలీ సులు గోల్కొండ, నార్కొటిక్ పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ పార్టీలో కొందరు యువకులు డ్రగ్స్ తీసుకున్నట్లు పక్కా సమాచారం అందడంతో చిత్తుగా మద్యం సేవించడంతోపాటు అనుమానాస్పదంగా ఉన్న 64 మందిని అదుపులోకి తీసుకుని మూత్రపరీక్షలు నిర్వహించారు. వీరిలో ఐదుగురు గంజాయి సేవించగా ఒకడు ఎపిఎం అనే సింథటిక్ డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఈ ఆరుగురు యువకులు తాము డ్రగ్స్‌కు అలవాటు పడ్డామని ఈగల్ పోలీసుల ముందు అంగీకరించారు. దీనికి సంబంధించి నార్కొటిక్ పోలీసులు తారామతి బారాదరిలో పార్టీ నిర్వహించిన నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. డ్రగ్స్ సేవించిన ఆరు గురి తల్లిదండ్రులను ఆదివారం ఉదయం స్థానిక గోల్కొండ పోలీసు స్టేషన్‌కు పిలిపించి వారి ఎదుట యువ కులకు కౌన్సెలింగ్ ఇచ్చి అనంతరం ఎర్రగడ్డ లోని మానసిక చికిత్సా లయంలో గల పునరావాస కేంద్రానికి తర లించారు. డ్రగ్స్ పాజిటివ్‌గా తేలిన వారిలో టాలీ వుడ్ జూనియర్ ఆర్టిస్ట్ కం మోడల్‌గా వున్న సర్వర్, ఆహార ధాన్యాల వ్యాపారి నిహార్, డిజె కళా కారుడు జాసన్, వ్యాపారి యోగేశ్వర్, ఫార్మా స్యూటికల్స్‌లో అనాలసిస్ట్‌గా పని చేస్తున్న అభినాష్ ఉన్నారు. వీరిపై గతంలో ఏమైనా కేసులు న్నాయా? అనే కోణంలో విచారణ చేస్తున్నారు. వీరు చాలాకాలంగా డ్రగ్స్‌కు బానిసలుగా మారినట్లు అనుమానిస్తున్నారు. ఈ పార్టీలో గంజాయితోపాటు ఎపిఎం అనే డ్రగ్స్‌ను సరఫరా చేసిన నేరగాళ్ల కోసం గాలిస్తున్నారు. కాగా డ్రగ్స్‌కు సంబంధించి ఈగల్ పోలీ సులు కఠినంగా ఉంటారని ఈ విభాగం డైరెక్టర్ సందీప్ శాండిల్యా వెల్లడించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన కోరారు. డ్రగ్స్‌కు సంబంధించి 1908 లేదా 8712671111కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.



శనివారం అర్ధరాత్రి తారామతి బారాదరిలో ఈగల్ పోలీసులు దాడులు నిర్వహించిన దృశ్యం



మంచిర్యాల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని గొట్టాల శరణ్య

## గురుకుల పాఠశాలలో మరో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

### తోటి విద్యార్థినితో గొడవపడి డెట్టాల్ తాగిన విద్యార్థిని

### పాఠశాలల్లో కొరవడిన అధికారుల పర్యవేక్షణ

**చెన్నూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** చెన్నూరు సాంఘిక సంక్షేమ గురుకులాల్లో జరుగుతున్న వరుస ఘటనలతో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు కూడా భయాందోళన చెందుతున్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తు న్నాయి. వారం క్రితం ఇదే పాఠశాలలో చదువుతున్న శ్రీహిందు ఆత్మ హత్యను మరువకముందే శనివారం సాయంత్రం ఆరు గంటలకు మరో విద్యార్థిని డెట్టాల్ తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది.

పోలీసులు, పాఠశాల సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా జైపూర్ మం డలంలోని నర్వ గ్రామానికి చెందిన గొట్టాల శరణ్య చెన్నూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నదని, తోటి స్నేహితురాలితో గొడవ పెట్టుకున్న శరణ్య పక్కనే ఉన్న బాత్‌రూమ్‌కు వెళ్లి డెట్టాల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని తెలిపారు. ఇది గమనిం చిన పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం అందించి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పామని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆస్పత్రికి తరలించామని, ప్రస్తుతం బాధితురాలికి చికిత్స కొనసాగుతోందని పేర్కొన్నారు.

## హైదరాబాద్ ఐటి కారిడార్‌లో అర్ధరాత్రి హిట్ అండ్ రన్

### స్కూటీపై వెళ్తున్న దంపతులను ఢీకొట్టిన డిసిఎం లారీ

### భార్య మృతి, భర్తకు తీవ్రగాయాలు



హానియా ఆయేషా (ఫైల్)

హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 5, ప్రభాతవార్త: మాదాపూర్ ఐటి కారిడార్‌లో అర్ధరాత్రి హిట్ అండ్ రన్ ప్రమాదం చోటుచేసుకుంది. సినిమా చూసి అర్ధరాత్రి ఇంటికి స్కూటీపై బయలు దేరిన దంపతులను అతివేగంగా వచ్చిన డిసిఎం లారీ ఢీకొని భార్య మ ృతి చెందగా, భర్తకు తీవ్ర గాయాల య్యాయి. ప్రమాదం అనంతరం లారీని ఆపకుండా ముందుకు దూకించిన డ్రైవర్ లారీలో ఇరుక్కు పోయిన స్కూటీతో 5 కిలోమీటర్ల దూరం ప్రయాణించాడు. జూబ్లీహిల్స్ లో స్థానికులు అడ్డుకోవడంతో లారీని వదిలి పెట్టి పారిపోయాడు.

వివరాలిలా ఉన్నాయి.. కేరళం రాష్ట్రానికి చెందిన అబ్దుల్ బాసిత్(26), భార్య హనియా ఆయేషా(22)తో కలిసి మైత్రీ కుటీర్ లో నివాసముంటూ మలబార్ గోల్డ్‌లో ఎక్స్‌పోర్టు ఇన్‌చార్జిగా పని చేస్తున్నాడు. శనివారం రాత్రి భార్యాభర్తలు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి కూకట్‌పల్లిలో సినిమా చూశారు. అర్ధరాత్రి 2 గంటలకు బాసిత్, ఆయేషాలు స్కూటీ మీద, కుటుంబసభ్యులు మరో స్కూటీ మీద ఇంటికి బయలుదేరారు. మార్గమధ్యంలో మాదాపూర్ మైండ్‌స్పేస్ ముందున్న అండర్‌పాస్ వద్ద వీరి సూ ్కటీని వెనుక నుంచి వేగంగా దూసుకువచ్చిన డిసిఎం లారీ(కెఏ05 ఏఎల్6042) అతివేగంగా వచ్చి ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో బాసిత్, ఆయేషా వాహనంపై నుంచి ఎగిరిపడగా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. బాధితులను స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించగా అప్పటికే బఆయేషా మ ృతిచెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. తీవ్రంగా గాయపడి బాసిత్ చికిత్స పొందుతున్నాడు. ఘటనపై మ ృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మాదాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మద్యం మత్తులో యువతీయువకుల హాల్‌చల్

### ఆర్‌టిసి బస్సు డ్రైవర్‌పై దాడి, బస్సు ధ్వంసం

### అద్దాలు పగిలి వాహనదారుడికి గాయాలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 5, ప్రభాతవార్త:** మద్యం మత్తులో ఉన్న యువతీ, యువకులు మాదాపూర్‌లో వీరంగం స ృష్టించారు. ఆర్‌టిసి బస్సును అడ్డుకొని, డ్రైవర్ మీద దాడి చేయడంతో పాటు రాళ్లు విసిరి బస్సును ధ్వంసం చేశారు. వీరి దాడి కారణంగా బస్సు అద్దాలు పగిలి రోడ్డు మీద వెళ్తున్న ఓ వాహనదారుడికి తగలడంతో తలకు తీవ్ర గాయామైంది. సంఘటన అనంతరం యువతీ, యువకులు పారిపోగా, మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... బర్కత్ పురా డిపోకు చెందిన టిజిఎస్ ఆర్‌టిసి బస్సు ఆదివారం తెల్లవారు జామున పటాన్‌చెరు నుంచి కోఠికి బయలు దేరింది. మార్గ మధ్యలో మాదాపూర్ గూగుల్ కార్యాలయం వద్ద బస్సు వెనుక నుంచి (టిఎస్07 ఎఫ్‌జెడ్7272) ఆడీ కారు ఓవర్ టేక్ చేసి బస్సుకు అడ్డంగా కారు పెట్టి అడ్డగించారు. అందులో నుంచి బయటకు దిగిన ఓ యువతీ, ఇద్దరు యువకులు మద్యం మత్తులో ఉండగా, బస్సు డ్రైవర్ మోహియుద్దీన్ తో గొడవకు దిగారు. డ్రైవర్ మీద దాడి చేయ డంతో పాటు బస్సుపైనా దాడి చేశారు. రాళ్లలో బసు ్స అద్దాలు ధ్వంసం చేయగా, అద్దాలు పగగిలి రోడ్డుపై వెళ్తున్న ఓ వాహనదారుడి మీద పడడంతో అతని తలకు గాయాలయ్యాయి. రోడ్డుపై ఇతర వాహనదారులు గుమిగూడుతుండ డంతో యవతీ, యువకులు కారుతో సహా అక్కడి నుంచి ఉడా యించారు. దీంతో బస్సు డ్రైవర్ మోహియుద్దీన్ మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.



బస్సును అడ్డుకొని డ్రైవర్‌తో గొడవపడుతున్న మద్యం మత్తులో ఉన్న యువతీయువకులు

## టెంపో లోయలోపడి నలుగురు ప్రయాణికుల మృతి

### 14 మందికి తీవ్రగాయాలు... హిమాచల్‌ప్రదేశ్‌లోని కులూలో ఘటన... మృతులు, క్షతగాత్రులంతా పర్యాటకులే

సిమ్లా, ఏప్రిల్ 5: పర్యాటకులు ప్రయాణిస్తున్న టెంపో లోయలో పడి పోయిం ది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలతో సహా నలుగురు మరణించారు. మరో 14 మంది పర్యాటకులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని రక్షించి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కుల్లు జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం రాత్రి ఇద్దరు పిల్లలతో సహా 22 మంది టూరిస్టులు టెంపోలో ప్రయాణించారు. జలోరి పాస్ నుంచి తిరిగి వస్తున్న ఆ వాహనం భూంతర్ వైపు దిగుతుండగా వర్షాల కారణంగా రోడ్డుపై నుంచి లోయలోకి జారిపోయింది. ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రాత్రివేళ స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ఇద్దరు మహిళలతో సహా నలుగురు పర్యాటకులు అక్కడికక్కడే మర ణించి నట్లు గుర్తించారు. మరోవైపు 18 మంది పర్యాట కులను రక్షించి లోయ నుంచి పైకి తీసుకు వచ్చారు. వారిలో 14 మంది గాయపడటంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు.

## పాడి రైతులకు 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు




పాతపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : నాలుగు నుండి ఆరు కోతలలో పశుగ్రాసాన్ని అందించే సి.ఎస్. హెచ్ 24 ఎంఎఫ్ వెరైటీకి చెందిన జొన్న జాతి పశుగ్రాస విత్తనాలు పాడి రైతులకు 75 శాతం సబ్సిడీపై అందించను న్నట్లు కొరసవాడ పశువైద్య చికిత్సాలయం పశువైద్యాధికారి పారసెల్లి అనిల్ తెలియజేశారు. 5 కేజీల విత్తనాల ధర 460 రూపాయలు కాగా పాడి రైతులకు 115 రూపాయలకే అందించనున్నట్లు తెలిపారు. ఎకరానికి 10 కేజీల విత్తనాలు సరిపోతాయని, మొదటి కోత 60 రోజులకు, తదుపరి కోతలు ప్రతి 30 రోజులకు తీసుకోవచ్చని తెలియజేశారు. పాతపట్నం మండలం పరిధిలో గల అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## అభివృద్ధికి చిరునామా లక్ష్మణరావు : విప్



కవిటి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : అభివృద్ధికి చిరునామా పూడి లక్ష్మణరావు అంటూ ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఆదివారం కవిటి మేజర్ పంచాయతీ ఆవరణలో కొత్తగా నిర్మించిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఎమ్మెల్యే అశోక్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పదవీ విరమణ పొందిన సర్పంచ్ పూడి లక్ష్మణరావు, వార్డు మెంబర్ల వీడ్కోల సభలో పాల్గొని వారందరినీ ఘనంగా సన్మానించే కార్యక్రమం చేపట్టారు. ముందుగా ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ కవిటి మేజర్ పంచాయతీ తరపున సర్పంచ్ పూడి లక్ష్మణరావు వార్డు మెంబర్లు ఘనంగా పౌర సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, మాజీ సర్పంచ్ ఆరంగి మధు ఈవోలు వీరభద్ర స్వామి, రవిలతోపాటు ఉషోదయ గౌరవాధ్యక్షులు బెందాళం చిట్టిబాబు, ఆరంగి కృష్ణారావు ఆరంగి త్రివిక్రమ్, పొల్లాయి లక్ష్మణమూర్తి, బెందాలం రంగారావు, పొల్లాయి దేవరాజు, పోల్లాయి సింహాచలం, బెందాళం తిరుమలరావు, ఎర్ర ఢిల్లీరావు, ఉప సర్పంచ్ దుర్యోధన, మొగిలిపురి కృష్ణారావు, వజ్జా రంగారావు, ప్రగడ మణిబాబు, దీపక్ బెహరా, జెన్నీ లోక నాథం, కమలాలోచన బెహరా, ఎస్ఎంసి చైర్మన్ తెప్పల మోహన్‌రావు, ఉషోదయ మాజీ అధ్యక్షులు తమరాల జయరాం, ప్రగడ మణిబాబులతో పాటు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు అభిమానులు మహిళా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జీఎంఆర్ఐటీలో హాకథాన్ సందడి



రాజాం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : రాజాం జీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో వితిగి సహకా రంతో నిర్వహించిన రెండు రోజుల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హాకథాన్ ఘనంగా ముగిసింది. ఏప్రిల్ 3,4 తేదీల్లో జరిగిన ఈ కార్యక్రమంలో 290 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్ఐఎటి నిపుణుల మార్గదర్శకత్వంలో జనరేటివ్ ఏఐపై శిక్షణతో పాటు 18 గంటల నిరంతర ప్రాజెక్ట్ బిల్డింగ్ స్ప్రింట్ నిర్వహించగా, విద్యార్థులు రాత్రంతా శ్రమించి వ్యాపారం, ప్లేస్‌మెంట్, ఆరోగ్యం, సామాజిక సంక్షేమ రంగాలకు సంబంధించిన వినూత్న ఆధారిత పరిష్కారాలను రూపొందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదు జట్లకు మొత్తం 2 లక్షల నగదు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి మైక్రోసాఫ్ట్ ఏఐ సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రవితేజ గుండేటి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించగా, గూగుల్‌లో మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సౌమ్య కూడా అతిథిగా పాల్గొన్నారు. ఈ హాకథాన్‌కు స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ డీన్ డా. అట్టాడ వెంకటరమణ కన్వీనర్‌గా వ్యవహరించారు. ఎన్ఐఎటి తరపున సురేందర్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. జీఎంఆర్ఐటీ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డా. జి.గిరీశ్, రిజిస్ట్రార్ డా. ఎం.వి.నాగేశ్వరరావు, ఇతర డీన్లు మరియు విభాగాధిపతులు విజేతలను అభినందించారు.

## ప్రశాంతంగా ఎస్ఓఈ, సీఓఈ ప్రవేశ పరీక్ష



సీతంపేట, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : ప్రతిభా పాఠశాల, కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరం ప్రవేశానికి నిర్వహించే ఎంట్రన్స్ ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. సీతంపేట. బాలికల గురుకుల పాఠాశాలలో నిర్వహించే ఎంట్రన్స్ పరీక్షలో ప్రతిభా కళాశాలలు మల్లి పిటిజ జోగంపేట, బాలురు, మారికవలస బాలికలు, విశాఖ జిల్లా విస్సన్నపేట బాలికలు, ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించే పాఠశాలలో కళాశాలలు సంబంధించి ఎంట్రన్స్ పరీక్ష సీతం పేటలో నిర్వహించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపీసీ, గ్రూపులలో ప్రవేశానికి 343 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించగా 298 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 8వ తరగ తిలో ప్రవేశానికి 113 మంది విద్యార్థులకు 92 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షలు సక్రమంగా నిర్వహించడానికి రాష్ట్ర పరిశీలకులుగా ఎం.మధుసూదన వర్మ. చీఫ్ సూపరింటెండెంట్‌గా డి.అరుణ్ జ్యోతి. పరిశీలకులుగా టీ.శ్రీనివాసరావు. ఆర్.వాసుదేవరావు వ్యవహరించారు.

## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు వీరే..




సంతబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ఈ నెల 2వ తేదీతో ముగియడంతో వారి స్థానంలో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిం చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుడ్కర్ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. సంతబొమ్మాళి మండలంలో 34 పంచాయితీలకు ప్రత్యేక అధికారులు నియమించడం జరిగింది. తోటాడ, కాపుగో దాయవలసకు ఎం.విశ్వనాథ గంగాధర్ (దండు గోపాలపురం పి హెచ్ సి వైద్యాధికారి), ఆకాశలక్కవరం, కోటపాడు, ఆర్‌హెచ్ పురం , ఉమీలాడలకు బి.పార్వతీశం రావు (మండల పరిషత్ కార్యాలయ ఎఒ), బోరుభద్ర,లక్కివలస, మేఘవరంకు గౌతమ్ (కొల్లిపాడు పశు వైద్యాధికారి), మలగాం,చెట్లతాండ్ర, దండుగోపాలపురం, కొల్లిపాడుకు జె.హరిబాబు (డిప్యూటీ తహసీల్దార్), మరు వాడ, భావనపాడు, కె.లింగూడు, యామలపేటకు ఆర్.మహేష్ (ఆర్డబ్ల్యూఎస్, ఏఈ), నరసాపురం, గోవిందపురం, సంతబొమ్మాళి, వడ్డివాడకు పి.జయంత్ ప్రసాద్ (ఎంపీడీవో), కస్పా నౌపడ, మూలపేట, వడ్డితాండ్రకు ఆర్.రాజ్ కిరణ్ (మండల పశువైద్యాధికారి), ఆరికవలస, జగన్నాధపురం, ఎస్ బి కొత్తూరుకు ఆర్.అప్పారావు (మండల వ్యవసాయాధికారి), చిన్నతుంగాం, కాకరపల్లి, మర్రిపాడుకు డి.హేమసుందర్‌రావు (తహసిల్దార్), హెచ్.ఎన్.పేట, ఇజ్జవరం, పాలతలగాం, తాళ్లవలసకు సిహెచ్ లక్ష్మణరావు (డిప్యూటీ ఎంపీడీవో)లను ప్రత్యేక అధికారులుగా నియమించారు.

## చంద్రమ్మ సేవలు ఎనలేనివి



కంచిలి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : కేసరపడ సర్పంచ్ కప్పల చంద్రమ్మ ఐదేళ్ల పదవీకాలంలో గ్రామం కోసం చేసే అభివృద్ధి, సేవలు ఎనలే నివని వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు అన్నారు. సర్పంచ్‌తో పాటు వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కప్పల యుగంధర్ మెండ ప్రకాష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటపాడులో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : సంతబొమ్మాళి మండలం కోటపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామస్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కోత ఇందిర, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీలో సేవలు అందించి ఐదేళ్ల పదవి కాలం ముగియడంతో గ్రామ పెద్దలు వారిని దుశ్శాలువతో సత్కరించి సన్మానం చేశారు. పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి కోత సతీష్, కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదరావు, మాజీ సర్పంచ్‌లు కుప్పిలి కామేశ్వరరావు, చాట్ల అప్పలస్వామి, కోత చినబాబు, దుంప రాజేష్, అప్పిని సీతారాం, అప్పిని రవి, కూరాకుల సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధిపై దాడి కేసులో ముగ్గురిపై కేసు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : స్థానిక వెంకట సిద్ధ భైరవి గ్యాస్ ఏజెన్సీ వద్ద గ్యాస్ సిలిండర్ విషయమై ఈ నెల 3న ప్రతినిధి వజ్రపు వెంకటేష్‌పై దాడి జరిగిన విషయం విదితమే. ఈ కేసులో మన్యాల విగ్నేష్, అతని ఇద్దరు కుమారులు కలిసి గ్యాస్ ఏజెన్సీ యజమాని వజ్రపు వెంకటేశ్వరరావుతో గొడవ పడి చేతులతో కొట్టినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌చార్జ్ ఎస్ఐ అర్.జనార్దన్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆమదాలవలసలో మట్టి డాన్లు... పట్టించుకోని అధికారులు




ఆమదాలవలస, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త): ఆముదాలవలస పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద పరిసర ప్రాంతాలలో ఉన్న కొండలను, డి పట్టా భూములలో ఉన్న మట్టిని రాత్రనక, పగలనకా తరలించకపోతున్న అడిగే నాధుడే లేడు. శ్రీకాకుళం రూరల్ మండలం గూడెం గ్రామానికి చెందిన ఒక మట్టి డాన్, ఆమదాలవలస 22వ వార్డుకు చెందిన వైకాపా నాయకుడు సహకారంతో ఇక్కడ మట్టి శ్రీకాకుళం రూరల్ మండలాలకు తరలించకపోతున్న అడిగే నాథుడే లేడని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ డీ పట్టా భూముల నుండి గత నెల రోజులుగా రాత్రి పగలు తేడా లేకుండా లారీలలో మట్టిని దొంగతనముగా తీసుకుపోతున్న కనీసం రెవెన్యూ, మైన్స్ యంత్రాంగం కన్నెత్తి చూడటం లేదని పలువురు ప్రజల ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీలో 1వ వార్డులో కొంత, ఆక్కులుపేట రెవిన్యూలో ఉన్న చెరువులలో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా తరలించకపోతున్నారు. గత ఏడాది కూడా ఈ గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి మట్టిని తరలించకపోయి ఆ పరిసర ప్రాంతాలలో ఉన్న పలు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు మట్టి వేసి కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ మట్టి డాన్లు పగలు ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు, చెరువులు ఉన్నాయో తెలుసుకుని స్థానికులు సహాయంతో ఆ మట్టిని లారీలతో ఇతర ప్రాంతాలకు తరలించకపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. డీ పట్టా భూములు అంటూ అనుమతులు తీసుకోకుండానే తవ్వేస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ తెలియదు అంటూ వ్యాహవిరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తుంది. నిరంతరం జెసిబి లతో లారీల్లో ఎటువంటి అనుమతులు లేకుండా కొండలను, చెరువులను, తరలించకపోవడం పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. జెసిబి లతో పెద్దపెద్ద గొయ్యలు తవ్వి చెరువులు తలపించే విధంగా మట్టిని తరలించడంతో వర్షాకాలంలో ఆ గొయ్యిలలో పడి ఆవులు, గేదెలు, మేకలు మృతి చెందే ప్రమాదం ఉందని పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున గ్రావెల్ దందా సాగుతున్న అధికారులు మాత్రం ఎందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యే రవికుమార్ అక్రమంగా గ్రావెల్, మట్టి తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించినప్పటికీ అధికారులు మాత్రం ఎమ్మెల్యే మాటలు బేఖాతలు చేస్తూ వ్యవహరిస్తున్న తీరు చర్చనీయంగా మారింది. మరి రెవెన్యూ అధికారులు ఎవరి ఒత్తిడితో చర్యలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదో వారికి తెలియాలి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడ జరుగుతున్న గ్రావెల్, మట్టి మాఫియా పై ఉక్కు పాదం మోపాలని పలువురు మేధావి వర్గ వారు కోరుచున్నారు. ఈ విషయంపై ఎమ్మార్వో రాంబాబు వివరణ కోరగా మైన్స్ అధికారులకు తెలియపరిచి, రెవిన్యూ సిబ్బందిని పంపించి చర్యలు చేపడతామని అన్నారు.

## శక్తి టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




కోటబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : మండలం కస్తూరిపాడు గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామివారి దేవాలయం ప్రాంగణంలో ఆదివారం టెక్కలి సబ్ డివిజన్ శక్తి టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ముఖ్యంగా బాలబాలికల స్వీయ రక్షణపై దృష్టి సారిస్తూ వారికి భద్రతా చిట్కాలు అందించింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే హెల్ప్ నెంబర్ల గురించి వివరించారు. నేషనల్ హైవే హెల్ప్ నెంబర్ 1033 పోలీస్ అత్యవసర నెంబర్ 112, మహిళల సహాయం కోసం 181, మహిళల రక్షణ కోసం 1091, సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం 1930, యాంటీ డ్రగ్స్ హెల్ప్‌లైన్ 1972, పిల్లల రక్షణ కోసం 1098 వంటి కీలక నెంబర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు భద్రతపై కూడా ప్రత్యే కంగా చర్చించారు. హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి, మైనర్లు వాహనాలు నడపడం నేరమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనంనడపడం ఎంత ప్రమాదకరమో విద్యార్థులకు వివరించారు.వేధింపులు, గృహహింస, పోక్సో కేసులపై కూడా అవగాహన కల్పిస్తూ, ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి హెడ్‌కానిస్టేబుల్ ఎం.గిరిధర్, కోటబొమ్మాళి హెడ్ కానిస్టేబుల్ డి.శ్రీనివాసరావు, మహిళా కానిస్టేబుల్స్ కె.చామంతి తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ గురుబెల్లి గోవిందరావు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో భద్రతపై స్పష్టమైన అవగాహన పెంచడంతో పాటు సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి దోహదపడింది.

## గంజాయి కేసులో ఇద్దరి అరెస్టు



ఇచ్ఛాపురం, ఏప్రిల్5 ప్రభాతవార్త: గంజాయి అక్రమ రవాణా కేసులో ఈ సారి ఇచ్ఛాపురంనకు చెందిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ కావడం గమనార్హం. సిఐ ఎం.చిన్నంనాయుడు చెప్పిన వివరాలు మేరకు కేదారిపురంనకు చెందిన భుక్త బలరాం, బింగి కుమార్ గంజాయికి అలవాటు పడి తాము పనిచేస్తున్న అచ్యుతాపురంలో గంజాయిని అమ్మేం దుకు బరంపురంలో నీలంచాల అనే గంజాయి వ్యాపారి వద్ద కిలో గంజాయి మూడు వేల రూపాయలకు కొని తరలిస్తుండగా ఎం.తోటూరు జంక్షన్ వద్ద రూరల్ ఎస్ఐ అర్.జనార్దనరావు అరెస్ట్ చేసి సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ చెప్పారు.

## మండపల్లి మాజీ సర్పంచ్ దంపతులకు సన్మానం



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: మండపల్లి మాజీ సర్పంచ్ పిట్ట శశిరేఖ, పిట్ట మామయ్యరెడ్డి దంపతులకు గ్రామంలో గల ఆంధ్రా బాపిస్టు చర్చిలో ఘనంగా సన్మానించారు. ఫాస్టర్ ప్రకాశరావు ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి ప్రత్తి అన్వేష్, భాస్కర్, వెంకటస్వామి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని హత్య చేసిన తనయుడు

### పలాస మండలం

### లోహరిబందలో విషాదఘటన



ప్రభాతవార్త, మందస / పలాస : మందస మండలం లోహర బందలో తనయుడు తండ్రిని హత మార్చిన ఘటనతో ఒక్కసారిగా ఊరంతా ఉలిక్కిప డింది తాళ్ళ ఏకాంబర రావు (32) మద్యానికి బానిసై పనిపాటు లేకుండా తిరుగుతున్నాడని తండ్రి మందలించడంతో తండ్రి తాళ్ల లక్ష్మినారాయణ (60) ను హతమార్చ దంతో.. హత్య చేసిన కుమారుడుని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు మందస చేస్తున్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : స్థానిక ఎన్టీఆర్ భవనం, టిడిపి కార్యాల యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి వేడుకలు టీడీపీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి ఏఎంసీ అద్యక్షుడు బగాది శేషు, మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్ర సాద్ మాట్లాడుతూ దేశ రక్షణ, వ్యవసా యం, కార్మిక సంక్షేమం వంటి అనేక రంగా ల్లో పెద్ద ఎత్తున సేవలు అందించిన మహా నేత జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. వెనుకబడిన వర్గాలు కోసం పోరాటం చేసిన ధార్మికుడని, బాబు జగ్జీవన్‌రామ్, కూటమి ప్రభుత్వం కూడా దళితుల సాధికార కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుంద న్నారు. ఆయన అశయాలు నేటి తరానికి మార్గదర్శకమన్నారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతకి తన జీవితాన్నే అంకితం చేసిన మహానేత అని ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యాక్షుడు గొండు లక్ష్మణరావు, దేశం నేతలు మామిడి రాము, మట్ట పురుషోత్తం, మెండ దమయంతి, తదితరులు పాల్గొన్నారు.

## తోటలు దగ్ధం... ఆకతాయిల పనే అంటున్న స్థానికులు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ పరిధిలో స్థానిక వంశధార విద్యసంస్థల పక్కన ఉన్న సుమారు 6 ఎకరాల జీడి, మామిడి, టేకు తోటలు ఆదివారం దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు పలువురు ఆకతాయిలు ఈ తోటలకు వచ్చి ప్రతి రోజులు పేకాట, మద్యం సేవించటం జర ఎగుతుందని, అందులో భాగంగా ఈ రోజు కూడా మద్యం సేవించి సిగరెట్లు తాగి పడేసి వెళ్ళిపోతుంటారని తరువాత తోటలో ఉన్న ఆకులకు అంటుకొని మంటలు వ్యాప్తి చెందాయని తోటలు కాలుతూ పాఠశాల సమీపంలోకి వచ్చే సరికి పాఠశాల సిబ్బంది చూసి పాఠశాలలో ఉన్న మోటార్ సహాయంతో అగ్నిమంటలను ఆపి ఆదుపులోకి తీసుకువచ్చారు. పాఠశాల యజమాని చింతాడ అనురుద్రుడు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక ఎస్సై పిఆర్.రెడ్డి తన సిబ్బందితో వచ్చే సరికి మంటలు ఆదుపులోకి రావడంతో తోటలను పరిశీలించారు. కాగా సంఘటన స్థలానికి స్థానిక వీఆర్వో రంగస్వామి చేరుకొని దగ్ధమైన తోటలను పరిశీలించారు. కోటబొమ్మాళికి చెందిన చింతాడ అనురుద్రుడు, టి.కృష్ణారావు, బోయిన సాయి, మణిపాత్రుని భాను, బాబులు, రవి, భాగవాన్లుకు చెందిన సుమారు 6 ఎకరాల తోటలు దగ్ధమయ్యాయని అయితే అస్తినష్టం ఇప్పుడే అంచన వేయలేమని ఆయన తెలిపారు.

## పాప్‌కార్న్ మొక్కజొన్నతో రైతులకు అధిక లాభం



పాతపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : సంప్రదాయ పంటల కంటే భిన్నంగా వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపితే మంచి లాభాలు పొందవచ్చని పాతపట్నం మండలం తీమర గ్రామానికి చెందిన ఆదర్శ రైతు బెండి రామారావు నిరూపించారు. గౌర్మే పాప్‌కార్న్‌కా లిమిటెడ్ (ఏలూరు) సహకారంతో ఆయన మూడు ఎకరాల్లో ప్రయోగాత్మకంగా సాగు చేసిన పాప్‌కార్న్ మొక్కజొన్న ఆశాజనకమైన దిగుబడిని అందిస్తోందని తెలిపారు. సాధారణ మొక్కజొన్న పంటకు 125130 రోజులు పడితే, ఈ పాప్‌కార్న్ రకం కేవలం 105110 రోజుల్లోనే పూర్తవుతుందన్నారు. గింజలను నూర్పిడి చేసి ఎండబెట్టే అవసరం లేకుండా 30 తేమ ఉండగానే కంపెనీ నేరుగా కండెలతో సహా కొనుగోలు చేస్తుందని, దీనివల్ల ఎకరాకు సుమారు 4 వేలు నుండి 5 వేలు వరకు ఖర్చు మిగులుతుందని, మార్కెట్ హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా క్వింటాలుకు 2,200 రూపాయలు చొప్పున కంపెనీ ముందుగానే ఒప్పందం చేసుకుందని, కంపెనీ ప్రతినిధులే పొలం వద్దకు వచ్చి సొంత ఖర్చులతో పంటను లారీలలో తీసుకెళ్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కొర్ను సింహాచలం మాట్లాడుతూ పాప్‌కార్న్ సాగులో నీటి మరియు ఎరువుల యాజమాన్యంపై శ్రద్ధ వహిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ముఖ్యంగా జీరో టిల్లేజ్ (కనీస దుక్కి) పద్ధతిలో విత్తుకోవడం వల్ల సాగు ఖర్చు మరింత తగ్గుతుందని సూచించారు. గౌర్మే పాప్‌కార్న్‌కా జనరల్ మేనేజర్ బి.విశ్వనాథం ఈ సాగు విశేషాలను వివరిస్తూ జిల్లావ్యాప్తంగా ఈ రబీ సీజన్‌లో సుమారు 2 వేల ఎకరాల్లో ఈ పంటను సాగు చేస్తున్నారని, కంపెనీ ద్వారా విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా, ఎరువులు మరియు పురుగు మందులను అరువు పద్ధతిలో అందిస్తున్నామని తెలిపారు. పంటకాలంలో మొదటి 50 రోజులు అత్యంత కీలకమని, ప్రతి వారం క్షేత్రస్థాయిలో నిపుణులు తనిఖీ చేసి రైతులకు సలహాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. నవంబర్,డిసెంబర్ నెలల్లో విత్తే ఈ పంట ద్వారా ఎకరాకు 35 నుండి 40 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చని అంచనా వేస్తున్నామని, తక్కువ పెట్టుబడితో ఖచ్చితమైన లాభం పొందాలనుకునే రైతులకు పాప్‌కార్న్ సాగు ఒక చక్కని ప్రత్యామ్నాయంగా కనిపిస్తోందని ఆయన వివరించారు.

## మహానేత బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



పాతపట్నం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: మహా నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని కోర్టు కూడలి వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన చూపిన దారి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అలాగే దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేతల జయంతులను జరుపుకోవడం ద్వారా వారి ఆశయాలను యువతకు చేరవేయడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆయన స్ఫూర్తితో సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

## పిడుగుపడి ఇద్దరు చనిపోవడం బాధాకరం : అచ్చెన్న

### బాధిత కుటుంబానికి రూ. నాలుగు లక్షలు చొప్పున పరిహారం ప్రకటన



కోటబొమ్మాళి, మందస, ఏప్రిల్ 5 : పలాస నియోజకవర్గం మందస మండలం పెద్దకేసుపురంలో పిడుగు పడిన విషాద ఘటనలో ఇద్దరు మృతి చెందడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన గాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబాలను ఆదుకునే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతి మృతుడి కుటుంబానికి రూ.4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను మంత్రి అధికా రులతో ఫోన్‌లో మాట్లాడి తెలుసుకున్నారు.అలాగే స్థానిక శాసన సభ్యురాలు గౌతు శిరీషతో ఫోన్‌లో మాట్లాడి, పరిస్థితులను సమీక్షించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందించా ల్సిందిగా అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. పిడుగులు, ఉరుములు వంటి పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులు బాధితుల నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు అవసరమైన సహాయం అందించాలని మంత్రి ఆదేశించారు.

# చెలి



## మొటిమల్ని తగ్గించే కలబంద ప్యాక్ !

చర్మానికి చల్లదనాన్ని అందించడమే కాదు.. ముఖంపై ఏర్పడిన మొటిమలు, మచ్చల్ని తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పచ్చు. అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తారు. ఈ కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్ ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం.. తీతిదీబీదీ రివీదీ కలబంద గుజ్జు మూడు టేబుల్స్పూన్లు పసుపు రెండు టేబుల్స్పూన్లు రోజ్ వాటర్ రెండు టేబుల్స్పూన్లు శెనగపిండి టేబుల్ స్పూన్ ప్యాక్ తయారీ: కలబంద గుజ్జు, పసుపు, రోజా వాటర్.. ఈ మూడింటినీ గ్రైండర్లో వేసి మిక్సీ పట్టుకోవాలి. ఆపై ఇందులో శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో ఇంకాస్త రోజ్వాటర్ లేదంటే శెనగపిండి వేసుకొని పేస్ట్ చేసుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని. 20 నిమిషాల పాటు ఉంచి.. ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.



## మిక్స్‌డ్ ఫ్రూట్ జ్యూస్

**కావలసినవి :** సీడ్‌లెస్ ద్రాక్ష-కప్పు, స్ట్రాబెర్రీస్-కప్పు, మామిపండ్లు-4, కమలాతొనలు-2 కప్పులు, కాబూలీ దానిమ్మ గింజలు-పావు కప్పు, పంచదార-కప్పు, నిమ్మరసం-2 చెంచాలు. **తయారీ :** ద్రాక్ష పండ్లను కడిగి, శుభ్రం చేయాలి. మామిడిపండ్లు చెక్కు తీసి, ముక్కలు కోయాలి. స్ట్రాబెర్రీస్ తొడిమెలు తీసేసి, సగానికి కోయాలి. కమలా తొనలు రసం తీసి, వడకట్టాలి. అనిననంఇనీ గ్రైండ్ చేసి, మందపాటి గిన్నెలో వేయాలి. అందులో రెండు కప్పుల నీళ్లు పోసి సన్న సెగ మీద ఉడికించాలి. అడుగంటకుండా మధ్యమధ్యలో కలియ తిప్పుతూ, అర గంట తర్వాత దించేయాలి. చల్లారాక పంచదార, నిమ్మరసం జతచేసి తడి లేని, గాలి చొరబడని సీసాలో పోసి, ఫ్రిజ్‌లో ఉంచాలి. ఒక వంతుకు మూడొంతులు నీళ్లు కలిపితే మిక్స్‌డ్ ఫ్రైట్ జ్యూస్ వహ్వా అనిపిస్తుంది. ★

## వేసవిలో పాపాయి జాగ్రత్త!

చెమట నుంచి... ఈ కాలంలో వేధించే ఆరోగ్య సమస్యలలో అతి ప్రధానమైంది. చెమటవల్ల పిల్లల్లో చెమటకాయలు, దద్దుర్లు.. వంటి చర్మ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మెడ చంకల కింది భాగంలో చెమట పేరుకుపోవడం వల్ల ఆ ప్రాంతాల్లో ఈ సమస్యలు ఎక్కువగా వచ్చేవి అవకాశం ఉంటుంది. కాబట్టి స్నానం చేయాలంటే ఆయా బాగాల్లో మరింత శుభ్రంగా కడగడం ముఖ్యం. ఆ తర్వాత మెత్తని కాటన్ వస్త్రంతో పొడిగా తుడవడం మర్చిపోకూడదు. లేదంటే ఆ గుడ్డలో తడి అలాగే ఉండిపోయి, చర్మ సంబంధిత ఫెక్షన్లకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి.



**వదులుగా...** బుజ్జాయిలకు ఎండాకాలంలో వదులుగా ఉంటే మెత్తని కాటన్ దుస్తులు వేయడం మంచిది. ఎందుకంటే ఇవి చర్మం నుంచి వెలువడే చెమటను సులభంగా పీల్చుకోవడంతో పాటు చర్మానికి గాలి తగిలేలా చేస్తుంది. నుండి చెమటకాయలు రాకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే పాపాయిని బయటికి తీసుకెళ్లినప్పుడు తలకి టోపీ, చేతులు, కాళ్లు కావరయ్యేలా ఉంటే పొడవటి కాటన్ దుస్తులను వేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**నిర్ణీత సమయాల్లో..** వేసవిలో ఎన్ని నీళ్లు తాగినా దాహమేస్తుంటుంది. పిల్లలకు కూడా అంతే ఆర్నెళ్ల లోపు వయసున్న పిల్లలు తల్లిపాలపై ఆధారపడతారు కాబట్టి ప్రత్యేకంగా నీళ్లు తాగించాల్సిన పనిలేదు. అయితే పిల్లలకు సరిపడినన్ని పాలు పట్టడం మాత్రం మర్చిపోవద్దు. నిర్ణీత సమయానికి అనుగుణంగా పాపాయికి పాలివ్వాలి. సూర్యుడు మాగ్ 12.4 చల్లటి ప్రదేశంలో.. మరీ వేడిగా పిల్లలను ఉంచే ప్రదేశం.. మరీ చల్లగా కాకుండా చూసుకోవడం మంచిది. ఎందుకంటే ఈ రెండిట్లో దేనికీ పిల్లలు తట్టుకోలేరు. కాబట్టి ఇంట్లోని వేడి గాలి బయటికి పోయేలా సాయంత్రం పూట కాసేపు కిటికీలు, తలుపులు తెరచి ఉంచడం మంచిది. ఒకవేళ ఏసీ ఉంటే 24 నుంచి 26 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రత ఉండాలంటున్నారు నిపుణులు ▫

## మట్టితో మమేకమై రైతులకు చేయూత..



ప్రతిభా తివారీని భోపాల్. ఆమె గణితంలో పీజీ పూర్తి చేసి కొన్నాళ్లు హైస్కూల్ టీచర్ గానూ పని చేశారు. అయితే, వ్యవసాయ కుటుంబంలోకి కోడలిగా వెళ్లాక ప్రతిభ ఆలోచనలు మారాయి. కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, మట్టితో మమేకమై రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో 2016లో తన ఉద్యోగాన్ని వదిలేశారు. వ్యవసాయంపై అవగాహన పెంచుకోవడానికి డిప్లొమాలు, ప్రత్యేక శిక్షణలు పొంది అగ్రిప్రెన్యూర్గా మారారు.

**రైతులకు ఉపాధి:** రైతు నమ్మకమే పునాదిగా మొదలైంది భూమిళ ఆర్గానిక్స్, రైతులు రసాయన ఔషధాల నుంచి సేంద్రియ సాగు మళ్లడం అంత సులభం కాదు దిగుబడి తగ్గనే భయం, మార్కెట్ సదుపాయం లేకపోవడం వంటి సవాళ్లను ప్రతిభ గమ నించారు. అందుకే ఆమె ఒక వినూత్న పద్ధతిని అనుసరించారు. ఏదైనా కొత్త పద్ధతిని రైతులకు చెప్పే ముందు, తన పొలంలో ప్రయోగాత్మకంగా సాగు చేసి చూపించేవారు. జై బ్యాక్‌పాలసీ... అంటే, రైతులు పండించిన పంటను తామే తిరిగి కొనుగోలు చేసినట్లు భరోసా ఇవ్వడం ద్వారా వారిలో ధైర్యాన్ని నింపారు. ఒకే రకమైన పంట కాకుండా, అంతర పంటలు, వివిధ రకాల సాగు చేసేలా శిక్షణ ఇచ్చారు. అంతేకాదు, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం సేంద్రియ సాగుకు అవసరమైన పదార్థాలు, పురుగు మందుల కోసం రైతులు ఇబ్బంది పడకుండా ఒక బయో రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు ప్రతిభ ఇక్కడ జీవా మృతం, వర్మీ కంపోస్ట్, బయో పెస్టిసైడ్‌లు తయారుచేస్తారు.



**వెయ్యిమంది రుచి చూసి...** తృణధాన్యాలైన కొర్రలు, సామలు, రాగుల వంటి వాటిని ఉపయోగించి ఐస్క్రీమ్ తయారు చేయడం సాహసమే కానీ, ఆధునిక ఆహార పదార్థాలతో కూడిన రుచికరమైన డెజర్ట్‌ను అందించాలనే లక్ష్యంతోనే ఈ ప్రయోగం చేశాఖి అని ప్రతిభ మూడు సంవత్సరాల క్రితం రూ.6 లక్షల పెట్టుబడితో ఆమె తన వ్యాపార ప్రయాణాన్ని పొందింది. వెయ్యి మందికి రుచి చూపించి, వారి ఫీడ్బ్యాక్ తీసుకున్నారు. ఆ సూచనల ప్రకారం మార్పులూ, చేర్పులూ చేశాకే మార్కెట్లోకి విడుదల చేశారు. ప్రస్తుతం ప్రతిభ తమ సంస్థలో 28 రకాల చిరుధాన్యాల ఉత్పత్తులను తయారుచేస్తున్నారు. వాటిల్లో మిల్లెట్ ఐస్క్రీమే అత్యంత ప్రజాదరణ పొందిన ఉత్పత్తిగా నిలిచింది. ఇందులో హానికర రసాయనాలు ఉండవు. సహజ ఫ్లేవర్లను మాత్రమే ఉపయోగించ డం వల్ల పిల్లలూ తినొచ్చని చెబుతారామె.

**వారి ప్రశంసలూ అందుకుని...** ప్రస్తుతం మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో సుమారు 1600 మంది ఒప్పంద రైతులు, 300 మంది సర్టిఫైడ్ సేంద్రియ రైతులు ప్రతిభ నెట్వర్క్ ఉన్నారు. తాము తయారు చేసే వస్తువుల తయారీకి అవసరమైన చిరుధాన్యాలను వీరి నుంచే సేకరిస్తారామె. దీని ద్వారా దాదాపు 20 మందికి ప్రత్యక్షంగా అందించారు. అంతేకాదు. త్వరలో చింద్వారాలో ఒక భారీ ప్రాసెసింగ్ ప్లాంటు ఏర్పాటుచేయను న్నారట. ప్రతిభ తయారు చేసిన ఈ మిల్లెట్ ఐస్క్రీమ్ సామాన్యులనే కాకుండా ప్రముఖులనూ మెప్పిస్తోంది. మధ్యప్రదేశ్ బెస్ట్ అగ్రిప్రెన్యూర్ అవార్డుని అందుకోవడమే కాదు.. ఆమె రూపొందించిన మిల్లెట్ ఐస్క్రీమ్ జి20 సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ▫

## కుంతిని శపించిన ధర్మరాజు

**కురుక్షేత్ర సంగ్రామం ముగిసింది. యుద్ధంలో మరణించిన** వీరులకు దహన సంస్కారాలు చేయిస్తున్నాడు ధర్మరాజు. అంతలో కుంతీదేవి వచ్చి అలవికాని పరాక్రమవంతుడైన కర్ణుడు, రాధేయుడు కాదు. నా కుమారుడే. సూర్య వరప్రసాదం వలన జన్మించిన ఆ మహానుభావుడికి కూడా తిలోదకాలివ్వు అంది. ఆ మాటలకు తల్లడిల్లిపోయాడు ధర్మరాజు. కర్ణుడు మా సోదరుడేనన్న విషయం ముందే తెలుసుంటే, కౌరవ సైన్యం వ్యాకులం చెందకుండా నడుచుకునేవాళ్లం. ఇంత జననష్టం వాటిల్లేది కాదు అని దుఃఖిస్తూ వణుకుతున్నన స్వరంతో గోత్ర నామాదులు చెబుతూ కర్ణుడికి తిలోదకాలు అర్పించాడు. తన అన్నని చేజేతులా చంపుకున్నామని కుమిలిపోయాడు ధర్మరాజు. కర్ణుడు మా సోదరుడే నన్న విషయం ముందే తెలిసుంటే, కౌరవ సైన్యం వ్యాకులం చెందకుండా నడుచుకునేవాళ్లం. ఇంత జననష్టం వాటిల్లేది కాదు అని దుఃఖిస్తూ వణుకుతున్న స్వరంతో గోత్ర నామాదులు చెబుతూ కర్ణుడికి తిలోదకాలు అర్పించాడు. తన అన్నని చేజేతులా చంపుకున్నామని కుమిలిపోయాడు ధర్మరాజు. అది చూసిన కుంతి నాయనా! ఈ జన్మ రహస్యాన్ని కర్ణుడికి చెప్పి నీ వైపు చేరమన్నాను. ఆ సమయంలో సూర్యభగవానుడు కూడా పుత్రుడి క్షేమాన్ని ఆలోచించి నేనే చెప్పింది నిజమేనన్నాడు. అయినా కూడా తాను దుర్యోధనుణ్ణి ఆశ్రయించానని, అతణ్ణి వదిలి రానని నిక్కచ్చిగా చెప్పిన కర్ణుడి గురించి నువ్వు బాధపడకు అని ఓదార్చింది. తల్లి మాటలను ధర్మరాజు ఏవగించుకున్నాడు. ఇకపై స్త్రీలందరూ రహస్యాన్ని దాచుకునే శక్తిని కోల్పోవుదురుగాక! అని శపించాడు. ఆ శాపం వల్లే స్త్రీలు రహస్యాలను దాచుకోలేరు. వారి నోళ్లలో నువ్వు గింజైనా నానదు అన్న నానుడి వచ్చింది. ▫



## మండే ఎండల్లో ..

**ఎండల్లో బయటకు వెళ్లి వచ్చిన తర్వాత వేడి నుంచి ఉపశమనం పొందడానికి కొంతమంది ఐస్‌క్యూబ్‌తో చర్మంపై రుద్దుకుంటూ ఉంటారు.** అయితే దీనివల్ల కలిగే ఫలితం తాత్కాలికంగా ఉంటుంది. ఈ ఐస్‌క్యూబ్స్‌కు మరిన్ని సహజ సిద్ధమైన పదార్థాలను జత చేస్తే అద్భుతమైన ఫలితాలు, దీర్ఘకాలపు ప్రయోజనాలు కలిగే అవకాశాలున్నా యంటున్నారు సౌందర్య నిపుణులు.



**పాలతో..** పాలు చర్మానికి అవసరమైన తేమను అందించి యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. అంతేకాదు.. మండే వేసవిలో చర్మానికి ఉపశమనం కలిగించడానికి కూడా బాగా ఉపకరిస్తాయి. దీని కోసం ఐస్ ట్రేలో పచ్చిపాలు పోసి ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. ఇవి క్యూబ్స్‌గా మారిన తర్వాత బయటకు వెళ్లి వచ్చిన వెంటనే ఒక మిల్క్ క్యూబ్‌తో చర్మంపై రుద్దుకొని చూడండి. చర్మానికి చల్లదనంతోపాటు, తగినంత తేమ కూడా అంది తాజాగా కనిపిస్తుంది. కావాలనుకొంటే రోజూ రాత్రి పడుకొనే ముందు ఒక మిల్క్ క్యూబ్‌తో చర్మంపై మృదువుగా రుద్దుకొని మరుసటి రోజు ఉదయాన్నే చల్లని నీటితో శుభ్రం చేసుకోండి చర్మం యవ్వనంగా, తాజాగా మారుతుంది. ▫

## పచ్చని మొక్కకు చల్లని నీడ..

**వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఇంటి తోటను సిద్ధం చేసుకోవాలి. అసలే రానున్నదంతా వేసవి కాలం. వేడి గాలుల నుంచి మొక్కల్ని ఎలా కాపాడుకోవాలంటే..**

- నేల తేమను కోల్పోకుండా మొక్కల చుట్టూ గడ్డి, కొబ్బరిపొట్టు వంటి మల్చ్‌ను మందపాటి పొరలా ఏర్పాటు చేయాలి. ఇది మట్టిలో తేమను నిలిపి ఉంచి వాడిపోనివ్వకుండా చేస్తుంది. కలుపు మొక్కలనూ పెరగనివ్వదు. మల్చింగ్ గట్టిపడిన ప్రతిసారీ గుల్లచేసి కొద్ది కొత్తది వేస్తూ ఉండాలి.
- మొక్క ఆరోగ్యంగా పెరగడానికి ఎండ ఎంత అవసరమో, అవసరానికి మించి ఎండ కూడా అంతే హానికరం. అందువల్ల ఎండ తీవ్రత నుంచి మొక్కలను రక్షించాలి. వీలైతే ఇంటి తోట చుట్టూ గ్రీన్‌షేడ్ నెట్ వేస్తే సరి. లేదంటే గాలీ వెలుతురూ అందేలా కాస్త ఎత్తులో ఆకుల పందిరి వేసినా మేలే.



- గాలి ప్రసరణను మెరుగుపర్చడానికి, శిలీంధ్ర వ్యాధులను నివారించడానికీ ఫ్రైనింగ్ చాలా అవసరం. ఎండిన, చనిపోయిన కొమ్మలను తొలగించడం వల్ల కొత్తచిగుళ్లు వస్తాయి. వేడి గాలులకు మట్టి త్వరగా పొడిబారు తుంది. నీరు వేళ్ల చివరి వరకు తడిచేలా రోజూ రెండుసార్లు అందించాలి.
- . ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా. అప్పుడప్పుడు చీడపీడలు వేధిస్తుంటాయి. ఇలాంటప్పుడు వేపనూనె, వెల్లుల్లి రెబ్బలను దంచి నీటిలో కలపాలి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా ఉంచి మరుసటి రోజు ఉదయం వడకట్టి మొక్కలపై స్ప్రే చేయాలి. వెల్లుల్లికి నరకిమికీటకాలతో పోరాడే గుణాలు ఉన్నందున త్వరగా తెగుళ్లను అరికడుతుంది. ▫

---



చూస్తే ఒకటే నిజం..

## చూడకపోతే వంద అనుమానాలు!

వినూత్న శీర్షికతో వస్తున్న 'గేదెల రాజు' ఈ నెల 17న గ్రాండ్ రిలీజ్ కానుంది. బహుముఖ ప్రజ్ఞాశాలి, సంగీత దర్శకుడు రఘు కుంచె టైటిల్ రోల్‌లో నటించిన చిత్రానికి చైతన్య మోటూరి దర్శకత్వం వహిస్తుండగా, వాణి రవికుమార్ మోటూరి సమర్పిస్తున్నారు. ఇటీవల జర్నలిస్టుల చేతుల మీదుగా ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాకు పెట్టిన క్యాప్షన్ 'చూస్తే ఒకటే నిజం, చూడకపోతే వంద అనుమానాల్లు అనేది అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ క్యాప్షన్‌లోనే కథా సారం మొత్తం దాగి ఉందని దర్శకుడు చైతన్య తెలిపారు. కాకినాడ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో రఘు కుంచె తన నట విశ్వరూపాన్ని చూపించబోతున్నారని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. రవి ఆనంద్ చిన్నిబిల్లి, రామచంద్రం, శ్రావ్య, వికాశ్, మోనిక తదితరులు కీలక పాత్రలు పోషించారు. రఘు కుంచెతో కలిసి నటించడం ఒక గొప్ప అనుభవమని, ట్రైలర్ కంటే సినిమా ఇంకా అద్భుతంగా ఉంటుందని నటీమణులు శ్రావ్య, మోనిక పేర్కొన్నారు. ఈ సినిమాకు దాదాపు అందరూ కాకినాడ వాసులే పనిచేయడం విశేషం. రఘు కుంచె సంగీతంతో పాటు తన నటనతో కూడా ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తారని చిత్ర బృందం నమ్మకంగా ఉంది. సినిమాపై ఉన్న పూర్తి కాన్ఫిడెన్స్‌తో చిత్ర యూనిట్ గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.

## ఒక ద్రోహం వల్ల క్రైం ప్రపంచంలోకి ..

అడివి శేష్ హీరోగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించిన పాన్ ఇండియా చిత్రం 'డెకాయిట్'. కొత్త దర్శకుడు షానీల్ డియో తెరకెక్కించిన ఈ సినిమా ట్రైలర్ తాజాగా విడుదలై ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచింది. ప్రేమ, ద్రోహం, సర్వైవల్ నేపథ్యంలో సాగే ఈ ఇంటెన్స్ యాక్షన్ డ్రామా ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. హరి (అడివి శేష్), జూలియెట్ (మృణాల్ ఠాకూర్) మధ్య ఉండే గాఢమైన బంధం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఒక ద్రోహం వల్ల హరి జైలుకు వెళ్లాల్సి రావడం, ఆ తర్వాత పరారీలో ఉండి క్రైమ్ ప్రపంచంలోకి అడుగుపెట్టడం వంటి అంశాలతో కథ ఆసక్తికరంగా సాగుతుంది. తన అనారోగ్యంతో ఉన్న కుమార్తె ప్రాణాలను కాపాడటం కోసం జూలియెట్ చేసే పోరాటం ఇందులో ప్రధాన ఆకర్షణగా నిల వనుంది.



**ఎన్ని మంచి సినిమాలు చేశామన్నదే ముఖ్యం**

ట్రైలర్ లాంచ్ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అడివి శేష్ మాట్లాడుతూ ఎన్ని సినిమాలు చేశామన్నది కాకుండా, ఎన్ని మంచి సినిమాలు చేశామన్నదే ముఖ్యం. డెకాయిట్ కోసం ప్రాణం పెట్టి పని చేశాం అన్నారు. ఇందులో తను చేసిన సరస్వతి పాత్ర కెరీర్‌లో గుర్తుండిపోతుందని, తెలుగు ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమే తన బలమని మృణాల్ ఠాకూర్ పేర్కొంది. అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ ఈ సినిమాలో తన పాత్ర చాలా భిన్నంగా ఉంటుందని, ఇలాంటి క్యారెక్టర్‌లో ఇంతవరకు కనిపించలేదని తెలిపారు. కథకు అవసరమైన ప్రతిదాన్ని సమకూర్చి గ్రాండ్‌గా నిర్మించామని నిర్మాత సుప్రియ యార్లగడ్డ చెప్పుకొచ్చారు. మహేష్ బాబు, ఎన్టీఆర్ ట్రైలర్‌ను షేర్ చేయడం ఆనందంగా ఉందన్నారు. సునీల్ మాట్లాడుతూ అడివి శేష్ జెన్యూన్‌గా సినిమాలు చేస్తారు. అనురాగ్ కశ్యప్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. డెకాయిట్ ఒక మంచి లవ్ స్టోరీతో కూడిన యాక్షన్ ఫిల్మ్. ఈ సినిమా చేయడం ఒక అద్భుతమైన అనుభవం అని దర్శకుడు షానీల్ పేర్కొన్నారు. ధనుష్ భాస్కర్ సినిమాటోగ్రఫీ సినిమాకు రా మరియు స్టైలిష్ లుక్‌ను ఇవ్వగా, జ్రాని అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సస్పెన్స్‌ను పెంచుతోంది. అడివి శేష్ ఈ చిత్రానికి కథా రచనలో కూడా భాగం కావడం విశేషం. మలయాళ టెక్నికల్ కోర్ సపోర్ట్ ఉన్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించబోతోంది.

# తెర

## నిజమేనా.. నే విన్నది నిజమేనా!

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తన సొంత బ్యానర్ కేఏ ప్రొడక్షన్స్ పై సుమైర స్టూడియోస్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. తేజ వేల్పుచర్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమా ద్వారా సాయి తేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్లుగా.. వి. మునిరాజు దర్శకుడిగా తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం నుండి ఆదివారం నిజమేనా అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటను వంశీ కాంత్ రేఖన ఎంతో ఎమోషనల్ ఫీల్‌తో కంపోజ్ చేశారు. సనరే రాసిన మనసును హత్తుకునే సాహిత్యాన్ని యువ గాయని జయశ్రీ పల్లెం తన గాత్రంతో ప్రాణం పోశారు. 'నిజమేనా నిజమేనా నువ్వన్నది నిజమేనా.. కను తెరిచి నీ ముందే కలనే కన్నాన్నా అంటూ సాగే ఈ పాట ప్రతి క్షణం ఒక అను భూతిని కలిగిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈనెల 17న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.



## 'విచిత్ర'ంగా ఉంటుంది

సిస్ ఫిలిమ్స్ బ్యానర్ పై సైఫైద్దీన్ మాలిక్ దర్శకుడిగా నిర్మాత గా రూపొందించిన 'విచిత్ర సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ దర్శకుల సంఘం అధ్యక్షులు వి.ఎన్ ఆదిత్య చేతుల మీదుగా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా దర్శకుడు మరియు నిర్మాత సైఫైద్దీన్ మాలిక్ మాట్లాడుతూ .. మా విచిత్ర సినీమా చాలా బాగా వచ్చింది..వచ్చే నెల ప్రేక్షకుల ముందుకు వస్తుంది..మీ అందరి సపోర్ట్ కావాలని కోరారు.

ప్రముఖ దర్శకులు వి.ఎవన్ ఆదిత్య మాట్లాడుతూ.. విచిత్ర సినిమా టైటిల్ చాలా ఇంట్రెస్టిగా ఉంది..ఇంతకు ముందే ట్రయిలర్ చూసాను చాలా బాగుంది..ధనుంజయ్ రావ్ ఇలపండ లాంటి టెక్నీషియన్ పెట్టుకొని అద్భుతంగా తెరకెక్కించారు.. కడలి రాంబాబు పబ్లిసిటీ ద్వారా ప్రేక్షకులకు దగ్గర అవుతుంది.. తప్పకుండా విచిత్ర పెద్ద హిట్ అవుతోంది.. ఆల్ థ బెస్ట్ టీమ్ తెలిపారు.




**ప్రతి తల్లి గుండెకు హత్తుకునేల..**

కో డైరెక్టర్ ధనుంజయ్ రావ్ ఇలపండ మాట్లాడుతూ...విచిత్ర సినిమా చాలా కొత్తగా ఉంటుంది.. ప్రతి తల్లి గుండెకు హత్తుకునేల ఉంటుంది.. సెన్సర్ మెంబెర్స్ కూడా సినిమాని మెచ్చుకున్నారు, మే 22 రిలీజ్ అవుతుంది..ప్రేక్షకుల దీవెనలు , మీడియా సపోర్ట్ కావాలని కోరారు. నటీనటులు జ్యోతి అపూర్వజ్, రవి, శ్రేయ తివారి, బేబీ శ్రీ హర్షిణి, రవి ప్రకాష్, సూర్య, ఛత్రపతికి శేఖర్, జబర్దస్త్ ఉద్ధండులు అప్పారావు, త్రినాథ్, సత్తిపండు, బాబీ తదితరులు అద్భుతంగా నటించారు.



## టాలీవుడ్‌లో మలయాళ మెరుపులు..

పస్తుతం టాలీవుడ్‌లో మలయాళ చిత్రనిర్మాతల హవా నడుస్తోంది. మలయాళ సినిమాల సహజత్వం, సాంకేతిక నైపుణ్యం తెలుగు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటికే బాసిల్ జోసెఫ్, అల్లు అర్జున్‌తో మరియు దిన్‌జీత్ అయ్యతన్, ప్రభాస్‌తో ప్రాజెక్టులు ప్లాన్ చేస్తుండగా, తాజాగా మరో ఆసక్తికరమైన సైకలాజికల్ థ్రిల్లర్ 'డోంట్ స్లీప్' తెలుగులో సిద్ధమవుతోంది. మమ్ముట్టి నటించిన 'స్ట్రీట్ లైట్స్' చిత్ర దర్శకుడు, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ షామ్‌దత్ ఈ చిత్రంతో తెలుగులో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. 'చౌర్య పాఠం' ఫేమ్ ఇంద్ర రామ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని వి డ్రీమ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై వి. చూడామణి నిర్మిస్తున్నారు. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఈ చిత్ర టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ది లాంగర్ యూ స్లీప్, ది క్లోజర్ హి గెట్స్' అనే ఉత్కంఠభరితమైన ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది. పోస్టర్‌లో రవీంద్ర విజయ్ తుపాకీతో మంచు పర్వతాల వెంబడి హీరోను వెంబడించడం, హీరో ఇంద్ర రామ్ నుదుటిపై గాయంతో కళ్ళు మూసుకుని ఉండటం వంటి అంశాలు కథలోని థ్రిల్లింగ్‌ను ప్రతిబింబిస్తున్నాయి. బలమైన సాంకేతిక బృందంఈ చిత్రానికి అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. 'పుష్ప' ఫేమ్ మోనికారామకృష్ణ.సంగీతం: గోకుల్ హర్షన్.ఎడిటింగ్: స్టేట్ అవార్డు గ్రహీత మనోజ్.కథ: సజీర్ మరియు లూనా (గతంలో ఆర్‌డిఎక్స్, ఐయామ్ గేమ్ చిత్రాలకు పనిచేశారు).మలయాళ సినిమాల లోతును, తెలుగు సినిమాల స్కేల్‌ను కలగలిపి రూపొందుతున్న ఈ యూనిక్ సైకలాజికల్ థ్రిల్లర్ త్వరలోనే థియేటర్లలో విడుదల కానుంది.

## సందడిగా ఆస్మాన్ షురూ..



శ్రీ క్లీంకార సెల్యూలాయిడ్స్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్ వన్‌గా ఆస్మాన్ చిత్రం ఘనంగా ప్రారంభమైంది. మేఘాంశ్ శ్రీహరి హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి రామ్ నందన్ దర్శకత్వం వహిస్తున్నారు. కొండారు వెంకటేష్, శ్రీకాంత్ మన్నెం ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమానికి టాలీవుడ్ ప్రముఖులు సాయి దుర్గ తేజ్, సందీప్ కిషన్, విశ్వక్ సేన్, నిహారిక కొణిదెల, రోషన్ కనకాల, తిరువీర్, నార్నే నితిన్, రామ్ తాళ్లూరి తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

## ఆసక్తిని పెంచుత్ను వేగ లీల..

టాలీవుడ్‌లో మరో వినూత్న ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న వేగ లీల చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. పోస్టర్ డిజైన్, కలర్ టోన్, టైటిల్ స్టైలింగ్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగిస్తున్నాయి. ఘంటసాల నాగ విశ్వనాథ్ ఈ చిత్రానికి కథ అందించి దర్శకత్వం వహిస్తున్నారు. స్నాష్ కలర్ మీడియా ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై, శ్రీ లక్ష్మి మణికర్ణిక ప్రొడక్షన్స్, జశ్రీత ప్రొడక్షన్స్, రితికా ఫిలిమ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నాయి. ఈ సినిమాను ఆగష్టు నెలలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



## బలిజిపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



బలిజిపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : మిర్తివలస నుండి అరసాడ వరకు బి టి రోడ్డు పనులు సుమారు రెండు కోట్ల 40 లక్ష రూపాయలు అంచనా వ్యయం తో రోడ్ నిర్మాణ పనులను శంకుస్థాపన చేయుటకు ఆదివారం రాష్ట్ర రోడ్ల భవన శాఖామాత్యులు బీసీ జనార్దన్ రెడ్డి, పార్వతీపురం నియోజకవర్గ శాసనస భ్యులు బోనాల విజయ్ చంద్ర చేతులమీదుగా మిర్తివలస జంక్షన్ వద్ద శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. మరల మిర్తివలస వలస నుండి బలిజిపేట మీదుగా చిలకలపల్లిలో చిలకలపల్లి నుండి నారాయణపురం వరకు నిర్మించిన బీటీ రోడ్డు సుమారు అంచనా విలువ ఒక కోటి 50 లక్షలు రూపాయల వ్యయంతో నిర్మించిన బిటి రోడ్డు ను ప్రారంభోత్సవం వీరిద్దరి చేతుల మీదుగా నిర్వహించారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వం కానీ మాటలు చెప్పే ప్రభుత్వం కాదు అని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు కే కాంతిమతి రాధాకృష్ణ అప్పాజీరావు రామ్మోహన్ రావు మరియు ఆరుకు పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులు బురాడ రామ్మోహన్ నాయుడు మండల పెద్ద పాప నాయుడు పెదంకలాం కాలువ ఛైర్మన్ సంభాన గౌరీశ్వరరావు రెడ్డి సత్యనారాయణ గుల్ల బాబ్జి గుల్ల సింహాచలం నాయుడు మరిసర్ల చిన్నం నాయుడు గులుపల్లి మురళి బోగ రామారావు వివిధ గ్రామాల నుండి వచ్చిన తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు జనసేన కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీనివాస కన్స్ట్రక్షన్ గుత్తేదారుడు సంబంగి వేణు గోపాల్ నాయుడు పాల్గొన్నారు.

## పారాది వంతెనకు అదనపు నిధులు మంజూరు చేయండి : ఎమ్మెల్యే



బొబ్బిలి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : బొబ్బిలి మండలం పారాది గ్రామం కు చెందిన వేగవతి నది వద్ద నిర్మిస్తున్న రోడ్డు వంతెనకు అదనపు నిధులు మంజూరు చేయాలని ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కు ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు వినతి పత్రం అందజేశారు. ఆదివారం పార్వతీపురం మన్యం జిల్లాలో పలు కార్యక్రమాలకు విచ్చేసిన ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ను బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కేకే రంగారావు మర్యాదపూర్వకంగా కలిసి పారాది గ్రామం వద్ద వేగవతిపై నిర్మిస్తున్న రోడ్డు బ్రిడ్జిలు ఆయన పరిచయం చేసి గుత్తేదారులు పనులు పై పలు సూచనలు చేసి ఎంత లోగా పూర్తవుతుందని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు. బుడ్డాచైర్మన్ నిర్మిస్తున్న టీ లక్ష్మి నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి బ్రిడ్జి నిర్మాణం పై స్థితిగతులను ఆయనకు తెలియజేశారు అదనపు నిధులు వస్తేగానీ ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాదని ఆయనకు విన్నవించారు. కార్యక్రమంలో అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ

రామభద్రపురం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : మండలం ఆరికతోట గ్రామంలో పరిశుద్ధ ఆలయం లో ఈస్టర్ పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది పాస్టర్ ఎస్ఐ సురేష్ అన్నారు. సర్వ దేశం అంతయు ప్రతి పరిశుద్ధ ఆలయం లో క్రైస్తవులందరు ఘనంగా ఆచరించిరి పరిశుద్ధ గ్రంథం లో నుండి యేసు ప్రభు మరణం జయించిన లెకణం లో సత్యని బోధించిరి క్రైస్తవులు అందరు వేకువ జామున సమాధులు సందర్శించారు అని చెప్పిరి, పరిశుద్ధ ఆలయంలో కీర్తనలు ఆలపించిరి, బైబిల్ వాఖ్యం ధ్యానించిరి ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించిరి అని చెప్పిరి.

## చర్చనీయాంశమైన విజిలెన్స్ తనిఖీలు

గరివిడి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : రైస్ మిల్లర్ల సంఘ జిల్లా అధ్యక్షుడు సొంత మండలం లోనే రైస్ మిల్లు పై విజిలెన్స్ తనిఖీలు జరగడం చర్చనీయాంశ మైంది. జిల్లా అధ్యక్షుడు సొంతూరు కి సమీప గ్రామంలో గల రామ తులసి రైస్ మిల్లు అక్రమాలు పై అందిన పిర్యాదు మేరకు రెండు రోజుల క్రితం జిల్లా విజిలెన్స్ అధికారి, పౌర సరఫరాల శాఖ డిప్యూటీ కలెక్టర్ అరుణ కుమారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంపై స్థానికంగా చర్చకు దారితీసింది. అధికార పార్టీ కి చెందిన వ్యక్తుల మిల్లు పైనే విజిలెన్స్ దాడులు జరిగే పరిస్థితి ఏర్పడటం పై ఆపార్టీ లోను, రైతుల్లోనూ చర్చ సాగినట్లు తెలుస్తోంది. రైతుల నుండి 270 టన్నుల ధాన్యంకొనుగోలు కి అనుమతులు పొందిన ఆ మిల్లు యజమాని ,ఆ మేరకు ధాన్యం సేకరించలేని స్థితిలో పి డి ఎస్ బియ్యం కొనుగోలు చేసి ఆ లోటుని అధిగమించే ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం సాగింది.అలాగే అక్రమంగా పి డి ఎస్ బియ్యం కొనుగోలు చేస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులకి అందిన పిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలు మేరకు విజిలెన్స్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఎటువంటి అక్రమాలు చోటు చేసుకోలేదని తనిఖీ అధికారులు వెల్లడించారు. అస్సలు పి డి ఎస్ బియ్యం కొనుగోలు చేయలేదని తేల్చేశారు. అక్రమ బియ్యం నిల్వలు లేవని వెల్లడించారు. నిప్పు లేనిదే పొగ రాదు అన్నట్లు ఈ మిల్లు లో ఎటువంటి అక్రమాలు జరగక పోతే రైతుల నుండి ఎందుకు పిర్యాదు లు అందుతాయి. అంత నిజాయితీగా మిల్లు యాజమాన్యం వ్యవహరిస్తే ఎందుకు ఆరోపణలు వెల్లువెత్తుతాయి. విజిలెన్స్ అధికారులు తనిఖీ సమాచారం ముందుగా సంబంధిత మిల్లు యాజమాన్యం కి అందిందా,లేక మిల్లు లో అక్రమాలు బయట పెట్టకుండా అధికారులు పై రాజకీయ వత్తిళ్ల వచ్చాయా అనే అనేక అనుమానాలు రైతుల నుండి వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా రైస్ మిల్లులు నడిపేది అంతా బడాబాబు లే ,రాజకీయ నేతలే ఆ మిల్లులు కి యజమానులుగా ఉన్నారన్నది జగద్విితం. ఈ స్థితిలో నేతల ఒత్తిళ్ళు,వారి పలుకుబడి రిఫరెన్స్ లు తో మిల్లుల్లో జరిగే అక్రమాలు బయటకు పొక్కకుండా జాగ్రత్త పడే అవకాశాలు లేకపోలేదని వాదనలు బాహాటంగా వినిపిస్తున్నాయి.ఎంతైనా ఇటువంటి తనిఖీ లు ఆయా మిల్లు యజమానులు కి అపకీర్తి మూట గట్టే అంశాలు గా నిలుస్తాయని చెప్పవచ్చు. వారు ప్రాతినిధ్యం వహించే పార్టీలకు కూడా మచ్చ మిగిల్చే సంఘటనలు గా నిలుస్తాయని పేర్కొన వచ్చు.

## మహిళ అదృశ్యం



చీపురుపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలో గల గుర్ల మండలం జమ్మూపేట వాసి ఖిగట్టు రవణమ్మఖి అనే మహిళ అదృశ్యం అయినట్లు ఆమె బంధువులు గుర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు.గుర్ల మండలం, జమ్మూపేట గ్రామానికి చెందిన గట్టు రవణమ్మ (01/04/2026) బుధవారం రోజున విజయనగరం పట్టణానికి చిన్న పని నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఆ రోజు నుంచి ఆమె ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.గత నాలుగు రోజులుగా బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద గాలించినప్పటికి ఆమె జాడ దొరకలేదు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతూ ప్రజల సహాయం కోసం వేడుకుంటున్నారు.ఆచూకీ తెలిస్తే సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 8897601192, 7780586790,ఎవరైనా ఈమెను చూసినా లేదా ఆమె గురించి ఏదైనా సమాచారం తెలిసినా వెంటనే పై నంబర్లకు ఫోన్ చేసి సహకరించవలసిందిగా కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు..

## వైసీపీ కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బలిజిపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : మండలం పెదపెంకి పంచాయతీ పెదబై రిపురంలో వైసిపి కుటుంబీకు లు పెంకి లక్ష్మూ ఇటీవల కాలంగా ఆనారోగ్యంతో బాధపడు తున్న విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆదివారం వారి నాయకులతో కలిసి లక్ష్ము ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని, తామంతా తోడుగా ఉన్నామని ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు పాలవ లస మురళీకృష్ణ జడ్పీటీసీ అలజంగి రవికుమార్, ఎంపీపీ గుడివాడ నాగమణి, నాయకులు తెలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు

రామభద్రపురం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు వంటి మోసాలు బారిన పడకుండా ఉండడానికి రిటైర్డ్ టీచర్లు/ ఎంప్లాయిస్ కు రాంబద్రపురం పోలీస్ స్టేషన్ లో అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ నో టార్గెట్ చేస్తూ సైబర్ మోసగాళ్లు మీ పేరు మీద పార్సులు ఉన్నదని అందులో డ్రగ్స్ ఉన్నాయని లేదా మీ ఆధార్ కార్డుతో పార్సెల్ బుక్ అయిందని ముంబై/ బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుంచి పోలీస్ అధికారులమని చెప్పి ఫోన్ చేస్తున్నామని నమ్మించి ఆన్లైన్లో మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నాము అని, మీ అకౌంట్ లో ఉన్న డబ్బులన్నీ కూడా తనిఖీ చేయాలి, తనిఖీ చేసి సదరు నగదు జెన్యూను ఆ , కాదా తెలుసుకోవాలని చెప్పి బాధితుల అకౌంట్ నుండి డబ్బులు సైబర్ నేరస్థుల అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయించుకుంటున్నట్లు, డిజిటల్ అరెస్టు అనేది చట్టంలో ఎక్కడా లేదని ఆన్లైన్లో అరెస్ట్ అనేది జరగదని టీచర్లకు రిటైర్డ్ ఎంప్లాయిస్ కు సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసాల గురించి వివరించడం జరిగింది. అవగాహన కార్యక్రమంలో రామభద్రపురం ఎస్ఐ ప్రసాదరావు మరియు బొబ్బిలి రూరల్ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## బాడంగి యువకుడికి అంతర్జాతీయం గౌరవం



బాడంగి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : వరల్డ్ స్కిల్స్ సైబర్ సెక్యూరిటీ చీఫ్ ఎక్స్‌పర్ట్‌గా శ్రీహరి ఎంపిక..వరల్డ్ స్కిల్స్ సైబర్ సెక్యూరిటీ విభాగం తరఫున 20252026 సంవత్సరానికి చీఫ్ ఎక్స్‌పర్ట్‌గా బాడంగి గ్రామానికి చెందిన రుత్తల శ్రీహరి ఎంపిక కావడం విశేషం. ఇటీవల ఏప్రిల్ 1,2 తేదీల్లో ఢిల్లీలో జరిగిన ఇండియా స్కిల్స్ పోటీల్లో ఆయన చీఫ్ ఎక్స్‌పర్ట్‌గా వ్యవహరించారు.ఈ పోటీల్లో సైబర్ సెక్యూరిటీ విభాగంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరు ప్రతిభావంతులను ఎంపిక చేసి వారికి గోల్డ్ మెడల్‌తో పాటు రూ.1 లక్ష నగదు బహుమతి అందజేశారు. ఎంపికైన అభ్యర్థులకు శ్రీహరి శిక్షణ అందించనున్నారు.సెప్టెంబర్ నెలలో చైనాలోని షాంగై నగరంలో జరగనున్న ప్రపంచ సైబర్ సెక్యూరిటీ పోటీల్లో భారత తరఫున ఈ ఇద్దరు పోటీదారులు శ్రీహరి మార్గదర్శకత్వంలో పాల్గొననున్నట్లు తెలిపారు. శ్రీహరి సాధించిన ఈ ఘనతపై ఆయన తల్లి దండ్రులు మధుసూదనరావు, కుటుంబ సభ్యులు, గ్రామపెద్దలు, నాయకులు అభినందనలు తెలిపారు.

## త్రిమూర్తుల కలయికతోనే రాజధాని కల నెరవేరింది : వబ్బిన



శృంగవరపుకోట,ఏప్రిల్5, ప్రభాతవార్త.. త్రిమూర్తులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కలయికతోనే రాష్ట్ర రాజధానిగా అమరావతి కలనెరవేరిందని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అమరావతి రాజధానిగా పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించడం హర్షణీయమన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో మూడు రాజధానుల పేరిట జగన్ ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రానికి ఏదిక్కు లేకుండా చేశారని ఆరోపించారు.రాష్ట్ర రాజధానిగా అమరావతిని చట్ట భద్రత కల్పించడంతో ఇక త్వరగతిన రాష్ట్రాభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇప్పటికి ఆంధ్రుల కలనెరవేరిందని అది త్రిమూర్తుల కలయికతోనే సాధ్యమైందని వబ్బిన మరోకసారి హర్షం వ్యక్తం చేశారు.

## ఒంటరి వృద్ధులకు అండగా ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు




కొత్తవలస, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : మండలం నుమికాపల్లి గ్రామంలో ఫర్ థి పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విశ్వనాథ హరికుమార్ ఆధ్వర్యంలో 47 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల నిత్యవసర సరుకులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ సెక్రటరీ వి. కృష్ణారావు, రామలింగాపురం పంచాయతీ సెక్రటరీ అప్పారావు, జిందాల్ పరిశ్రమ ప్రతినిధి పి. సన్యాసినాయుడు, రైల్వే రిటైర్డ్ ఎంప్లాయ్ రమణ,పాల్గొని 47 మంది ఒంటరి వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వి. హరికుమార్ మాట్లాడుతూ ఒంటరి వృద్ధులకు తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన వారు రిషిక పుట్టినరోజు సందర్భంగా వి. సతీష్, శ్రీరామ్, జిందాల్ సి.ఎస్.ఆర్ నిధులు, రైల్వే రిటైర్డ్ ఉద్యోగి రమణ,ట్రస్ట్ సభ్యుల సహకారంతో జరిగిందని అన్నారు.ట్రస్ట్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవి, ట్రెజరర్ శ్రావణ్ కుమార్, సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మన్యం వేసవి వినోదం ప్రారంభం



గరుగుబిల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: తోటపల్లి ప్రాజెక్టు కుడి కాలువ సమీపంలోని ఐటీడీఏ పార్కులో ఆదివారం నుంచి మన్యం వేసవి వినోదం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతోంది. ఈమేరకు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి వేసవి వినోదం కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆదేశించడం జరి గిందని తోటపల్లి ఐటిడిఏ పార్కు జూనియర్ ఇంజనీర్ తిరుపతిరావు పేర్కొన్నారు. వేసవి సెలవుల దృష్ట్యా ఐటీడీఏ పార్కుల్లో విద్యార్థుల కోసం ప్రత్యేక వినోద కార్యక్రమాలను ప్రారంభించడం జరుగు తుందన్నా రు. పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులందరికీ మన్యం వేసవి వినోదం కింద ఐటీడీఏ పార్కులను అతి తక్కువ ధరకే (ప్రత్యేక రాయితీపై) సందర్శించ వచ్చ న్నారు. అయితే ఈరాయితీ సెలవు దినాలు మినహా పనిదినాల్లో మాత్రమే వర్తి స్తుందని జెఈ తిరుపతి రావు తెలిపారు. ప్రస్తుతం తోటపల్లి పార్కు ప్రవేశ రుసుము 10 రూపా యలని అయితే వేసవి వినోదం కార్యక్రమంలో భాగం 5 రూపాయలు చెల్లించాలని చెప్పారు. ఉపాధ్యా యులు తమ విద్యార్థులను మన్యం వేసవివినోద కార్యక్రమానికి తీసుకురావాలని కోరారు. విద్యార్థులతో పాటు వచ్చే ఉపాధ్యా యులకు ప్రవేశం ఉచితమని పేర్కొన్నారు. వేసవి వినోద కార్యక్రమం ఆదివారం నుంచే అమల్లోకి వస్తుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెఈ తిరుపతిరావు కోరారు.

## విజయరామరాజును పరామర్శించిన ప్రభుత్వ విప్



కురుపాం, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలిసిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి స్పందించారు. ఆదివారం నాడు ఆమె విశాఖప ట్నం వెళ్లి విజయరామరాజు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షిస్తూ, అవసరమైన వైద్య సహాయం అందించాలని సంబంధిత వారికి సూచించారు. విజయరామరాజు త్వరగా పూర్తిగా కోలుకోవా లని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర కొప్పల వెలమ డైరెక్టర్ అక్కేన మధుసూ దన్ రావు, రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు, ఏఎంసి డైరెక్టర్ రామకృష్ణ ఉన్నారు.

## గ్రామాల్లో మద్యం దందా.. బాటిల్‌పై 30 నుంచి 50 వసూలు



దత్తిరాజేరు, ఏప్రిల్ 5, ప్రభాత వార్త : వేసవిలో తాగడానికి నీరు కన్నా మద్యమే విచ్చలవిడిగా దొరుకుతుందని మందుబాబులు మరియు జనాలు రచ్చబండ దగ్గర గుసగుస లాడుకుంటున్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బెల్టు షాపులను క్రమ పద్ధతిలో నిషేదిస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన కూటమి నాయకులు అధికారం వచ్చిన తర్వాత గ్రామాల్లో బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయని మహిళా మణులు చెవులకురుకుంటున్నారు మండలంలోని సుమారు 20 నుండి 25 గ్రామపంచాయతీలో బెల్ట్ షాపులకు వేలం పాటలు వేసుకుని మద్యం అమ్ము తున్నారని పబ్లిక్ టాక్ బెల్ట్ షాపు లేని గ్రామాలకు వైన్ షాపు నిర్వాహకులే మీ గ్రామానికి ఇ న్నతడబ్బులు ఇస్తామని ఆ గ్రామాన్ని దత్తత తీసుకొని వైన్ షాప్ యజమానులే ఆ ఊర్లో ఎవరో ఒకరునీ పెట్టి మద్యం దుకాణాన్ని నడిపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి బెల్ట్ షాపు లేని గ్రామాల్లో ఎవరు పడితే వారు బాటిల్ తెచ్చి కిరాణా షాపుల్లో ఉల్లిపాయలు అమ్మినట్లు సీసాలు అధికరేట్లకు అమ్ముతున్నారని మందుబాబులు గగ్గోలు పెడుతున్నారు వైన్ షాపుల్లో పనిచేసిన వ్యక్తి బెల్ట్ షాపులకు మద్యం బాటిల్ తీసుకువెళ్లి బెల్ట్ షాపులకు అప్పచెబుతున్నారని బెల్ట్ షాప్ నిర్వాహకులు చెబుతున్నారు గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా దొరకడంతో మందుబాబులతో సహా యువత కూడా చెడు వ్యసనాలకు అలవాటైపోతు న్నారని తల్లిదండ్రులు భయపడుతున్నారు మరో పక్క క్రికెట్ బెట్టింగులు అలా ఎంతోమంది యువ కులు జీవితాలు నాశనం చేసుకుంటున్నారని పబ్లిక్ టాక్ నియంత్రించవలసిన అధికారులు కాసులు కక్కుర్తి పడి చెడుకి ప్రోత్సహిస్తున్నారని జనాల్లో టాక్ ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్ట్ షాపులు నియంత్రించాలని అధిక ధరలకు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని జనాలు కోరుతున్నారు.

## చంద్రన్న పిలుపు అమరావతి గెలుపు : మంత్రి సంధ్యారాణి

సాలూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : అమరావతి చట్టబద్ధత విషయంలో దేశంలోని 50కి పైగా రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని అలాగే సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి పునర్నిర్మాణం విజయపథంలో సాగుతుందని రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు.ఈమేరకు ఆదివారం సాయంత్రం మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి సంధ్యారాణి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు బారీర్యాలీ చేపట్టారు. అలాగే థాంక్యూ పిఎం,థాంక్యూ సీఎం అంటూ చంద్రన్న పిలుపు అమరావతి గెలుపు అని నినాదాలు చేస్తూ టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తపరిచారు. ఈ విధంగా ర్యాలీ ఎన్టీఆర్ బొమ్మ వద్దకు చేరుకొని సంధ్యారాణి చేతుల మీదుగా దివంగత నేత ఎన్టీ రామారావు విగ్రహానికి పూలదండ వేసి అంజలి ఘటించారు.అనంతరం మంత్రి మాట్లాడుతు అమరావతి రాజధాని ఆర్థిక శక్తిగామారి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని అలాగే గత వారం రోజులుగా ఐదు కోట్ల మంది ప్రజలు ఆనందంగా సంబరాలు చేసుకుంటున్నారన్నారు.మూడు రాజధానుల పేరుతో రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని కుట్రలు చేసిన వైసీపీ అండ్ కో మాత్రం విషం కక్కుతున్నారన్నారు. అంతేకాకుండా ఇప్పుడు మావిగన్ అంటున్న జగన్ రెడ్డిని చూసి జనాలు నవ్వుకుంటున్నారని క్లారిటీ ఇచ్చారు.అలాగే రాష్ట్ర ప్రజల ఆశా ఆకాంక్ష ఇంకా కోరిక అన్నీ అమరావతే అని మంత్రి స్పష్టం చేశారు.టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ చిట్టి ముఖి సూర్యనారాయణ, యుగంధర్, పరమేష్ ఇంకా పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

లక్కవరపుకోట, ఏప్రిల్ 5, ప్రభాత వార్త : మండలం లోని జమ్మదేవి పేట గ్రామ కేంద్రం గా నడపబడుతున్న మహాత్మా జ్యోతి భా పూలే బి సి బాలికల పాఠశాల లో ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త సామాజిక ఉద్యమ పితామహుడు స్వతంత్ర సమర యోధుడు అయినా బాబు జగజ్జీవ న్ రావు 118 వ జయంతి ని ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అయన చిత్ర పటానికి ఉపాధ్యాయి నీలు విద్యార్థిని లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సామ్రాజ్య వాదం కి వలస వాదం కి వ్యతిరేకం గా అలాగే కుల నిర్మూలన కి అయన చేసిన కృషి ని పోరాటం ని విద్యార్థినిలకు ఉపాధ్యాయి నీలు వివరించారు

## అనుమానాస్పదస్థితిలో ఒకరి మృతి

పాచిపెంట, ఏప్రిల్ 5,ప్రభాత వార్త : అనుమాన స్పందముగా వ్యక్తి మృతి చెందినట్లు పాచిపెంట వస్తాయి ఎలా అర్జున్ విలేకరులకు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారము ఒడిస్సా రాష్ట్రానికి చెందిన బడ్నాయక సుబ్బారావు (52) గత 20 సంవత్సరాలుగా పాచిపెంట మండలం మోసూరు గ్రామంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 02 తారీఖున అతని అల్లుడు మద్యం తాగి కూతురుతో గొడవ చేస్తుండడంతో సుబ్బారావు కలుగజేసుకుని ఇద్దరికీ సర్ది చెప్పే ప్రయత్నం చేసాడు. ఈ క్రమంలో అల్లుడికి మామ సుబ్బారావుకి మధ్యన గొడవ జరిగింది. అనగా శనివారం రాత్రి మామ సుబ్బారావు కు కడుపునొప్పి మరియు ప్రవేటు పార్ట్స్ లో నొప్పి రాగా సాలూరు ప్రభుత్వ ఆసుపత్రించారు, అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం విజయనగరం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కొడుకు శ్రీను ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25

## వైసీపీతోనే సుపరిపాలన సాధ్యం : జడ్పీ చైర్మన్



నెల్లిమర్ల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : వైసిపితోనే సుపరిపాలన సాధ్యమని జిల్లా పరిషత్ ఛైర్మన్ వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. పెదతాడివాడ క్షత్రియ కళ్యాణ మండపంలో వైసీపీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన వైసిపి పార్టీ సర్పంచులను, నెల్లిమర్ల నగర పంచాయతీ వైసిపి కౌన్సిలర్లను ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ తో పాటు మాజీ ఎమ్మెల్యే బడికొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పి వి సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు), మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకుడు నెక్కల నాయుడు బాబు తదితరులు హాజరై వారి చేతుల మీదుగా సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమ పాలన అందిందని అన్నారు. కల్లబొల్లి హామీలతో కూటమి నాయకులు అధికారం చేజిక్కించుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కరువైందని, కూటమి నాయకులు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసారని, కనీసం అర్హులకు సామాజిక పింఛన్లు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో తిరిగి వైసిపికి పట్టం కట్టేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. వైసీపీ శ్రేణులు ఉత్సాహంగా చురుగ్గా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్ బాబు లతోపాటు నాలుగు మండలాల నాయకులు పతివాడ సత్యనారాయణ సారికి వైకుంఠం నాయుడు, చిక్కాల సాంబశివరావు, సముద్రపు రామారావు, మద్దిల వాసు, రేగాన శ్రీనివాసరావు, ధవళ లక్ష్మణరావు, పతివాడ అప్పలనాయుడు, ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి నాలుగు మండలాల సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు, పవన్ ఎందుకు మౌనంగా ఉన్నారు



నెల్లిమర్ల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : గత వైసిపి పాలనలో తిరుమల లడ్డూపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఇప్పుడు టీటీడీలో జరుగుతున్న అపచారాలపై ఎందుకు మోనంగా ఉన్నారని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ ప్రశ్నించారు. కొండగుంపాంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కల్తీ నెయ్యి పేరుతో రాజకీయాలు చేసి, ఆలయాల శుద్ధి అంటూ డ్రామాలు ఆడారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు చుట్టూ ముసురుకున్న వివాదాలు పవిత్ర పుణ్యక్షేత్రాన్ని అపవిత్రం చేస్తున్నాయని, పవిత్రమైన దేవాలయంలోనే రాసలీలలు బయటపడుతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. తక్షణమే ఆయన్ని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అమరావతి విషయంలో చంద్రబాబు గతంలో చేసిన తప్పే మళ్లీ పునరావృతం చేస్తున్నారని పతివాడ ఆరోపించారు. విభజన చట్టం ప్రకారం పదేళ్లు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉండొచ్చు అని ఉన్నా, చంద్రబాబు దాన్ని దిక్కరించి మధ్యలోనే వచ్చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో రాజధానిని మార్చే అవకాశం వచ్చే పాలకుల ఇష్టంపై ఉంటుందని చెప్పారు. రాజధాని మార్పు విషయంలో అప్పటి చట్టసభలో చట్టాలు చేసే అవకాశం కూడా ఉందని చెప్పారు. రాష్ట్రమంతా అభివృద్ధి చెందాలంటే రాజధాని ఒకే చోట ఉండకూడదని శివరామకృష్ణ కమిటీ చెప్పిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. హైదరాబాద్ తరహాలో ఒకే మెగా సిటీ నిర్మించడం వల్ల మిగతా ప్రాంతాలు వెనుకబడతాయని, అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని ఆయన సూచించారు. అమరావతి నిర్మాణం పూర్తి కావడానికి 30 ఏళ్లు పడుతుందని, కేవలం రాజధాని కోసమే రాష్ట్ర నిధులన్నీ కేటాయించి ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రభుత్వం గాలికి వదిలేసిందని ధ్వజమెత్తారు.

## నేచర్ జిల్లా చైర్మన్‌గా బీజేపీ నేత రాజేష్ ప్రమాణ స్వీకారం




నెల్లిమర్ల, ఏప్రిల్ 5, ప్రభాత వార్త : నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ – ఆంధ్రప్రదేశ్ విజయనగరం జిల్లా ఛైర్మన్ గా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్ ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. మంగళగిరిలోని హాయ్ ల్యాండ్ లో ఆదివారం జరిగిన గ్రీన్ ఆంధ్రప్రదేశ్ మహోత్సవ కార్యక్రమంలో రాజేష్ ఈ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు, సంస్థ జాతీయ ఛైర్మన్ రాహుల్ త్రివేది చేతుల మీదుగా రాజేష్ను సత్కరించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ సూర్యనారాయణ రాజు నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ రాష్ట్ర ఛైర్మన్ అంబటి నవ కుమార్, తదితరులు పాల్గొన్నారు. నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ జిల్లా ఛైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్‌ను బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ, పార్టీ నాయకులు బోడ సింగి నారాయణరావు, సఖినేటి అనంతరాజు, వేజెల్ల మణికంఠ వర్మ, తదితరులు అభినందించారు.

## పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్ : ఎమ్మెల్యే

లక్కవరపు కోట, ఏప్రిల్ 5, ప్రభాత వార్త : నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి అన్నారు. ఆదివారం ఎల్.కోట క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.16,54,033 విలువైన చెక్కులను 25 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియోజకవర్గంలో ఇప్పటివరకు మొత్తం 373 మంది బాధితులకు రూ.3,09,14,078 ఆర్థిక సాయాన్ని అందించామని వివరించారు. రాష్ట్రం ఆర్థిక ఒడిదుడుకుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో నెలలో రెండుసార్లు చెక్కులను మంజూరు చేయించి బాధితులకు వేగంగా అందజేస్తున్నామని తెలిపారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, ఈ ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులు తమ కుటుంబ అవసరాలకు, చిన్న చిన్న వ్యాపారాలకో లేదా పాడి పశువుల కొనుగోలుకో వినియోగిం చుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. ఐదు కోట్ల ఆంధ్రుల కల అయిన అమరావతి రాజధానికి ఇటీవల పార్లమెంట్‌లో చట్టబద్ధత లభించడం హర్షణీయమని, ఇది రాజధాని రైతుల విజయమని పేర్కొ న్నారు. చంద్రబాబు నాయకత్వంలో అమరావతి అభివృద్ధి అంచలంచెలుగా ముందుకు సాగుతోందని, రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన వంటి కీలక బిల్లులు ఆమోదం పొందబోతున్నాయని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ఎల్ కోటలో స్పిరిట్యువల్ లైఫ్ సొసైటీ సభ్యుల సమావేశం

లక్కవరపుకోట, ఏప్రిల్ 5, ప్రభాత వార్త : మండలంలోని ఎల్ కోట మేజర్ పంచాయతీ లో గల బాలాజీ కళ్యాణ మండపం లో ఆదివారం స్పిరిచ్యువల్ లైఫ్ ఆఫ్ సొసైటీ (యోగా )నెల వారి ఆధ్యాత్మిక సమావేశం సొసైటీ అధ్యక్షులు ఎస్ ఆర్ మూర్తి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమం కి ఎస్ కోట ఎల్ కోట కొత్తవలస పెందుర్తి గోపాల పట్నం, తదితర ప్రాంతాలకు చెందిన అభ్యాసకులు హాజరు అయ్యారు వీరిని ఉద్దేశించి అధ్యక్షులు మాట్లాడుతు ఆధ్యాత్మిక జీవనమే నిజకమైన జీవనం అని తెలిపారు. భగవంతుడు నిరాకారు డు అని భగవంతుడు యోగి హృధ్యాన గమ్యం అని అన్నారు ఈ సందర్భంగా ఎల్ కోట వాసి అనేక కార్యక్రమాలకు నిత్యం తన వంతు సహాయం అందించే గ్రామ పెద్ద అయిన సంగం గోవింద ను అధ్యక్షులు సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ అనకాపల్లి ఏరియా ఇంచార్జి రెడ్డమ్మ నాయుడు సీనియర్ ప్రెసిస్టియర్ కె దేముడు ఎల్ కోట బాధ్యులు గోవింద తదితరులు పాల్గొన్నారు.

06-04pg10.qxd:06-04pg10.qxd 1/1/02 6:14 AM Page 1





# ఉప్పల్‌లో రైజింగ్ ఫ్లాప్ షో

## టాప్ లేపిన షమీ ● క్లాసెన్, నితీష్ మెరుపులు ● లక్నో గెలుపు బోణీ

**ఉత్కంఠ రేపిన ఫైనల్‌ఓవర్లో విజయానికి కావాల్సిన తొమ్మిది పరుగులు సాధించి లక్నో సూపర్ జెయింట్స్... ఐపీఎల్ 2026 సీజన్‌లో గెలుపు బోణీ చేసింది. రిషబ్ పంత్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. చివరి వరకు క్రీజ్‌లో నిలిచాడు. బ్యాటింగ్‌లో విఫలమైన సన్ రైజర్స్... స్వల్పలక్ష్యాన్ని కాపాడుకోలేక సొంతగడ్డపై ఓటమి ఎదుర్కొంది.**

**కోల్‌కతా:** ఐపీఎల్2026 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తొలి విజయం నమోదు చేసింది. ఆదివారం ఉప్పల్ మైదానం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఎస్ఆర్‌హెచ్ నిర్దేశించిన 157 పరుగుల లక్ష్యాన్ని మరో బంతి ఉండగానే అయిదు వికెట్లు కోల్పోయి అందుకుంది.

**పంత్ కెప్టెన్ ఇన్నింగ్:** ఇక 157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో ఇన్నింగ్స్‌ను మిచెల్ మార్ష్‌తో కలిసి మార్‌క్రమ్ ఆరంభించాడు. ఓపెనర్‌గా వచ్చే రిషన్ పంత్...తన స్థానాన్ని మిచెల్ మార్ష్‌కు త్యాగం చేశాడు. ఓపెనర్లు ధాటిగా ఇన్నింగ్స్ ఆరంభించారు. తొలి వికెట్‌కు 37 రన్స్ జోడించారు. ఈ దశలో మిచెల్ మార్ష్(14)ను మలింగ అవుట్ చేశాడు. ఈ దశలో మార్‌క్రమ్‌తో కలిసి రిషబ్ పంత్ ఇన్నింగ్స్‌ను చక్క దిద్దాడు. ఒకవైపు మార్‌క్రమ్ సిక్స్‌లు, ఫోర్లతో అలరిస్తే, రిషబ్ తన సహజశైలికి భిన్నంగా ఆచితూచి ఆడాడు. ఆరు ఫోర్లు, 2 సిక్స్‌లతో ధాటిగా ఆడిన మార్క్‌క్రమ్(27 బంతుల్లో 45) ను శివంగ్ పెవలియ న్‌కు పంపాడు. ఈ జోడీ రెండో వికెట్‌కు 40 రన్స్ జోడించింది. మార్‌క్రమ్ ఔటైన తర్వాత పంత్ బౌండరీలతో అలరించాడు. మరోవైపు వెంటవెంటనే బదోని(12), పూరన్(10), సమద్(16) వికెట్లు కోల్పోవ డంతో మ్యాచ్ ఉత్కంఠకు చేరింది. చివరి ఓవర్లో విజయానికి 9 పరుగులు చేయాల్సిన పరిస్థితి. ఉనద్కత్ వేసిన మొదటి రెండు బంతుల్లో రిషబ్ బ్యాక్ టు బ్యాక్ ఫోర్లు బాదాడు. ఆ తర్వాతి రెండు బంతులు డాట్‌గా ఆడిన అయిదో బంతికి బౌండరీతో ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు. పంత్ 50 బంతుల్లో 9 ఫోర్లతో 68 పరుగులు సాధించి అజేయంగా నిలిచాడు. ఉనద్కట్ భారీగా పరుగులిచ్చాడు. 3.5ఓవర్లలో ఏకం గా 50రన్స్ సమర్పించుకున్నాడు. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లలో హర్ష్ దూబే రెండు వికెట్లు సాధించ గా..ఎషాన్ మలింగ, శివాంగ్ కుమార్ తలా వికె ట్ పడగొట్టారు. తొలి మ్యాచ్‌లో ఆర్సీబీ చేతిలో ఓడిన ఎస్ఆర్‌హెచ్.. రెండో మ్యాచ్‌లో కేకేఆర్‌పై నెగ్గింది. ఇపుడు మూడో మ్యాచ్‌లో ఓడింది.




## క్లాసెన్, నితీష్ హాఫ్ సెంచరీలు

సన్‌రైజర్స్‌ను హెన్రిచ్ క్లాసెన్(75 బంతుల్లో 62), నితీష్ కుమార్ రెడ్డి(33 బంతుల్లో 56) ఆదుకున్నారు. మరోవికెట్ పడకుండా ఆరంభంలో జాగ్రత్తగా ఆడారు. క్రీజ్‌లో కుదురుకున్నాక, 11వ ఓవర్‌వేసిన ప్రిన్స్ బౌలింగ్‌లో చెరో సిక్స్‌తో ఎస్ఆర్‌హెచ్ స్కోరును 50 మార్కు దాటించారు. ఈ ఓవర్లో 16 పరుగులు వచ్చాయి. ఆ ఓవర్ తర్వాత వీరిద్దరూ మరింత జోరు చూపారు. 14వ ఓవర్లో అవేష్‌పై నాలుగు బౌండరీలు బాది 19 పరుగులు క్లాసెన్ సాధిస్తే... నేనేం తక్కువ తిన్నానా అన్నట్లు రాఠీ వేసిన 15వ ఓవర్లో మూడు సిక్సర్లతో విరుచుకుపడి నితీష్ రాణా 22 రన్స్ సాధించడంతో ఎస్ఆర్‌హెచ్ స్కోరు 100 దాటింది. అదే జోరు కొనసాగిస్తూ క్లాసెన్, నితీష్ చెరో అర్ధసెంచరీ నమోదుచేశారు. వీరిద్దరూ అయిదో వికెట్‌కు 63 బంతుల్లో 116 రన్స్ జోడించారు. 19వ ఓవర్లో అవేష్ 2 వికెట్లు, 20వ ఓవర్లో ప్రిన్స్ యాదవ్ రెండు వికెట్లు తీయడంతో ఎస్ఆర్‌హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో9 వికెట్లకు 156 రన్స్ చేసింది. లక్నో బౌలర్లలో షమీ, ప్రిన్స్, అవేష్ ఖాన్ తలా రెండేసి వికెట్లు పడగొట్టారు.



## వణికించిన షమీ, తడబడ్డ ఎస్ఆర్‌హెచ్

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ ఆరంభం తడబడింది. గత మ్యాచ్‌లోలాగా దుమ్మురేపుతుందనుకున్న టాప్ ఆర్డర్‌పై మహ్మద్ షమీ నిప్పులు చెరిగాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే అద్భుతమైన బంతితో అభిషేక్ శర్మ(డకౌట్)ను బోల్తా కొట్టించిన షమీ.. తరువాతి ఓవర్లో విధ్వంసకర బ్యాట్స్‌మెన్ ట్రావిస్ హెడ్ (7)ను మార్క్‌రమ్ క్యాచ్‌తో పెవిలియన్‌కు పంపాడు.తన మాజీ జట్టును వణికించిన షమీ...4 ఓవర్లలో కోటాలో కేవలం 9 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు.

కెప్టెన్ ఇషాన్ కిషన్(1) కూడా నిరాశపరిచాడు. అతన్ని ప్రిన్స్ యాదవ్ చక్కని ఇన్ స్వింగర్‌తో క్లీన్ బౌల్డ్ చేశాడు. క్రీజ్‌లోకి వచ్చిన లివింగ్‌స్టోన్ ఓ సిక్స్‌తో ధాటిగా ఆడే ప్రయత్నంచేసినా.. రిషబ్ పంత్ అద్భుత క్యాచ్‌తో స్పిన్నర్ దిగ్వేష్ రాఠీ బోల్తా కొట్టించాడు. దీంతో సన్ రైజర్స్ 26 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. పవర్ ప్లే ఆరు ఓవర్లలో 22 పరుగులే వచ్చాయి. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇవే తక్కువ పరుగులు. పది ఓవర్లు పూర్తయ్యేసరికి సన్‌రైజర్స్ హైదరాబాద్ స్కోరు 35 రన్స్ మాత్రమే.

## చెన్నైపై ఆర్సీబీ గ్రాండ్ విక్టరీ

**బెంగళూర్:** డిపెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ ... సొంతగడ్డపై దుమ్మురేపుతోంది.వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఘన విజయం సాధించింది. మరోవైపు ఈ ఓటమితో చెన్నై సూపర్ కింగ్స్ ఖాతాలో మూడో పరాజయం చేరింది.

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీకి ఓపెనర్లు ఫిల్ సాల్ట్ (30 బంతుల్లో 46), విరాట్ కోహ్లీ(18 బంతుల్లో 28) ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చారు. వచ్చిన వారు వచ్చినట్లే చెన్నై బౌలర్లపై సిక్స్‌లు, ఫోర్లతో విరుచుకుపడ్డారు. దేవదత్ పడిక్కల్ మరో హాఫ్ సెంచరీతో మెరిశాడు. కేవలం 29 బంతుల్లోనే 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో వరుసగా రెండో అర సెంచరీ సాధించాడు.ఇక కెప్టెన్ రజత్ పాటిదార్, టిమ్ డేవిడ్‌లైతే చెన్నై బౌలర్లకు చుక్కలు చూపారు. ఓవర్టన్ ఓవర్లో టిమ్ డేవిడ్ ఏకంగా 4 సిక్స్‌లు, ఓ ఫోర్‌తో సహా 30 రన్స్ బాదాడు. వీరిద్దరూ చివరి 5 ఓవర్లలో మెరుపు వేగంతో 97 రన్స్ అందించారు.రజత్ పాటిదార్ 19 బంతుల్లో 6 సిక్స్‌లతో 48 రన్స్.. టిమ్ డేవిడ్ 25 బంతుల్లో 8 సిక్స్‌లతో 70 రన్స్ చేసి అజేయంగా నిలిచారు. దీంతో ఆర్సీబీ స్కోరు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 250 పరుగులకు చేరింది. 251 రన్స్ భారీ లక్ష్యంతో దిగిన సీఎస్‌కేను ఆరంభంలోనే డిఫీ, భువనేశ్వర్ దెబ్బ తీశారు. సంజూ శామ్సన్(9), రుతురాజ్(7)లను డఫీ అవుట్ చేయగా.. ఆయుష్(1)ను భువనేశ్వర్, కార్తిక్ (6)ను కృణాల్ పాండ్య పెవలియన్ చేర్చారు. సర్ఫరాజ్(25 బంతుల్లో50), ప్రశాంత్ వీర్(29 బంతుల్లో 43), జేమీ ఓవర్టన్(16 బంతుల్లో 37) రాణించారు.




**కోల్‌కతా:** ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్ నేడు పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. పేలవమైన ఆటతీరుతో నైట్‌రైడర్స్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడింది. ఈ మ్యాచ్‌లోనైనా గెలుపు బోణీ చేయాలని ఉవ్విళ్లూరుతోంది. మరోవైపు పంజాబ్ కింగ్స్ అన్‌స్టాపబుల్‌గా కొనసాగుతోంది. వరుసగా మూడో మ్యాచ్ నెగ్గి హాట్రిక్ విజయం అందుకోవడంపై ఫోకస్ పెట్టింది.

మూడుసార్లు ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను బ్యాటింగ్ ఆందోళన పరుస్తోంది. కెప్టెన్ అజింక్య రహనేతో పాటు ఫిన్ అలెన్, కామెరూన్ గ్రీన్, సునీల్ నరైన్ దారుణంగా విఫలమవుతున్నారు. ఒక్క రఘువంశీ మాత్రమే బ్యాట్‌తో రాణిస్తున్నాడు. గత మ్యాచ్‌తో రింకు సింగ్ కూడా పరుగుల వేటలో పడ్డాడు. ఈ మ్యాచ్‌కు రచిన్ రవీంద్రను తీసుకోవడం ఖాయమవడంతో బ్యాటింగ్, బౌలింగ్‌కు అదనపు బలం. ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి భారీగా పరుగులు ఇస్తుండడం, మిగతా బౌలర్లు ప్రత్యర్థిని కట్టడి చేయడంలో విఫలమవుతున్నారు. ఈ లోపాలను అధిగమించడంపై కేకేఆర్ దృష్టి సారించింది.

మరోవైపు శ్రేయాస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్, బౌలింగ్‌లో పటిష్టంగా ఉంది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గి ఫుల్ జోష్‌తో ఈ మ్యాచ్ బరిలోకి దిగుతోంది. కూపర్ కొన్నోలీ 3వ స్థానంలో ఇప్పటివరకు 108 రన్స్ చేసి రాణించగా.. ప్రియాన్ష్ ఆర్యా, ప్రభ్‌సిమ్రన్ సింగ్ మెరుపు ఆరంభాలను అందిస్తున్నారు. అలాగే అర్ష్‌దీప్ సింగ్, మార్కో జాన్సెన్,విజయకుమార్ వైశాఖ్, సీనియర్ స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్‌లతో కూడిన బౌలింగ్ విభాగం సమతుల్యంగా ఉంది.

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. భారీ స్కోర్లు ఖాయం. ఆరంభంలో ఫాస్ట్ బౌలర్లకు కొంచెం సహాయం లభించవచ్చు. కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్లు 35 సార్లు తలపడ్డాయి. ఇందులో కేకేఆర్ 21 విజయాలతో పైచేయి సాధించగా, పీబీకేఎస్ 13 విజయాలు సాధించింది. ఒక మ్యాచ్ ఫలితం తేలలేదు.

**కోల్‌కతా నైట్ రైడర్స్:** అజింక్య రహానే (కెప్టెన్), రింకు సింగ్, ఫిన్ అలెన్, రఘువంశీ, రమన్‌దీప్ సింగ్, కామెరాన్ గ్రీన్, సునీల్ నరైన్, రచిన్ రవీంద్ర, వరుణ్ చక్రవర్తి, వైభవ్ అరోరా, బ్లెస్సింగ్ ముజరబాని; **పంజాబ్ కింగ్స్:** శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), ప్రియాంష్ ఆర్యా, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, కూపర్ కన్నోల్, నెహాల్ వధేరా, మార్కో జాన్సెన్, మార్కస్ స్టోయినిస్, అర్ష్‌దీప్ సింగ్, జేవియర్ బార్ట్‌లెట్, యుజ్వేంద్ర చాహల్, విజయ్‌కుమార్ వైషాక్.



## పోలీస్ ఫుట్‌బాల్ విజేతలుగా సిఐఎస్ఎఫ్, అసోం రైఫిల్స్

**హైదరాబాద్, ఏప్రిల్5(వార్త క్రీడా ప్రతినిధి)**

హైదరాబాద్‌లోని గచ్చిబౌలీ స్టేడియం వేదికగా జరిగిన 74వ బి.ఎన్.ముల్లిక్ స్మారక ఆలిండియా పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో విజేతలుగా సిఐఎస్ఎఫ్, అసోం రైఫిల్స్ నిలిచాయి. గచ్చిబౌలీ స్టేడియంలో జరిగిన పురుషుల ఫైనల్లో టాప్ టీమ్ సిఐఎస్ఎఫ్ ఏకైక గోల్‌తో గోవాపై గెలుపొంది ట్రోఫీ అందుకుంది. ఆద్యంతం ఉత్కంఠగా జరిగిన ఈ ఫైనల్లో గోవా గోల్‌చేయడంలో విఫలమైంది. సిఐఎస్ఎఫ్ పార్వర్డు సమన్వయంతో కదులుతూ గోల్ సాధించింది. అంతకుముందు జరిగిన మూడో స్థానం పోటీలో కేరళ 1-0తో ఒడిశాపై నెగ్గి మూడోస్థానం పొందింది. మహిళల ఫైనల్లో అసోం రైఫిల్ 1-0తో ఒడిషాపై గెలుపొందింది. సిఐఎస్ఎఫ్‌కు మూడోస్థానం దక్కింది. మార్చి 25 నుంచి 12 రోజుల పాటు జరిగిన పోలీస్ ఫుట్‌బాల్‌లో 43 పరుషుల జట్లు, 9 మహిళల జట్లు తలపడ్డాయి. ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కాసేపు ఫుట్‌బాల్ ఆడి ప్రేక్షకులను అలరించారు. అనంతరం విజేతలకు ట్రోఫీలను అందజేశారు. బిజయ్ బెహరా(ఒడిశా, 8 గోల్స్), ప్యారీ(ఒడిషా, 7 గోల్స్)కు గోల్డెన్ బూట్ లభించింది. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, డిజీపీ శివధర్ రెడ్డి, సాట్ ఛైర్మన్ శివసేనారెడ్డితో పాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత్ ఆర్థికవృద్ధి 6శాతానికి తగ్గించిన మూడీస్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:** అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థమూడీస్ భారత్ ఆర్థికవృద్ధి అంచనాలు 6.8 నుంచి 6 శాతానికి తగ్గించింది. ప్రైవేటు వినియోగ వ్యయం క్షీణించిందని, పారిశ్రామిక కార్యకలాపాలు కూడా మందగమనంతో ఉన్నాయని, పెట్టుబడులుకూడా స్వల్ప స్థాయిలోనే వస్తుండటం దీనికితోడు భౌగోళిక ఉద్రిక్తతలకారణంగా భారత్ ఆర్థికవ1ద్ధి క్షీణిస్తుందని వెల్లడించింది. ఎల్పీజీ షిప్‌మెంట్స్ సమీపభవిష్యత్తులో కొరత ఉన్నందున అధిక ఇంధన రవాణా వ్యయాలు భరించాల్సి ఉంటుంది. ఆహారద్రవ్యోల్బణం పెరగడం, ఎరువుల దిగుమతులపైనే భారత్ ఆధారపడటం వల్లకూడా ఆర్థిక వృద్ధిని ప్రభావితంచేస్తుందని అంచనావేసారు. పశ్చిమాసియాలో 55శాతం ముడిచమురు దిగుమతులు భారత్‌కే వస్తాయని ఎల్‌పిజి సరఫరాలో 90శాతం భారత్‌లోనే ఉంటుందని మూడీస్ వెల్లడించింది. ద్రవ్యోల్బణం కూడా 2.4శాతంనుంచి 4.8శాతానికి పెరుగుతుందని అంచనా.గతనెలలో ఒఇసిడి ఆర్థికసహకారం అభివృద్ధి సంఘం (ఒఇసిడి) కూడా భారత్ ఆర్థికవృద్ధి ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 6.1శాతంగానే ఉంటుందని అంచనావేసింది.




అంతకుముందు 2025-26లో భారత్ 7.6శాతం వృద్ధితో ఉంటుందని అంచనావేసింది. అలాగే ఎర్నెస్ట్‌యంగ్ ఇండియా వాస్తవ జిడిపి వృద్ధిఒక పర్సంటేజి పాయింట్ తగ్గుతుందని రిటైల్ ద్రవ్యోల్బణం 1.5 పర్సంటేజి పాయింట్లు పెరిగాయని, పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగితే ఆర్థికవృద్ధికి విఘాతం జరుగుతుందని వెల్లడించింది. ఇక దేశీయ రేటింగ్ ఏజెన్సి ఇక్రా కూడా 6.5 శాతంగా వృద్ధిని అంచనావేసింది. ఇంధన ధరలు, సరఫరా సమస్యలే కారణమని అంచనావేసింది. 2025 కేలండర్ సంవత్సరంలో భారత్ వృద్ధి 7.5శాతంగా ఉంది. జి-20 దేశాల్లో గరిష్టస్థాయి వృద్ధిరేటుతో ఉంది. ఇటీవల విధించిన సుంకాల కోతలు కూడా పన్ను రాబడులపై విఘాతం కలిగిస్తుందన్నారు.

కేంద్ర ప్రభుత్వ రుణభారం కొంతమేర తగ్గుతుందని, 57 శాతంనుంచి 2030-31నాటికి 50శాతానికి చేరుతుందని మూడీస్ అంచనావేసింది. ప్రస్తుత భారత్ కరెంటుఖాతాలోటు జిడిపిలో 0.4శాతంగా ఉంది. అంతకుముందు ఏడాది 0.9శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. 2026లో 1శాతంనుంచి 1.5శాతానికి పెరుగుతుందని దిగుమతి వ్యయాలుపెరగడమే ఇందుకు కారణమని అంచనావేసింది. గల్ఫ్‌యుద్ధం కారణంగా విదేశీ జమలు కూడా కోతపడుతున్నాయి. గల్ఫ్ ప్రాంతాలనుంచి భారత్‌కు వచ్చే జమల్లో 40శాతం తగ్గినట్లు మూడీస్ అంచనావేసింది.

# నేటినుంచి ఆర్బీఐ ఎంపిసి సమీక్ష



**ముంబయి, ఏప్రిల్ 5:** రిజర్వుబ్యాంకు ఈసారి తన మానిటరీ పాలసీ సమీక్షలో రెపోరేట్లను స్థిరంగానే కొనసాగిస్తుందన్న అంచనాలు పెరిగాయి. ఏప్రిల్ మానిటరీ పాలసీ సమావేశంలో 5.25శాతంగానే కొనసాగిస్తుందన్న అంచనాలు పెరిగాయి. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా వడ్డీరేట్ల జోలికి వెళ్లకపోవచ్చన్న భావన వ్యక్తం అవుతోంది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా కమోడిటీ ధరల్లో అనిశ్చితినెలకొంది. అలాగే కరెన్సీ కదలికలు కూడా అథమంగా ఉన్నాయి. రూపాయి కనిష్టస్థాయికి పడిపోయింది. దీనివల్ల ప్రస్తుతపరిస్థితుల్లో పాలసీ రేట్లను మారిస్తే ద్రవ్యోల్బణం పెరుగుతుందని, అందువల్ల ఈ సమీక్షలో రెపోరేట్ల జోలికి వెళ్లకపోవచ్చని ఆర్థికవేత్తల అంచనాలున్నాయి. సుమారు 12 సంస్థలకు చెందిన ఆర్థికవేత్తలు ఇదే అభిప్రాయం వ్యక్తంచేసారు. ముడిచమురు దరల్లో అనిశ్చితి, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా ఆర్బీఐ ఏప్రిల్‌పాలసీలో రేట్లను పెంచకపోవచ్చని ఆర్బీఐ ద్రవ్యోల్బణ డేటాను పరిశీలించాకే నిర్ణయం తీసుకోవచ్చని ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ అన్నారు.

ఎస్‌బిఐ చీఫ్ ఎకానమిస్ట్ సౌమ్యకాంతిఘోష్ మాట్లాడుతూ రెపోరేట్లను క్షుణ్ణంగాపరిశీలించిన తర్వాత ప్రస్తుత కమోడిటీ మార్కెట్ల స్థితిగతులను అంచనావేసిన తర్వాతనే ఆర్బీఐ రెపోరేట్లను యథాతథంగా కొనసాగించవచ్చన్నారు. డాలరుతో రూపాయి మారకం విలువలు 93స్థాయిని దాటింది. ముడిచమురు బ్యారెల్ 100 డాలర్లుగా కొనసాగాయి.అందువల్ల దిగుమతులపరంగాచూస్తే ద్రవ్యోల్బణం రాష్ట్రాలవారీగాపెరుగుతుందని ఘోష్ అంచనావేసారు. సూపర్ ఎల్‌నినో కూడా ప్రభావం పడుతుందన్నారు. క్రిసిల్ ఆర్థికవేత్తకూడా ఇదే అంచనాలనుప్రకటించారు. కేంద్రబ్యాంకు ఇప్పటివరకూ రెపోరేట్లను 1.25శాతం తగ్గించారు. ఆగస్టు, అక్టోబరు, ఫిబ్రవరి 2026లో కూడా పాలసీ రేట్లజోలికి వెళ్లలేదు. ఆరుగురుసభ్యులున్న ఎంపిసి కమిటీ ఏప్రిల్ పాలసీ సమీక్ష సోమవారంప్రారంభిస్తుంది. బ్యారెల్‌కు పది డాలర్లు చొప్పున పెరిగే అవకాశం ఉందని, ముడిచమురు ధరల్లో 0.60శాతం పెరుగుదల ఉంటుందని అంచనావేసారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థికవేత్త మదన్ సబ్నవిస్, హెచ్‌డిఎఫ్‌సి ప్రిన్సిపల్ ఆర్థికవేత్తసాక్షి గుప్తాలు కూడా ఇదే తరహా అభిప్రనాయాలు వెల్లడించారు. ఆర్బీఐ ద్రవ్యోల్బణం గణాంకాలపై మళ్లీ అధ్యయనంచేయాల్సిన అవసరం ఉందని,

# జీఎస్టీ పరిధిలోకి పెట్రోలు డీజిల్

## చమురురంగ నిపుణులు కిరీట్ పరేఖ్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: పశ్చిమాసియా యుద్ధం, హర్ముజ్‌జలసంధి మూసివేత వంటి వాటితో గల్ఫ్ దేశాలనుంచి చమురు,గ్యాస్ సరఫరాలో కొరత ఏర్పడటం వంటి వాటివల్ల అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ ధరల భారం తగ్గించుకునేందు అత్యవసరంగా డీజిల్ పెట్రోలును జీఎస్టీపరిధిలోనికి తీసుకురావాల్సిన వసరం ఉందని ఆయిల్‌రంగ ఆర్థికనిపుణుడు కిరిట్ పారిఖ్ పేర్కొంటున్నాడు. ప్లానింగ్‌కమిషన్ మాజీ సభ్యుడు అయిన పరేఖ్ విధాన నిర్ణేతలు అత్యసరంగా ఇంధన పనున వ్యవస్థను సమీక్షించుకోవాలని, ఆర్థికమంత్రి వెంటనే ఒక సమావేశం ఏర్పాటుచేయాలని, జీఎస్టీ కౌన్సిల్‌భేటీలోనే పెట్రోలు,డీజిల్ ఇతర పెట్రోలియం ఉత్పత్తులను జీఎస్టీపరిధిలో ఉంచేందుకు ఏకాభిప్రాయ సాధనచేయాలని సూచించారు. మధ్యప్రాచ్యంలోని యుద్ధం పెట్రోడీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాల్సిన ఆవశ్యతను సూచిస్తోందన్నారు. ప్రస్తుతం బ్యారెల్‌కు 120.84 డాలర్లుగా ఉంది. ఫిబ్రవరి కంటే 75శాతంపెరిగాయి. ముడిచమురును 85శాతంవరకూ దిగుమతులే చేసుకుంటున్నది. 2025 ఆర్థికసంవత్సరంలో రాష్ట్రాలు వ్యాట్, సేల్స్‌ట్యాక్స్ వంటి వాటిద్వారా పెట్రోలియం ఉత్పత్తులనుంచి రూ.3 లక్షలకోట్లవరకూ రాబట్టుకునానయి.

ఢిల్లీలో వాట్ ఒక్కటే రూ.15.40 చొప్పున లీటరుకు వసూలయింది. రిటైల్‌ధరలో 16శాతం పన్నులే ఉన్నాయి. డీజిల్‌కు కూడా రూ.12.83లు వసూలయింది. అసలుధరలో 14శాతంగా ఉంది. పెట్రోలు, డీజిల్‌ను జిసిఎస్టీపరిధిలోనికి తసీఉకురావడంవల్ల రాష్ట్రాలన్నీ ఏకీకృత పన్ను విధానం అమలుచేయాల్సి ఉంటుంది. ధరల్లో అంతరాలను కూడా తగ్గించే అవకావం ఉందని, అలాగే కస్టమర్లపై మొత్తంగా పన్ను భారం ఉంటుందని అన్నారు. అంతర్జాతీయంగా ధరలు పెరిగినట్లయితే ఆయిల్‌మార్కెటింగ్‌కంపెనీలకు ద్రవ్యోల్బణ ముప్పు ఎదురవుతుందని, దీనివల్ల ధరలు పెంచడంతోపాటు వాటిపై అదనపు సుంకాలు ఉంటాయని,దీనివల్ల వినియోగదారులకు అదనపు భారం ఎదురవుతుందని కిరీట్‌పరేఖ్ అన్నారు.




# 6 కంపెనీల్లో 64వేల కోట్లు ఎంక్యాప్ లాస్




**ముంబయి, ఏప్రిల్ 5:** ఈక్విటీ మార్కెట్లలోని టాప్ పది కంపెనీల్లో ఆరు కంపెనీల మార్కెట్ విలువలు రూ.64,734.46కోట్లు దిగజారాయి. భారతి ఎయిర్‌టెల్ ఈసారి ఎక్కువ నష్టపోయింది. భారతి ఎయిర్‌టెల్ మార్కెట్ విలువలు రూ.29,993.07 కోట్లు క్షీణించి రూ.10,20,420.26 కోట్లకు చేరింది. ఐసిఐసిఐబ్యాంకు విలువలుక ఉడా రూ.12,845.81 కోట్లు క్షీణించి రూ.8,70,705.49 కోట్లకు చేరాయి. బజాజ్‌ఫైనాన్స్ కూడా రూ.11,169.36 కోట్లు క్షీణించి రూ.5,14,226.12 కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుమార్కెట్ విలువలుకూడా రూ.7822.79 కోట్లు క్షీణించి రూ.11,56, 195.90 కోట్లకు చేరింది. హిందూస్థాన్ యూనిలీవర్ ఎంకాప్‌కూడా రూ.2349.59 కోట్లు తగ్గింది రూ.4,85,190.60 కోట్లకు చేరింది. భారతీయ స్టేట్‌బ్యాంకు మార్కెట్ విలువలు రూ.553.84 కోట్లు క్షీణించి రూ.9,41,015.31 కోట్లకు చేరింది. ఇక టిసిఎస్ విలువలు మాత్రం రూ.22,359.78 కోట్లు పె గి రూ.8,87,028.43 కోట్లకు చేరింది. ఇన్ఫోసిస్ ఎంక్యాప్‌కూడా రూ.12,374.76 కోట్లుపెరిగి రూ.5,27,409.43 కోట్లకు చేరింది. ఎల్అండ్‌టి విలువలు కూడా రూ.4575.43 కోట్లుపెరిగి రూ.4,97,111.62కోట్లకు చేరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.3518.45 కోట్లు క్షీణించి రూ.18,28,034.07 కోట్లకు చేరింది. మొత్తం టాప్ పదిసంస్థల్లో రిలయన్స్ నంబర్‌వన్‌స్థానంలో ఉంటే తర్వాతస్థానాల్లో వరుసగా హెచ్‌డిఎఫ్‌సి, భారతి ఎయిర్‌టెల్; ఎస్‌బిఐ, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, బజాజ్‌ఫైనాన్స్,ఎల్‌అండ్‌టి, హిందూస్థాన్ యూనిలీవర్‌లు నిలిచాయి.

## హీరాబాయ్ ట్రస్టు నుంచి వైదొలిగిన శ్రీనివాసన్



**ముంబయి, ఏప్రిల్ 5:** టాటాట్రస్టుల్లో ఉన్న అధికారపోరు తారస్థాయికి చేరింది. తాజాగా ట్రస్టులో సీనియర్ వైస్‌ఛైర్మన్, టాటాసన్స్ బోర్డు డైరెక్టర్‌గా కొనసాగుతున్న వేణుశ్రీనివాసన్ రాజీనామాచేసారు. హీరాబాయ్ టాటాట్రస్టునుంచి వైదొలగారు. మాజీ ట్రస్టీ మెహ్లీ మిస్త్రీ ఛారిటీ కమిషనర్‌వద్ద శ్రీనివాసన్, మరో వైస్‌ఛైర్మన్ విజయ్‌సింగ్‌ను భాయ్ హీరాబాయ్ జెషెడ్జీ టాటా నవ్‌సారిఛారిటబుల్ ఇన్‌స్టిట్యూట్‌నుంచి తొలగించాలని ఫిర్యాదులు చేసారు. పార్సీయేతరులకు వారి ట్రస్టుల్లో కొనసాగే అర్హత లేదని ఆయన తన పిటిషన్‌లో వాదించారు. పిటిషన్‌కు అంతగా పసలేకపోయినా ఇపుడు టాటాట్రస్టుల్లోని ఒక డజనుకు పైగా సంస్థలను ప్రభావితంచేస్తుందని అంచనా. గత అక్టోబరులో తనను ట్రస్టులనుంచి తొలగించడాన్ని కూడా ఆయన సవాల్‌చేసారు. శ్రీనివాసన్, ఇంగ్లు వేసిన ఓట్లు చెల్లనివి ఆని వాటిని చెల్లుబాటు కానవిగా పరిగణించాలని ఆయన కోరారు. మిస్త్రీ అంతకుముందు ఛారిటీ కమిషనర్‌కు ఫిర్యాదుచేసి తర్వాత వారంరోజుల్లోనే ఉపసంహరించుకుని రాజీనామాచేసారు. టివిఎస్‌మోటార్ ఛైర్మన్ ఎమిరిటస్‌గా ఉన్న వేణుశ్రీనివాసన్ టాటాట్రస్టుల్లో ఎక్కువ ట్రస్టులకు వైస్‌ఛైర్మన్‌గా ఉన్నారు. తనకు ఇతరత్రా వ్యాపకాలు పెరిగినందున ఈ పదవుల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు.

# లక్షకోట్లు టర్నోవర్ దాటిన అమూల్




## గ్లోబల్ బ్రాండ్‌గా గుజరాత్ సంస్థ రికార్డు

**అహ్మదాబాద్, ఏప్రిల్ 5:** గుజరాత్ సహకార పాల మార్కెటింగ్ మాఖ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న అమూల్‌బ్రాండ్ టర్నోవర్ లక్షకోట్లు దాటిందని కంపెనీ వెల్లడించింది. తొలిసారిగా టర్నోవర్ లక్షకోట్లు అధిగమించిందని, విస్తృత స్థాయిలో ఉన్న ఉత్పత్తుల పోర్టుఫోలియోలే ఇందుకు కారణమని కంపెనీ పేర్కొంది. యూరోప్, అమెరికాల్లోకూడా తమకు భారీ వృద్ధి ఉందని తెలిపారు. జిసిఎంఎంఎఫ్ సొంత టర్నోవర్ రూ.73,450 కోట్లు దాటిందని అన్నారు. అంతకుముందు ఏడాదిలో ఉన్న రూ.90 వేల కోట్లు టర్నోవర్ ప్రస్తుతంరూ.లక్షల కోట్లు దాటిందని అన్నారు. మొత్తం 3.6 మిలియన్లమంది డైయిరీ రైతులు సంస్థపరిధిలోపనిచేస్తున్నట్లు తెలిపారు. విదేశీ మార్కెట్లలోకి ప్రవేశించామని, యూరోప్, అమెరికా మార్కెట్లు తమ వృద్ధికి మరింత బాటలువేసినట్లు కంపెనీ ప్రకటించింది. ఇపుడుప్రపంచ వ్యాప్తంగా కుటుంబాల్లో అమూల్ ఒక బ్రాండ్‌గా విస్తరించిందని ప్రకటించింది.

బ్రాండ్ టర్నోవర్‌లో 11శాతం వృద్ధినమోదుచేసినట్లు ఎఫ్ఎంసిజి సంస్థగా భారత్‌లో అతిపెద్ద బ్రాండ్‌గా నిలిచిందని కంపెనీ పేర్కొంది. అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను వినియోగించుకుంటూ ప్రాసెసింగ్ సామర్థ్యం కూడా పెంచు తున్నట్లు కంపెనీ వివరించింది. రైతుల సంక్షేమం, పాల సరఫరాలో వారికి గిట్టుబాటయ్యే ధరలను అందించడంవల్లనే నేడు అమూల్ గ్లోబల్ బ్రాండ్‌గా అవతరించ గలిగిందని కంపెనీ విశ్లేషించింది. సాలీనా 50 దేశాల్లో 2400 కోట్ల ప్యాకెట్లను పంపిణీచేస్తున్నట్లు తెలిపింది. 3.6 మిలియన్ల రైతులనుంచి 31 మిలియన్ల పాలను నిత్యం సేకరిస్తున్నట్లుతెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.